WWW.nindam.co.in
తెలుగు దినపత్రిక
# నినాదం
నిఖార్సైన జర్నలిజం
ఆదివారం, జూలై 13, 2025 | సంపుటి - 21 | సంచిక 298 | వెల - 7 | పేజీలు - 12 - 8
Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## భద్రాద్రి వద్ద పెరుగుతున్న గోదావరి
40.5 అడుగులకు చేరిన నీటిమట్టం



2లో..

TV3 CHANNEL

## ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ
కేంద్ర ఎన్నికల కమిషన్ పరిశీలన 06




## కోల్‌కత్తాలో మరో దారుణం
ఐఐఎ విద్యార్థినిపై అత్యాచారం

పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో మహిళలపై అత్యాచారాలు పెరిగిపోతున్నాయి. రోజుకో ఘటన వెలుగులోకి వస్తుంది. కోల్‌కతాలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెనేజ్‌మెంట్ చదువుతున్న విద్యార్థినిపై మరో విద్యార్థి అత్యాచారం చేశాడు. 2లో..



## సీఎం రేవంత్‌తో మహేంద్ర దేవ్ భేటీ

సీఎం రేవంత్ రెడ్డిని ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి చైర్మన్ ఎస్.మహేంద్ర దేవ్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని సీఎం నివాసంలో ఈ భేటీ- జరిగింది. 2లో..



## మావోలకు భారీ ఎదురుదెబ్బ
23మంది మావోల లొంగుబాటు

# పల్లెల్లో వెలుస్తున్న ఏఐ క్లాస్‌రూమ్స్



- ఐటీ మంత్రి శ్రీధర్ బాబు దిశానిర్దేశంతో..
- కృత్రిమ మేధ వినియోగంతో దశ తిరగనున్న ప్రభుత్వ పాఠశాలలు
- టీ- ఫైబర్ ద్వారా 26 వేల స్కూల్స్‌కు ఇంటర్నెట్ కనెక్టివిటీ ఏర్పాటుకు ప్రయత్నాలు




**హైదరాబాద్,జులై 12(నినాదం):**

కృత్రిమ మేధ (AI) పరిజ్ఞానాన్ని ప్రతి ఒక్కరూ అందిపుచ్చుకుని ప్రయోజనం పొందాలని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తరచూ చెప్పే స్ఫూర్తిదాయక మాటలు నిజమవుతున్నాయి. ఇంటర్నెట్ సదుపాయం ఉంటేనే ఏఐ టూల్స్ అందుబాటులోకి వస్తాయి. దీనికోసం ఆయన టీ- ఫైబర్ ద్వారా మారుమూల గ్రామాల్లోని 26 వేల పాఠశాలలకు ఇంటర్నెట్ కనెక్టివిటీ ఏర్పాటు చేసేందుకు చేస్తున్న ప్రయత్నాలు ఫలితాలనిస్తున్నాయి. మంత్రి శ్రీధర్ బాబు నిర్దేశించిన లక్ష్యాల మేరకు టీ ఫైబర్ ఎండీ వేణుప్రసాద్ పన్నేరు ఇప్పటికే కొన్ని పాఠశాలల్లో ఏఐ రెడీ క్లాస్ రూములను సిద్ధం చేసారు. ఇందుకోసం హైస్పీడ్ ఇంటర్నెట్ సౌకర్యం కల్పించారు. ▸▸తరువాయి 2లో..



# రఘురామా.. సరికొత్త డ్రామా..






విచారణ అనంతరం ఓ మిల్లును సీజ్ చేసిన అధికారులు

## క్రైం కే కొత్త నడక

- మిల్లుల పేరుతో వందల కోట్ల లూటీ
- ప్యాడీ పొందటం మిల్లును మరొకరి పైకి మార్చటం
- ఆపై ఎత్తేసి కోట్లు గడించడం
- కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో భారీ కుంభకోణం
- గత సర్కారులో బీజం, ఇంకా సాగుతున్న విధ్వంసం
- ఎమ్మెల్యేలు,మంత్రులూ ఇస్సాదారులేనట !
- సుల్తానాబాద్ ఘటనతో బయటపడ్డ బాగోతం

**హైదరాబాద్ బ్యూరో,జూలై 12(నినాదం):**

కరీంనగర్ జిల్లాలో అక్రమ సంపాదనే లక్ష్యంగా పెట్టుకున్న ఓ ఇద్దరు మిల్లర్లు ఎవ్వరికీ అంతుచిక్కని సరికొత్త పథకం రచించారు.దానికోసం ఏకంగా సర్కారు ఖజానాకే ఎసరు పెట్టారు.ముందుగా కోట్లాది విలువ గల ప్యాడీ తమ మిల్లుకు కేటాయించుకుంటారు. ఆపై వారు అప్పటికే డీల్ కుదుర్చుకున్న ఓ స్లీపర్ సెల్ మీదకు ఆ మిల్లును మారుస్తారు. ఆపై నమోదయ్యే కేసు తదితర పరిణామాలకు గాను ఎంతో కొంత సొమ్ము ఇచ్చేందుకు ఒప్పందం చేసుకుంటారు. అటుపై సదరు మిల్లులోని ధాన్యాన్ని మాయంచేసి అమ్ముకుంటారు. ఇదేపనిగా పెట్టుకున్న సదరు ఆ కేటుగాళ్లు గత ప్రభుత్వం హయాం నుండి ఇప్పటివరకు కరీంనగర్,పెద్దపల్లి జిల్లాల్లో ఈ స్కీం ను అనేక సార్లు అమలుచేసారు. తద్వారా వందల కోట్లు గడించి సర్కారు ఖజానాను పెద్ద మొత్తంలో కొల్లగొడుతూ సివిల్ సప్లై ఎన్ ఫోర్స్మెంట్ కు చిక్కారు. అత్యంత విస్మయానికి గురిచేసే అంశమేంటంటే ఈ మొత్తం కుంభకోణంలో ప్రభుత్వానికి చెందిన సంబంధిత శాఖల అధికారులు భాగస్వాములు కాగా,మాజీ,తాజా ఎమ్మెల్యేలు,ఓ మంత్రి సైతం సహాయ సహకారాలు ఉన్నట్లు సమాచారం.ఇంతటి సంస్థాగత నేర ఘట్టానికి బీజం వేసిన ఆ ఇద్దరెవరు..? వారు పావుగా వాడుతున్న ఆ స్లీపర్ సెల్ , చేతులు కలిపిన ఆ అధికారులు,అండదండగా ఉన్న ఎమ్మెల్యేలు, మంత్రి పాత్రలపై ఆధారాలతో కూడిన పూర్తి వివరాలతో పాటు క్రైమ్ కే కొత్త నడక నేర్పిన

**ఇక్కడి రఘురాముని లీలలపై నినాదం ప్రత్యేక కథనం తర్వాతి సంచికలో ..**



# రవాణా శాఖలో విప్లవాత్మక మార్పులు

- వాహనాల ఫిట్‌నెస్, డ్రైవింగ్‌పై అవగాహన
- మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

**నల్లగొండ,జులై 12(నినాదం):**

తెలంగాణలో రవాణా శాఖలో విప్లవాత్మక మార్పులు తెచ్చామని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. వాహనాల ఫిట్‌నెస్, డ్రైవింగ్‌పై అవగాహన లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పుకొచ్చారు. శనివారం నల్లగొండలో మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రులు పాల్గొన్నారు. ▸▸తరువాయి 2లో..



## ప్రాజెక్టుల సత్వర పూర్తికి చర్యలు

- భూసేకరణ సమస్యలు పరిష్కరించాలి
- అధికారులకు మంత్రి ఉత్తమ్ కుమార్ ఆదేశం

2లో..

# ప్రమాదం వెనక ఎలాంటి కుట్రకోణం లేదు

- సెకన్ పాటు ఆగిపోయిన ఇంధన స్విచ్‌లు
- పక్షి ఢీకొన్న ఆనవాళ్లు అసలే లేవు
- ఎయిరిండియా విమాన ప్రమాదంపై 15పేజీల ప్రాథమిక నివేదిక



ప్రాథమిక నివేదికపై ఇప్పుడే
## నిర్ణయం తగదు
- తుది నివేదిక వచ్చిన తరవాతనే పూర్తి అవగాహన
- మీడియాతో కేంద్రమంత్రి రామ్మోమన్ నాయుడు

## విచారణకు పూర్తిగా సహకరిస్తాం
- విమాన ప్రమాదంపై ప్రాథమిక నివేదికపై బోయింగ్ సంస్థ

పూర్తి వివరాలు 2, 5, 6 పేజీల్లో

## చేసే వృత్తిని, పనిని ప్రేమించగలగాలి
2లో..

**న్యాయవాద వృత్తి ఎన్నో సవాళ్లతో కూడుకున్నది**




- కోర్టు తీర్పులపై సమగ్ర అవగాహనతో ఉండాలి
- న్యాయవ్యవస్థలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌కు ఇదే ఛాన్స్
- వర్గ, సామాజిక వివక్షతలను సవాలు చేసిన న్యాయవాదుల వారసత్వాన్ని స్వీకరించాలి
- నల్సార్ వర్సిటీ స్నాతకోత్సవంలో సుప్రీం చీఫ్ జస్టిస్ గవాయ్

మేడ్చల్ మల్కాజిగిరి,జులై12(నినాదం):

## సిట్ విచారణకు విజయసాయి డుమ్మా
మరోమారు హాజరు అవుతానంటూ సమాచారం






5లో..



## టీటీడీలో అన్యమతస్థులు ఉన్నమాట నిజమే

- వీరిపై విచారణ కొనసాగుతోంది
- నిరుద్యోగ అర్చక స్వాములకు 3వేల నిరుద్యోగ భృతి
- టిటిడి ఇవోతో సమావేశమైన మంత్రి రామనారాయణ

కేంద్రమంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై విచారణ కొనసాగుతోందని వివరణ

## ఏపీలో ప్రాథమిక హక్కులకు భంగం
అణచివేత చర్యలపై జగన్ ఆగ్రహం

**అమరావతి, నినాదం:** ప్రజలు తమ సమస్యలను స్వేచ్ఛగా చెప్పుకుని, సమాధానం నుంచి కోరుకునే అవకాశం ఉండాలని మాజీ సిఎం జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. ఎపిలో ప్రజాస్వామ్య ప్రాథమిక హక్కులకు భంగం కలుగుతోందని అన్నారు. ఎపిలో జరుగుతున్న అణచివేతలపై జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.



## కాశ్మీర్‌లో లోయలో పడ్డ వాహనం
ఐదుగురు వ్యక్తుల దుర్మరణం

వివరాలు 2లో..




## పల్లెల్లో వెలుస్తున్న ఏఐ క్లాస్‌రూమ్స్

పెద్దపల్లి జిల్లాలోని అడవి శ్రీరాంపూర్ గ్రామ జడ్ పి ఉన్నత పాఠశాలకు ఈ పథకం కింద ఇంటర్నెట్ కనెక్షన్ వచ్చింది. దాని ఆసరాతో అక్కడ ఉపాధ్యాయులు కృత్రిమ మేథను తరగతి గదిలోకి తీసుకెళ్లి విద్యార్థుల సందేహాలు నివృత్తి చేస్తున్నారు. పర్ ప్లెక్సిటీ (Perplexity.ai) అనే కృత్రిమ మేథ టూల్ విద్యార్థులకు బోధిస్తూ వారు అడిగిన సందేహాలు తీరుస్తోంది. ఆ పాఠానికి సంబంధించి వారు అడిగే ప్రశ్నలకు అదనపు సమాచారాన్ని అందించడం విద్యార్థులకు విస్తుగొలుపుతోంది. చిన్న పల్లెటూరిలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే తమకు ఇటువంటి అవకాశం అందుబాటులోకి రావడం పట్ల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. టీ ఫైబర్ బృందం ఈ విజయాన్ని సోషల్ మీడియాలో పంచుకోగా క్యాలిఫోర్నియా రాష్ట్రంలోని శాన్ ఫ్రాన్సిస్కో కేంద్రంగా ఉన్న పర్ ప్లెక్సిటీ ఏఐ కో ఫౌండర్, సిఇఓ అరవింద్ శ్రీనివాస్ ఎక్స్ వేదికగా స్పందించారు. తమ ఏఐ ఉచిత టూల్ ను విద్యార్థులు వినియోగించుకుని విజ్ఞానాన్ని మెరుగుపర్చుకునే ప్రయత్నం చేయడం తనకు సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణా మారుమూల పల్లెలోని ఒక ప్రభుత్వ పాఠశాలలో ఇది జరగడం నిజంగా మర్చిపోలేని విషయమని ఆయన పేర్కొన్నారు. గత ఏడాది అమెరికా పర్యటనలో శ్రీధర్ బాబు ఆయనను కలిసి సాంకేతిక సమానత్వాన్ని (technological equity) సాధించడంలో రాష్ట్రానికి దన్నుగా నిలవాలని కోరారు. సామాజిక బాధ్యత కింద పాఠశాలలకు ఇంటర్నెట్ కల్పించే బృహత్తర కార్యక్రమంలో పాలుపంచుకోవాలని టీ ఫైబర్ ఎండీ వేణుప్రసాద్ పన్నేరు ఇటీవల శాన్ ఫ్రాన్సిస్కోలో పర్యటించి అక్కడి తెలుగు ఐటీ పారిశ్రామిక వేత్తలను కోరడం సత్ఫలితాలను ఇస్తోంది. ఈ ప్రస్థానంలో అడవి శ్రీరాంపూర్ వేగు చుక్కగా దారి చూపిస్తోంది.



## సీఎం రేవంత్‌తో మహేంద్ర దేవ్ భేటీ

హైదరాబాద్, (నినాదం):

సీఎం రేవంత్ రెడ్డిని ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి ఛైర్మన్ ఎస్.మహేంద్ర దేవ్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని సీఎం నివాసంలో ఈ భేటీ– జరిగింది. తెలంగాణను అభివృద్ధి పథంలో తీసుకువెళ్లే అంశంపై ఇరువురి మధ్య ప్రధానంగా చర్చ జరిగినట్టు– సమాచారం. సమాఖ్య విధానంలో కేంద్రం, రాష్ట్రాలు పరస్పరం గౌరవించుకోవాలన్న విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా ప్రస్తావించారు. రాష్ట్రాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందన్న ముఖ్యమంత్రి.. రాష్ట్రంలో పారిశ్రామిక రంగంతో పాటు– సేవా రంగం అభివృద్ధి కోసం ప్రణాళికలు రూపొందిస్తున్నామని వెల్లడిరచారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా కూడా పాల్గొన్నారు.

## 23మంది మావోల లొంగుబాటు

రాయపూర్ :

ఛత్తీస్‌గఢ్‌లో వరుస లొంగుబాట్లతో మావోయిస్టు పార్టీకి భారీ ఎదురుదెబ్బ తగిలింది. భారీగా మావోలు లొంగిపోయారు సుక్మా జిల్లా ఎస్పీ కిరణ్ చవాన్ ఎదుట శనివారం 23 మంది మావోయిస్టులు లొంగిపోయారు. శుక్రవారం నారాయణపూర్ జిల్లాలో ఎస్పీ రాబిన్‌సన్ ఎదుట 22 మంది మావోయిస్టులు లొంగిపోయిన విషయం తెలిసిందే. సుక్మా జిల్లాలో లొంగిపోయిన 23 మందిపై రూ.1.18 కోట్ల రివార్డ్ ఉన్నట్లు ఎస్పీ వెల్లడిరచారు. లొంగిపోయిన వారిలో 9మంది మహిళా మావోయిస్టులు ఉన్నారు. లొంగిపోయిన మావోయిస్టులకు రాష్ట్ర ప్రభుత్వం గృహాలను నిర్మిస్తుందని ఆ రాష్ట్ర హోంమంత్రి విజయ శర్మ ప్రకటించారు. నక్సలిజం.. చాలామందిని వారి కుటు–ంబాలకు దూరం చేయడమే కాకుండా తండ్రి అయ్యే ఆనందం కూడా కోల్పోయేలా చేస్తుందని హోంమంత్రి ఆక్షేపించారు. ఉద్యమంలో ఉండి స్టెరిలైజేషన్ చేయించుకున్న వారు జనజీవన స్రవంతిలోకి వస్తే.. ఐవీఎఫ్ ద్వారా తల్లిదండ్రులు అయ్యే అవకాశం కల్పిస్తామన్నారు. పునరావాస కేంద్రాల్లో ఉంటు–న్న యువతి, యువకులకు అవసరమైతే సామూహిక వివాహాలు జరిపిస్తామని మంత్రి వెల్లడిరచారు. సుక్మా జిల్లా మాజీ కలెక్టర్ అలెక్స్ పాల్ మీనన్‌ను కిడ్నాప్ చేసిన ఘటనలో కీలక పాత్ర వహించిన మావోయిస్టు నేత లోకేష్ కూడా లొంగిపోయిన వారిలో ఉన్నారు.

## భద్రాద్రి వద్ద పెరుగుతున్న గోదావరి

**భద్రాచలం, నినాదం:**

భద్రాచలం వద్ద గోదావరి ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. శనివారం ఉదయానికి నీటిమట్టం 40.5 అడుగులకు చేరింది. ఎగువ నుంచి వస్తున్న వరదతో పాటు శబరి నది ఉద్ధృతి వల్ల గోదావరిలో నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. రెండు రోజుల క్రితం 23 అడుగులు ఉన్న గోదావరి ప్రవాహం.. నేడు 40.5 అడుగులకు చేరింది. దీంతో స్నానఘట్టాల ప్రాంతంలోని చాలా మెట్లు– వరదనీటిలో మునిగిపోయాయి. దుమ్ముగూడెం మండలం పర్ణశాల వద్ద వరద ఉద్ధృతి కొనసాగుతోంది. సీత వాగు వద్ద నార చీరల ప్రాంతం, సీతమ్మ వారి విగ్రహం వరద నీటిలో మునిగిపోయింది. గోదావరిలో నీటిమట్టం 43 అడుగులకు చేరితే అధికారులు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేయనున్నారు.

## కోల్‌కతాలో మరో దారుణం

**కోల్‌కతా, నినాదం:**

పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో మహిళలపై అత్యాచారాలు పెరిగిపోతున్నాయి. రోజుకో ఘటన వెలుగులోకి వస్తుంది. కోల్‌కతాలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెనేజ్‌మెంట్ చదువుతున్న విద్యార్థినిపై మరో విద్యార్థి అత్యాచారం చేశాడు. ఓ విద్యార్థిని మానసికంగా కృంగిపోవడంతో ఆమె స్నేహితుడు కౌన్సిలింగ్ ఇస్తానని రమ్మని కబురు పంపాడు. విద్యార్థిని బాయ్స్ హాస్టల్‌కు వెళ్లిన తరువాత మత్తు మందు కలిపిన కూల్ డ్రిరక్ ఆమెకు స్నేహితుడు ఇచ్చాడు. ఆమె స్పృహ కోల్పోయిన తరువాత ఆమెపై అతడు అత్యాచారం చేశారు. ఆమెకు స్పృహ వచ్చిన తరువాత తనపై అఘాయిత్యం జరిగిందని తెలుసుకొని అతడిని ప్రశ్నించింది. ఈ విషయం బయట చెబితే చంపేస్తానని బెదిరించాడు. వెంటనే ఆమె స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసుకొని అతడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. కోల్‌కతాలోని ఓ జూనియర్ వైద్యురాలిపై హత్యాచార ఘటన దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. నెల రోజుల క్రితం న్యాయ విద్యార్థినిపై సామూహిక అత్యాచారం జరిగిన విషయం విదితమే.




# చేసే వృత్తిని, పనిని ప్రేమించగలగాలి

**మేడ్చల్ మల్కాజిగిరి,జులై12(నినాదం):**

***న్యాయవాద వృత్తి ఎన్నో సవాళ్లతో కూడుకున్నదని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ అన్నారు. వృత్తిని, చేసే పనిని ప్రేమించాలి. అప్పుడే సరైన ఫలితాలు పొందగలుగుతాం. ప్రస్తుతం న్యాయవ్యవస్థలో ఎన్నో సవాళ్లు ఉన్నాయి. కొన్ని కేసుల విచారణ దశాబ్దాల పాటు సాగటం ఆందోళనకరం అని పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయం 22వ వార్షి క స్నాతకోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి.***



షామీర్ పేట్‌లోని జస్టిస్ సిటీ క్యాంపస్‌లో జరిగిన వేడుకలకు భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవై ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై స్నాతకోత్సవ ప్రసంగం చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, భారత సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి.ఎస్.నరసింహ అతిథులుగా హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్ర హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి నల్సార్ ఛాన్సలర్ గౌరవనీయులైన జస్టిస్ సుజోయ్ పాల్ ఈ స్నాతకోత్సవానికి అధ్యక్షత వహించారు. నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయం, వైస్–ఛాన్సలర్ ప్రొఫెసర్ శ్రీకృష్ణ దేవరావు తన ప్రారంభోపన్యాసంలో వార్షిక నివేదికను గత సంవత్సరం విశ్వవిద్యాలయం యొక్క విద్యా విజయాలను సమర్పించారు. ప్రొఫెసర్ శ్రీకృష్ణ దేవరావు విద్యా నైపుణ్యం, రాజ్యాంగ విలువలు సమ్మిళిత వృద్ధికి నల్సార్ కట్టుబడి ఉంది అని తెలిపారు. నల్సార్ ఇటీవలే ఎస్సి ఎస్టీ (అత్యాచారాల నివారణ) చట్టం కింద ప్రత్యేక కోర్టులను ఆధునీకరించడంపై సామాజిక న్యాయ మంత్రిత్వ శాఖతో కలిసి పనిచేసింది. జాతీయ న్యాయ విశ్వ విద్యాలయం ఢిల్లీ , నుండి మరణ శిక్షకు సంబంధించి ప్రాజెక్ట్ 39A , నల్సార్ కి తరలి వచ్చించి. నల్సార్ కి నిరంతర మద్దతు ఇస్తున్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రొఫెసర్ రావు కృతజ్ఞతలు తెలిపారు. విద్యా, ప్రజా సేవ ప్రపంచ న్యాయ వేదికలలో విద్యార్థులు, అధ్యాపకులు పూర్వ విద్యార్థుల విజయాలను ఉటకించారు . డిగ్రీ లు పూర్తి చేసుకొని పోతూ విద్యార్థులు, జీవితంలో నిబద్ధత తో సాగాలిఅని కోరారు . జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ ప్రసంగం భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవై, ముఖ్య అతిథిగా హాజరై స్నాతకోత్సవ ఉపన్యాసం ఇచ్చారు. నల్సార్ ను ప్రత్యేకంగా చూపించేది దాని విద్యా నైపుణ్యం మాత్రమే కాదు, చట్ట విలువల పట్ల దాని లోతైన నిబద్ధత అని జస్టిస్ గవాయ్ అభిప్రాయపడ్డారు. విశ్వవిద్యాలయంలోని వివిధ పరిశోధనా కేంద్రాల పనిలో, అలాగే సామాజిక న్యాయంపై దాని బలమైన దృష్టిలో ఈ నీతి ఎలా స్పష్టంగా కనిపిస్తుందో ఆయన ప్రత్యేకం గా ప్రస్తావించారు. న్యాయవాద వృత్తి యొక్క విస్తృత పాత్రను ప్రతిబింబిస్తూ, వర్ణవివక్ష, సామాజిక వివక్షత వంటి అణచివేత వ్యవస్థలను సవాలు చేసిన న్యాయవాదుల వారసత్వాన్ని ఆయన స్నాతకులు స్వీకరించాలి అనిఉద్బోధించారు. పరివర్తన సాధనంగా చట్టానికి ఉన్న సామర్థ్యాన్ని గ్రాడ్యుయేట్లకు గుర్తు చేశారు. అదే సమయంలో, న్యాయ వృత్తి యొక్క వ్యక్తి వాద ఒంటరి స్వభావాన్ని పెంచే ప్రమాదం ఉంది అని గుర్తు చేశారు . యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా నుండి వచ్చిన ఒక అధ్యయనాన్ని ఆధారంగా చేసుకుని, న్యాయ వృత్తిని సామాజిక రాగం లో ఇచ్చే ఉన్నత స్థానాన్ని ప్రస్తావించారు. భారతదేశంలో కూడా ఇది నిజమేనన్నారు . ఇక్కడ జాతీయ న్యాయ విశ్వవిద్యాలయాలు ఇతర సంస్థల కంటే ఎక్కువ మెరుగుగా ఉన్నాయి అనీ వాటి నుండి పూర్తి మంచి ప్రయోజనాన్ని ఆశించడం సబబు అన్నారు . కేవలం ఉన్నత నైపుణ్యాల కారణంగాకాక , సృజనాత్మకత నిర్మాణాత్మక వాళ్ళ నే న్యాయవాద వృత్తిలో విజయం సాధ్యం అన్నారు . కొత్త ప్రపంచ సాంకేతిక పరిణామాలకు ప్రతిస్పందనగా వృత్తి అభివృద్ధి చెందుతున్నప్పటికీ, బలమైన చట్టపరమైన పునాదులపై ఆధారపడి ఉండాలని జస్టిస్ గవై గ్రాడ్యుయేట్లను కోరారు. నైతిక సమర్థులైన న్యాయవాదులను రూపొందించడంలో మార్గదర్శకత్వం యొక్క కీలక పాత్రను ఆయన నొక్కి చెప్పారు.విదేశీ డిగ్రీలను అభ్యసించే పెరుగుతున్న ధోరణిని ప్రస్తావిస్తూ, సహచరుల ఒత్తిడి కారణంగా మాత్రమే విదేశీ విద్య వైపు పోవద్దు అని హెచ్చరించారు, అంతర్జాతీయ అర్హత స్వయం చాలకంగా శ్రేష్ఠతకు గుర్తు కాదని ఆయన నొక్కి చెప్పారు. ఈ ధోరణి భారతీయ పోస్ట్ గ్రాడ్యుయేట్ న్యాయ విద్యపై విశ్వాసం లేకపోవడాన్ని కూడా ప్రతిబింబిస్తుందని దేశంలోని ఎల్ ఎల్ ఎం కార్యక్రమాలలో ఎక్కువ పెట్టుబడి పెట్టాలని పిలుపునిచ్చారు.

**అంతిమంగా, దేశ న్యాయ వ్యవస్థ ప్రయోజనం కోసం భారతదేశంలోని ఉత్తమ న్యాయవాదులను నిలుపుకోవడం పెంపొందించడం యొక్క అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు.**

ముఖ్య అతిథిగా కాకుండా సంరక్షకుడిగా చివరి మాటలను సూచిస్తూ జస్టిస్ గవి మాట్లాడుతూ స్నేహితులు, కుటుంబం పుస్తకాలు, అభిరుచులు, ఆరోగ్యం మరియు ఊహ అనే ఐదు ముఖ్యమైన విషయాలు ఎల్లప్పుడూ చెక్కుచెదరకుండా ఉంచాలని అన్నారు. అన్ని పరిస్థితులలోనూ వారు కాపలాదారులుగా నిపుణులతో ఉంటారని ఆయన అన్నారు. ఉత్తీర్ణులైన గ్రాడ్యుయేట్లకు భారం వేసే స్టార్‌గా డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ తన జీవితాంతం కొనసాగించిన పాండిత్యం జ్ఞానం పట్ల ప్రేమను ఆయన గుర్తు చేసుకున్నారు. ప్రముఖుల భాగస్వామ్యం తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, భారత సుప్రీంకోర్టు న్యాయమూర్తి గౌరవనీయులైన జస్టిస్ పి.ఎస్. నరసింహ ఈ సందర్భంగా అతిథులుగా పాల్గొన్నారు. తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తులు, పదవీ విరమణ చేసిన న్యాయమూర్తులు, న్యాయ ప్రముఖులు ఈ స్నాతకోత్సవంలో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి మరియు నల్సార్ ఛాన్సలర్ అయిన గౌరవనీయులైన శ్రీ జస్టిస్ సుజోయ్ పాల్ ఈ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు. సుప్రీంకోర్టు తెలంగాణ హైకోర్టు, ఆంధ్రప్రదేశ్ న్యాయమూర్తులు ఈ సమావేశానికి హాజరవుతారు. తెలంగాణ మంత్రులు కూడా ఈ సమావేశానికి హాజరవుతారు. 460 డిగ్రీలు డిప్లొమాలు,పీహెచ్ డీ (డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ), ఎల్ ఎల్ ఎం . (మాస్టర్ ఆఫ్ లాస్), ఎం బి ఏ (మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్), ఎం ఏ (టాక్సేషన్ లాస్) – ఇన్ అబ్సెన్షియా. (క్రిమినల్ జస్టిస్ మేనేజ్‌మెంట్), బీ ఏ ఎల్ ఎల్ బీ ఆనర్స్ ,బీ బీ ఏ (ఆనర్స్) [బ్యాచిలర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (ఆనర్స్)], బీ బీ ఏ (బ్యాచిలర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్), పీ జీ డిప్లొమా ఇన్ టాక్సేషన్ లాస్, పిజి డిప్లొమా ఇన్ క్రిమినల్ జస్టిస్ మేనేజ్‌మెంట్‌లను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా 58 బంగారు పతకాలను ప్రదానం చేశారు. బంగారు పతకాలు ఎల్ ఎల్ ఎం లో లో ముస్కాన్ కార్లా రెండు బంగారు పతకాలను గెలుచుకున్నారు. బి.హరిణి, హుజైఫా షేక్, నందిని శివేరే ఒక్కొక్కటి సాధించారు.ఎం బీ ఏ బీ ఏ ఎలిళ్ బీ లో ముస్కాన్ అల్వి బంగారు పతకాన్ని గెలుచుకున్నారు. బీ ఏ ఎల్ ఎల్ బీ ఆనర్స్ లో ఇషికా గార్గ్ ఎనిమిది బంగారు పతకాలను గెలుచుకున్నారు. కె ఎస్ శైలేంద్ర ఏడు బంగారు పతకాలను గెలుచుకున్నారు. అర్పిత ఆరు బంగారు పతకాలను గెలుచుకుంది. భవ్య నాలుగు, తేజస్వి, శ్రుతి, అకిల్ సూర్య మూడు పతకాలను గెలుచుకున్నారు. శ్రుతి సాన్వి రెండు చొప్పున సాధించారు. శ్రీవల్లి, అనుష్క, అరివలగన్, జాహ్నవి, ప్రద్యుమ్న, షమిక్ మరియు విష్ణు ఒక్కొక్కరు ఒక్కో బంగారు పతకం సాధించారు. ఈ సందర్భంగా పిల్లల హక్కులు, తులనాత్మక క్రిమినల్ చట్టాలు మరియు కాంట్రాక్టులపై చిత్రపరమైన హ్యాండ్‌బుక్ మరియు నల్సార్ లా సమీక్ష జర్నల్ పుస్తకాలు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎన్. వాసంతి, బోధనా,బోధనేతర సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.

## రవాణా శాఖలో విప్లవాత్మక మార్పులు

ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. తెలంగాణలో 17 ఆటోమేటిక్ టెస్టింగ్ స్టేషన్‌లు నిర్మిస్తున్నామని చెప్పుకొచ్చారు. 15 సంవత్సరాలు దాటిన వాహనాలు స్క్రాప్‌కి వెళ్తాయని మంత్రి పొన్నం ప్రభాకర్ వివరించారు. రాష్ట్రం వాహన సారథిలోకి ఎంట్రీ– అయిందని చెప్పారు. వాహనాల ఫిట్‌నెస్, పొల్యూషన్ అన్నీ వాహన సారథిలో చూసుకోవచ్చని తెలిపారు. ఏఐ ద్వారా డ్రైవింగ్ లైసెన్స్‌లు ఇచ్చేలా చేస్తున్నామని అన్నారు. యాక్సిడెంట్‌లు చేస్తే లైసెన్స్‌లు వెంటనే రద్దు చేస్తున్నామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఆటోమేటిక్ –టె–స్టింగ్ స్టేషన్, స్క్రాప్ పాలసీ, ఈవీ పాలసీ తీసుకువచ్చామని నొక్కిచెప్పారు. డ్రైవింగ్ –ట్రైనింగ్ సెంటర్లు వస్తున్నాయని...అక్కడ –ట్రైనింగ్ తీసుకున్న తర్వాతనే



లైసెన్స్‌లు వస్తాయని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. నల్గొండ జిల్లాలో రూ.8 కోట్లతో ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. ఇది తెలంగాణలోనే రెండవ ఆ సెంటర్ అని ఉద్ఘాటించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడంలో పొన్నం ప్రభాకర్ కేబినెట్‌లో కొట్లాడారని గుర్తుచేశారు. నిజాం కాలంలో మొదటి డిపో నార్కెట్‌పల్లి అని ఇప్పుడు 60 బస్సులు ఉన్నాయని.. ఇంకో 20 బస్సులు కావాలని సూచించారు. నల్లగొండ డిపోను నూతనంగా నిర్మించాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌కి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## వాణిజ్య పంటలతో లాభాలు

### రైతులకు మంత్రి తుమ్మల సూచనలు

ఖమ్మం, నినాదం:

ఆదాయం వచ్చే పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. ప్రధానంగా వాణిజ్య పంటలతో లాభాలు గడిరచాలని అన్నారు. ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం అంజనాపురంలో నిర్వహించిన 'మెగా ఆయిల్ పామ్ ఎలాంటేషన్ డ్రైవ్' ప్రారంభోత్సవంలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. ఆయిల్ పామ్ సాగు విషయంలో రైతులకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందజేయాలని అధికారులను ఆదేశించారు. నవంబర్ నాటికి పామాయిల్ ఫ్యాక్టరీని ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రారంభించాలని, ఆ దిశగా పనులు పూర్తి చేయాలన్నారు. రిఫైనరీ పనులు కూడా స్థానికంగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. పామాయిల్ సీడ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు ప్రభుత్వం నుంచి అవసరమైన సహకారాలు అందిస్తామని మంత్రి తుమ్మల చెప్పారు. భూసేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్‌ను ఆదేశించారు. వన మహోత్సవంలో భాగంగా వక్క మొక్కలు నాటామని తెలిపారు. మే నెలలో కురిసిన వర్షాలతో పంటసాగు ప్రారంభించిన రైతులకు ఇబ్బంది కలగకుండా సీతారామ ఎత్తిపోతల పథకం నుంచి జలాలను నాగార్జున సాగర్ ఆయకట్టు–కు నేడు విడుదల చేశామన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలో ప్రాథమిక హక్కులకు భంగం

పోలీస్ వ్యవస్థను అడ్డం పెట్టుకుని ప్రశ్నించే గొంతులను నులిమేస్తున్నారంటూ జగన్ ట్వీట్ చేశారు. ఎపి సిఎం చంద్రబాబు నాయుడు నిరంకుశ పాలనలో అడ్డగోలుగా అణచివేయపడుతోందని, పోలీసులతో అధికార దుర్వినియోగం చేయిస్తూ, అసమ్మతి గళాలను నులిమేస్తున్నారని మండిపడ్డారు. గుంటూరు మిర్చియార్డులో.. పొదిలిలో పొగాకు రైతులను పరామర్శించేందుకు వెళ్తే మూడు కేసులు పెట్టి 15 మందిని అరెస్టు చేశారని, పల్నాడులో పోలీస్ వేధింపులకు ఆత్మహత్య చేసుకున్నఎమ్మెల్యే నాగమల్లేశ్వరరావు కుటు–ంబాన్ని పరామర్శించడానికి వెళ్తే 5 కేసులు 131 మందికి నోటీ–సులు జారీ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. సినిమా పోస్టర్ ప్రదర్శించిన యువకుడిని జైల్లో పెట్టారని, బంగారుపాళ్యంలో మామిడి రైతులను పరామర్శించడానికి వెళ్తే ఇష్టం వచ్చినట్టు–గా వైఎస్ఆర్ సిపి కేడర్ ను అక్రమంగా ఇరికిస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రతి పక్షాన్ని బెదిరించి, అణచివేయాలని చూస్తోందని, ఇందుకోసం పోలీసు వ్యవస్థను వాడుకోవటం సరికాదు అని జగన్ కూటమి ప్రభుత్వాన్ని విమర్శించారు.

# ప్రాజెక్టుల సత్వర పూర్తికి చర్యలు

**భూసేకరణ సమస్యలు పరిష్కరించాలి**

**అధికారులకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశం**

హైదరాబాద్ :

నీటిపారుదల ప్రాజెక్టులకు భూసేకరణ, సహాయ – పునరావాస పనులను వేగవంతం చేయాలని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. భూసేకరణ ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా సరైన సమయంలో తగిన నిర్ణయాలు తీసుకొని ముందుకు సాగాలన్నారు. ప్రాజెక్టులకు సంబంధించిన వివిధ అంశాలపై సచివాలయంలో అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. చాలా కాలంగా భూసేకరణలో జాప్యం కారణంగా గడువులోగా పనులు పూర్తికావడం లేదన్నారు. అంచనా వ్యయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వాటిని పరిష్కరించేందుకు భూ యజమానులు తదితరులతో సంప్రదింపులు జరపాలి. పరిహారం, పునరావాస ప్రక్రియను పారదర్శకంగా, సున్నితంగా నిర్వహించాల్సి ఉంటు–ంది. ఆలస్యం చేస్తే ప్రజల నుంచి వ్యతిరేకత పెరగడంతో పాటు– చట్టపరమైన ఇబ్బందులు తలెత్తుతాయి. తద్వారా పనులకు ఆటంకం కలుగుతుంది.జిల్లా స్థాయిలో సమన్వయం ఎంతో ముఖ్యమని.. పనుల పురోగతికి ఆటంకంగా మారిన సమస్యలను పరిష్కరించేందుకు కలెక్టర్లతో సమన్వయం చేసుకోవాలన్నారు. ప్రతి స్థాయిలోనూ పనులు సాఫీగా జరగాలని స్పష్టం చేశారు. జిల్లాల వారీగా ప్రాజెక్టుల స్థితిగతులపై ఆరాతీసిన మంత్రి ఉత్తమ్.. ముఖ్యమైన సమస్యలను గుర్తించారు. వ్యవసాయం, ఆర్థిక వ్యవస్థ, దీర్ఘకాలిక ఆర్థిక భద్రతకు ప్రాజెక్టులు ఎంతో ముఖ్యమన్నారు. కరవు ప్రభావిత ప్రాంతాలకు సాగునీరు అందించే కీలకమైన పాలమూరు–రంగారెడ్డి, సీతారామ సాగర్ ప్రాజెక్టుల పనులపై ప్రత్యేకంగా దృష్టి సారించాలి. కాలువ లైనింగ్ మొదలు సొరంగాల వరకు ఎలాంటి జాప్యం లేకుండా పనులు పూర్తి చేసేందుకు ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులను ఉత్తమ్ ఆదేశించారు.



## కాశ్మీర్‌లోలోయలో పడ్డ వాహనం

శ్రీనగర్ :

జమ్ము కశ్మీర్ రాష్ట్రం రాంబన్ జిల్లాలో శనివారం ఉదయం వాహనం లోయలో పడిరది. ఈ ఘటనలో ఐదుగురు మృతి చెందారు. గాయపడిన ఐదుగురిని ఆస్పత్రికి తరలించారు. క్షతగాత్రులలో యావర్ అహ్మద్ పరిస్థితి విషమంగా ఉన్నట్టు– సమాచారం. యుక్రల్ పోగల పరిస్తాన్ ప్రాంతంలోని సేనా బాతిలో రోడ్డుపక్కన ఉన్న 600 అడుగుల లోయలో పర్యాటకుల వాహనం పడిరది. రెస్క్యూ సిబ్బంది, అధికారులు అక్కడికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ప్రమాదంపై జమ్ము కశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, కేంద్ర మంత్రి జీతేంద్ర సింగ్ దిగ్ర్భాంతి వ్యక్తం చేశారు.

# విచారణకు పూర్తిగా సహకరిస్తామన్న బోయింగ్

**న్యూఢిల్లీ, నినాదం:**

అహ్మదాబాద్‌లో ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంపై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో ప్రాథమిక నివేదిక విడుదల చేసిన క్రమంలో బోయింగ్ సంస్థ స్పందించింది. మొత్తం 15 పేజీలతో ప్రాథమిక నివేదికలో కీలక విషయాలు వెల్లడిరచింది. విమానం టేకాఫ్ అయ్యాక ఇంధన కంట్రోలర్ స్విచ్‌లు సెకన్ పాటు ఆగిపోయినట్లు వెల్లడిరచింది. ఈ నివేదికపై బోయింగ్ సంస్థ స్పందించింది. విచారణకు తాము పూర్తిగా సహకరిస్తామని పేర్కొంది. అంతేకాదు బాధితులకు అండగా ఉంటామని వెల్లడిరచింది. 'ఎయిర్ ఇండియా విమానం–171 ప్రమాదంలో మరణించిన ప్రయాణికులు, సిబ్బంది చుట్టూనే మా ఆలోచనలు తిరుగుతున్నాయి. దర్యాప్తునకు పూర్తిగా సహకరిస్తాం. బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం. అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థ ప్రొటోకాల్ ప్రకారం.. ఏఐ–171కు సంబంధించిన పూర్తి సమాచారాన్ని ఏఏఐబీకి అందించేందుకు సిద్ధంగా ఉన్నాం' అని పేర్కొంది. ఈ మేరకు బోయింగ్ ఓ ప్రకటన విడుదల చేసింది. మరోవైపు ప్రాథమిక నివేదికలో కీలక విషయాలు వెల్లడయ్యాయి. విమానం టేకాఫ్ అయ్యాక ఇంధన కంట్రోలర్ స్విచ్‌లు సెకన్ పాటు– ఆగిపోయినట్లు– వెల్లడిరచింది. పైలట్ ఎందుకు స్విచ్ ఆఫ్ చేసినట్లు– మరో పైలట్‌ను ప్రశ్నించాడని, తాను స్విచ్ ఆఫ్ చేయలేదని మరో పైలట్ సమాధానం ఇచ్చాడని నివేదికలో పేర్కొంది. కాక్‌పిట్‌లో ఇవే పైలట్ల ఆఖరి మాటలని



తెలిపింది. తర్వాత పైలట్లు– మేడేకాల్ ఇచ్చారని, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్ స్పందించినప్పటికీ ఎలాంటి స్పందన రాలేదని వెల్లడిరచింది. ఈలోపే విమానం కూలిపోయిందని పేర్కొంది. ఈ ప్రమాదం వెనుక ఎలాంటి కుట్ర కోణం లేదని తెలిపింది. పక్షి ఢీకొన్న ఆనవాళ్లు కూడా కన్పించలేదని నివేదికలో తెలిపింది. 'విమానం ప్రయాణించిన మార్గానికి సమీపంలో పక్షులు ఎగరలేదు. పక్షి ఢీ కొన్న ఆనవాళ్లు కూడా గుర్తించలేదు. వాతావరణ సంబంధిత సమస్యలు కూడా లేవు. ఆకాశం కూడా క్లియర్‌గా ఉంది. విజిబిలిటీ– బాగుంది. గాలి స్వల్పంగా వీస్తోందని తెలిపింది. అంతేకాదు, ప్రమాదం వెనుక ఎలాంటి కుట్ర కోణం లేదని తెలిపింది. విమానంపై దాడి జరిగినట్లు– చెప్పేందుకు ఎలాంటి ఆధారాలూ కనిపించలేదని వివరించింది.

# కృష్ణయ్య పోరాట ఫలితమే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు

### కరీంనగర్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం మహిళ అధ్యక్షురాలు గుంటి సరూప



**హైదరాబాద్, జూలై 12 (నినాదం):** బీసీల హక్కుల సాధనలో పోరాటం చేస్తూ అనేక విజయాలు సాధించి బీసీలకు ఉద్యోగ ఉపాధి రాజకీయ రంగాలలో 42% రిజర్వేషన్లు సాధనలో సఫలీకృతుడైన రాజ్యసభ సభ్యుడు జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య ను కరీంనగర్ జిల్లా బీసీ నాయకులు అభినందించారు శనివారం హైదరాబాద్‌లోని బీసీ భవన్‌లో ఆర్ కృష్ణయ్యను కలిసిన కరీంనగర్ జిల్లా జాతీయ బిసి మహిళా సంక్షేమ సంఘం అధ్యక్షురాలు గుంటి సరూప ఆర్ కృష్ణయ్య ను శాలువతో సన్మానించారు. బీసీల హక్కుల సాధనలో పార్టీలతో సంబంధం లేకుండా ఆర్ కృష్ణయ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి ఆర్డినెన్స్ ద్వారా రిజర్వేషన్లకు అవకాశం కల్పించడంపై ముఖ్యమంత్రి అభినందించిన తీరు హర్షనీయమని అన్నారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం తరఫున ఆర్ కృష్ణయ్య ముఖ్యమంత్రిని కలవడం మిగతా రాజకీయ పార్టీలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అభినందించడం తప్పలేదని ఆమె అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు రాజకీయ ప్రాధాన్యత ఇవ్వడం శుభ పరిణామం అని ఆమె అన్నారు ఈ ఆర్డినెన్స్ లో కీలక పాత్ర పోషించిన బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మా స్థానిక శాసనసభ్యులు మేడిపల్లి సత్యంలా కృషిని బిసి వర్గాలు మరచిపోరని ఆమె అన్నారు.

# హుస్నాబాద్ ధర్మ యుద్ధమహా సభను విజయవంతం చేయండి

### హుస్నాబాద్ నియోజవర్గ జేఏసి నాయకుడు బోయిని సదన్



**భీమదేవరపల్లి, జూలై 12 (నినాదం):** బీసీ ఎస్సీ ఎస్టీల రాజ్యాధికారం సాధన కోసం రాజ్యాధికారా యుద్ధ సభను హుస్నాబాద్ లో ఈ నెల 20 ఆదివారం రోజున నిర్వహిస్తున్నట్లు నియోజకవర్గ బిసి ఎస్సీ ఎస్టీ జే ఏ సి నాయకులు బోయిని సదన్ మహారాజ్ అన్నారు. ఈనెల 20న జరిగే రాజ్యాధికార యుద్ధ మహాసభకు తెలంగాణ స్టేట్ ఎస్సీ ఎస్టీ బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ విశారదన్ మహారాజ్ ముఖ్యఅతిథిగా వస్తున్నట్లు తెలిపారు.హనుమ కొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ ప్రజా గ్రంథాలయం లో రాజ్యాధికార యుద్ధసభ కరపత్రం ను శనివారం ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా మండల నాయకులు మందరాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 90% ప్రజలు బిసి ఎస్సి ఎస్టి వర్గాలకు చెందినవారే కానీ కానీ ఇంకా భూమిలో,రాజ్యంలో, సంపదలో, వాటా లేని పరిస్థితి ఉంది ,దీన్ని మార్చాలంటే రాజ్యాధికార సాధన మార్గం అని అన్నారు, బిసి ఎస్సి ఎస్టి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ సభను విజయవంతం చేయాలని కోరారు.పోస్టర్ ఆవిష్కరణ చేసిన వారిలో బోయిన సదన్, చంచల ఎల్లన్న, అంజిబాబు, మాడుగుల బాబు మాడుగుల శ్రీకాంత్ మాడుగుల భరత్, చందు, పాల్గొన్నారు.

## బుద్ధునితో నా ప్రయాణం నాటకాన్ని విజయవంతం చేద్దాం

### తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్



**భీమదేవరపల్లి, జూలై 12 (నినాదం):** బుద్ధునితో నా ప్రయాణం నృత్య రూపక నాటకం నేడే ఆదివారం రోజు అంబేద్కర్ భవనం,హనుమకొండలో జరుగును.ఈ కార్యక్రమంకు ఉమ్మడి కరీంనగర్ ,వరంగల్ ,సిద్దిపేట జిల్లాలోని పరిసర ప్రాంతాల ప్రజలు బుద్ధుని తో నా ప్రయాణం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నృత్య రూపక (నాటక )ప్రదర్శనను విజయవంతం చేయాలని చెప్యాల ప్రకాష్ ,తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోరారు. మానవ మనుగడలు 2600 సంవత్సరాల క్రితం ప్రతిపాదించిన మానవ జీవన విధానం ఇప్పటికి ప్రపంచవ్యాప్తంగా కోట్లాదిమంది ప్రజలను ప్రభావితం చేస్తూనే ఉన్నది మనిషిని కేంద్రంగా చేసుకుని రూపొందించబడ్డ బౌద్ధం మనిషిని తనని తాను ఎలా ఉన్నతీకరించుకోవాలో జీవితం ఎడల నూతన దృక్పథం ఆచరణ ఎలా తీర్చిదిద్దుకోవాలో వివరించిన కారుణ్యమూర్తి బుద్ధుని జీవిత విశేషాలు బౌద్ధం వేల సంవత్సరాలుగా భారతదేశాన్ని మాత్రమే కాకుండా విశ్వవ్యాప్తం అయ్యేందుకు బౌద్ధంలో దాగిన బలియైన శక్తి ఎమిటో మనకు ఈ బుద్ధినితో నా ప్రయాణం నాటకం మన కళ్ళ ముందు అద్భుతంగా ఆవిష్కరిస్తుంది. ఈ నాటకం ఉన్నత సాంకేతిక ప్రమాణాలతో అత్యంత ఆసక్తికరంగా సంగీత అభినయ నృత్యాలు త్రివేణి సంఘమంగా మనలను రంజింప చేస్తుంది ప్రేక్షకులను ఆలోచింపచేసి ఈ బుద్ధునితో నా ప్రయాణం నాటకం మహా యజ్ఞనికి అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ పూనుకున్నది ఈ ప్రదర్శన నిమిత్తం మీ అందరి ఆదరభిమానాలను అభ్యర్థిస్తున్న ఈ నాటక ప్రదర్శనను అంబేద్కర్ భావజాలం ఉన్న వ్యక్తులు మహనీయుల ఆశయాలను కొనసాగించే విధంగా అంబేద్కర్ నాటకం విజయవంతం చేయాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కమిటీ పక్షాన ఉమ్మడి జిల్లాల ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్న.

# బోనాల వేడుకను మలినం చేసిన బీఆర్ఎస్ కుట్ర

### ప్రభుత్వ సలహాదారుడిపై అవమానకర చర్యలపై డిప్యూటీ మేయర్ మండిపాటు





**హైదరాబాద్, జూలై 12 (నినాదం):** బోనాల పండుగను పురస్కరించుకుని ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయ కార్యక్రమం కింద శనివారం సికింద్రాబాద్ నియోజకవర్గంలోని మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్‌లో చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ సలహాదారు వేం. నరేందర్ రెడ్డి, గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మ రావు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆడం సంతోష్, టిటియు సి రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డి, సికింద్రాబాద్ నియోజకవర్గ కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో సికింద్రాబాద్ నియోజకవర్గంలోని వివిధ ఆలయ కమిటీలకు చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అనూహ్య ఘటన చోటుచేసుకుంది. ప్రభుత్వ సలహాదారుడు స్టేజ్‌పై ఉన్న సమయంలోనే అకస్మాత్తుగా విద్యుత్ సరఫరా నిలిపివేయడం, వేదికపై ఆయనకు మైక్, లైటింగ్, కుర్చీ వంటి కనీస గౌరవ ఏర్పాట్లు లేకపోవడం ద్వారా ఆయనను అవమానించే ప్రయత్నం స్పష్టంగా కనిపించిందని డిప్యూటీ మేయర్ గారు ఆగ్రహంతో వ్యాఖ్యానించారు. “ఇది పొరపాటు కాదు.. పూర్తిగా కుట్ర. ప్రభుత్వ ప్రతినిధిని లక్ష్యంగా చేసుకొని, ఆయన్ను అవమానించాలనే ఉద్దేశంతో బీఆర్ఎస్ నాయకులు కావాలనే విద్యుత్‌ను నిలిపివేశారు. ముఖ్య అతిథి వేదికను వదిలిపెట్టిన వెంటనే మళ్లీ కరెంట్ వచ్చిందంటే ఇదంతా ముందుగానే ప్లాన్ చేసిన డ్రామా” అని ఆమె మండిపడ్డారు. ఈ దుర్మార్గమైన కుట్ర వెనుక బాధ్యులైన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ, డిప్యూటీ మేయర్ గారు విజిలెన్స్ ఎంక్వైరీ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ ఘటనకు సంబంధించి అక్కడ విధి నిర్వహిస్తున్న అధికారుల నిర్లక్ష్యం కూడా విచారణలో భాగంగా ఉండాలని స్పష్టం చేశారు. “బోనాలు అనేది తెలంగాణ సాంప్రదాయానికి చిహ్నం. ఇది రాజకీయాలకు అతీతంగా జరుపుకునే పండుగ. అలాంటి సమయంలో ప్రభుత్వ సలహాదారుడిని అప్రతిష్ట పరచడం రాష్ట్ర సంస్కృతిపై దాడి వంటిదే. ఇది మర్ధించిన ప్రయత్నం కాదు... అపమానించాలనే ఉద్దేశంతో జరిగిన పని” అని ఆమె వ్యాఖ్యానించారు. అంతేకాక, కార్యక్రమం చివర్లో బీఆర్ఎస్ మరియు కాంగ్రెస్ నాయకుల మధ్య చోటుచేసుకున్న ఘర్షణాత్మక వాగ్వాదం, పరస్పర నినాదాలు, అసభ్య ప్రవర్తన కార్యక్రమాన్ని అపవిత్రం చేసిందని ఆమె తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.“ఇలాంటి ఘటనలు మళ్లీ ఎప్పుడూ, ఎక్కడా జరుగకూడదు. ఒక ప్రభుత్వ సలహాదారుడిని అవమానించడాన్ని కేవలం సంఘటనగా తీసుకోవడం సరికాదు. ఇది పాలనను, ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీసే కుట్ర. దీనిపై కఠిన చర్యలు తప్పవు” అని డిప్యూటీ మేయర్ గారు స్పష్టం చేశారు. ఈ సమస ను డిప్యూటీ మేయర్ స్వయంగా ఉండి సమస్యను మరింత ఎక్కువ కాకుండా సరిష్కరించి మిగతా గుడి చెక్కులను పంపిణీ చేసి కార్యక్రమనికి విజయవంతం చేశారు.

## ఊర పండగకు నగరంలో ట్రాఫిక్ మళ్లింపు

### ట్రాఫిక్ ఏసీపీ సయ్యద్ మస్తాన్ అలీ

**నిజామాబాద్ ప్రతినిధి, జూలై 12 (నినాదం):** ఊర పండగ పురస్కరించుకొని ఆదివారం ట్రాఫిక్ మళ్లింపు నిర్వహించినట్లు ట్రాఫిక్ ఏసీపీ సయ్యద్ మస్తాన్ అలీ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఊర పండగకు నగరంలో దేవుళ్ళ ఊరేగింపు ఖిల్లా చౌరస్తా నుండి ఉదయం 6 గంటలకు బయలుదేరి వివేకానందు స్టాచ్యూ గాజులపేట , గురుద్వారా నుండి లక్ష్మీ మెడికల్, గోల్ హనుమాన్ నుండి వేరు , వేరుగా వినాయక నగర్ దుబ్బా వైపులుగా వెళ్తాయన్నారు. కావున వాహనదారులు బోధన్ వైపు నుండి వచ్చే,బోధన్ వైపు వెళ్లే వాహనాలు, ఆర్టీసీ బస్సులు, ఇతర వాహనాలు బోధన్ బస్టాండు, నెహ్రూ పార్క్, గాంధీచౌక్ నుండి బస్టాండ్ వైపుగా మధ్యాహ్నం 3 గంటల వరకు నేరుగా వెళ్లాలన్నారు. వాహనదారులు, నిజామాబాద్ నగర ప్రజలు గమనిస్తూ తమ ప్రయాణాలు జరుపుకోవాలని తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం - ప్రజా ప్రభుత్వం



### కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు

**మల్లాపూర్, జూలై 12 (నినాదం):** కాంగ్రెస్ ప్రభుత్వం - ప్రజా ప్రభుత్వ మనీ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు శనివారం అన్నారు. మల్లాపూర్ మండలం రాఘవపేట గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి శనివారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు భూమి పూజ చేశారు. అనంతరం మల్లాపూర్ మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సిరిపూర్ గ్రామంలోని మున్నూరు కాపు సంఘం భవనానికి ప్రత్యేకంగా విడుదల చేసిన 3 లక్షల నిధుల మంజూరు పత్రాన్ని వారికి అందజేశారు. సీఎంఆర్ఎఫ్ సహాయ నిధి ద్వారా వచ్చిన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని అందుకే ప్రజల సౌకర్యార్థం నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం జరిగిందని అందులో భాగంగా శనివారం నూతన భవన నిర్మాణానికి భూమి పూజ చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎల్లాల జలపతి రెడ్డి, నూతిపల్లి రాజాం, పుంద్ర శ్రీనివాస్ రెడ్డి, బద్దం సుధాకర్, బద్దం నర్సా రెడ్డి, కోటగిరి ఆనంద్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
SHRIRAM Finance
(ఇంతకుముందు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌గా పిలువబడేది)
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032, బ్రాంచ్ ఆఫీస్: ఇం.నెం. 7-78, గంగారెడ్డి రోడ్, వెంకటేశ్వర థియేటర్ ఎదురుగా, మంచిర్యాల.

రూల్ 8(3) స్వాధీనతా ప్రకటన

గమనిక: చెన్నైలోని NCLT యొక్క ఉత్తర్వు ప్రకారం “శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్” శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్”తో విలీనమై, తదుపరిగా శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరు “శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్”గా మార్చబడినది, ఇది 31.11.2022 నుండి అమలులోకి వచ్చింది, 31.11.2022 నాటి అనుగుణంగా ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికేట్ ప్రకారం మార్పు చేయబడినది. ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టము) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్)లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (SFL) వారు దిగువ సంతకము చేసిన అధీకృత అధికారి జారీ చేసిన డిమాండ్ నోటీసులలోని దిగువ పట్టికలో తెలిపిన రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీతలను కోరియున్నారు. కానీ సదరు రుణగ్రహీత రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, (SFL) యొక్క అధీకృత అధికారి దిగువ సంతకముదారుచే ఆమోదించబడిన ప్రకారం ఈ చట్టం మరియు నిబంధనలలోని సెక్షన్ 14 ప్రకారం గౌరవనీయులైన సీనియర్ సివిల్ జడ్జి-కమ్-అసిస్టెంట్ సెషన్స్ జడ్జి కోర్ట్, ఆసిఫాబాద్ వారి ఉత్తర్వుల ద్వారా దిగువ వివరించిన తనఖా పెట్టిన ఆస్తులను 12 జూలై, 2025న భౌతికముగా స్వాధీనము చేసుకోవడమైనదని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

| రుణగ్రహీత పేరు మరియు చిరునామా | డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం |
|---|---|
| 1) రామకృష్ణ మామిడాల తండ్రి మల్లేశ్వర్, వయస్సు: 46 సంవత్సరాలు, వృత్తి: వ్యాపారం (మెస్సర్స్ శ్రీ వెంకటేశ్వర సా మిల్ అండ్ టింబర్ డిపో), ఇంటి నెం: 1-3-10, సంజీవయ్య కాలనీ, అంబేద్కర్ రోడ్, కాగజ్‌నగర్, ఆదిలాబాద్, సెల్: 9849587113, పిన్‌కోడ్: 504296 మరియు ఇంకా ఇక్కడ కూడా రామకృష్ణ మామిడాల తండ్రి మల్లేశ్వర్, వయస్సు: 46 సంవత్సరాలు, కాగజ్‌నగర్, జిల్లా: కుమురం భీం, ఆసిఫాబాద్. 2) మామిడాల జానకి భర్త రామకృష్ణ, వయస్సు: 44 సంవత్సరాలు, ఇంటి నెం: 1-3-10, సంజీవయ్య కాలనీ, అంబేద్కర్ రోడ్, కాగజ్‌నగర్, ఆదిలాబాద్, సెల్: 9959048148, పిన్‌కోడ్: 504296. 3) దుబాల శ్రీనివాస్ తండ్రి రాజేశం, వయస్సు: 47 సంవత్సరాలు, వృత్తి: వ్యాపారం ... | రూ. 30,57,603/- (రూపాయలు ముప్పై లక్షల యాభై ఏడు వేల ఆరు వందల ...) |

ప్రదేశం: ఆసిఫాబాద్
తేది: 12.07.2025
సం/- అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
SHRIRAM Finance
రూల్ 8(3) స్వాధీనతా ప్రకటన

| రుణగ్రహీత పేరు మరియు చిరునామా | డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం |
|---|---|
| ... | రూ. 47,13,446/- ... |

GDVRKTF1805180001

ప్రదేశం: ఆసిఫాబాద్
తేది: 12.07.2025
సం/- అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
HINDUJA HOUSING FINANCE
ప్రధాన కార్యాలయం: నెం. 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట, చెన్నై- 600015.
www.hindujahousingfinanace.com,
CIN U65922TN2015PLC10093

అనుబంధం-4 స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 కింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని సెక్షన్ 13(12)తో పాటు రూల్ 3 హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (HHFL) యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు అధికారాలను వినియోగించుకుంటూ, కంపెనీ అధీకృత అధికారి రుణగ్రహీత(లు) / హామీదారు(లు)కి నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని డిమాండ్ నోటీసు(లు) జారీ చేశారు. రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, దిగువ సంతకందారుడు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నియమాలు, 2002లోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4)తో పాటు చదవబడిన నియమం 8 కింద అతనికి ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి క్రింద వివరించిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత(లు) / హామీదారు(లు) మరియు సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీత దృష్టికి తేవడమైనది. ముఖ్యంగా రుణగ్రహీతను మరియు సాధారణంగా ప్రజలను హెచ్చరించడమేమనగా ఆస్తితో వ్యవహరించవద్దని మరియు ఆస్తితో జరిగే ఏవైనా లావాదేవీలు HHFL వారికి దిగువ పేర్కొన్న మొత్తానికి మరియు దానిపై వడ్డీతో & ఛార్జీకి లోబడి ఉంటాయి.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/హామీదారు(లు)/ రుణ ఖాతా నెం. | డిమాండ్ నోటీస్ తేది & మొత్తం | స్వాధీనత తేది |
|---|---|---|---|
| 1 | 1. శ్రీ ఖిషోర్ కుమార్ రెడ్డి జనుపాల (రుణగ్రహీత) 2. శ్రీ సుష్మా తాలకంటి (సహ-రుణగ్రహీత). ఇం.నెం. 17-1-391/60/73, సుబ్రమణ్యం నగర్ కాలనీ, సైదాబాద్ కాలనీ, హైదరాబాద్, తెలంగాణ 500059. రుణ నెం. AP/GAJ/GAJL/A000000036 & CO/CPC/CPOF/A000004049, రూ.36,08,387/- | 21/12/2024 రూ.36,08,387/- (రూపాయలు ముప్పై ఆరు లక్షల ఎనిమిది వేల మూడు వందల ఎనభై ఏడు మాత్రమే) | 10-Jul-25 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):- వనపర్తి జిల్లా, వనపర్తి పట్టణం మరియు మండలం, వనపర్తి మునిసిపాలిటీలోని విడి వనపర్తి మునిసిపాలిటీ అసెస్‌మెంట్ నం. (1039014508) గల సర్వే నెం. 1131లోని ఉత్తరం వైపు భాగంలోని ప్లాట్ నం.6. యావదాస్తి. వనపర్తి జిల్లా, వనపర్తి మున్సిపాలిటీ మరియు టౌన్ & మండలం వద్ద ఉన్న మున్సిపల్ నెం. 41-248/3/ఇ గల ఆవరణములోని మొత్తం 111.11 చ.గ.ల విస్తీర్ణము గల భూమిలో 111.11 చ.గ.ల విస్తీర్ణము గల భూమి అవిభాజ్య వాటాతో పాటు ఒక స్కూటర్ పార్కింగ్ మరియు కామన్ ఏరియాతో కలుపుకొని గ్రౌండ్ ఫ్లోర్ 702 చదరపు అడుగులు మరియు మొదటి అంతస్తు 702 చదరపు అడుగులు మొత్తం 1404 చ.గ.ల కట్టుబడి ప్రదేశముతో ఇంటి నం.41-248/3/ఇ. సరిహద్దులు: ఉత్తరం వైపు భాగంలో ప్లాట్ నం.6 సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.5, దక్షిణం: అదే ప్లాట్ నెం.6లోని ఇతర ఇల్లు, తూర్పు: ... | | |
| 2 | ... | 21/12/2024 రూ. 31,72,304/- ... | 11-Jul-2025 |
| 3 | ... | 18/03/2025 రూ. 8,22,663/- ... | 11-Jul-2025 |
| 4 | ... | 24/02/2025 రూ. 10,23,028/- ... | 11-Jul-2025 |
| 5 | ... | 24/02/2025 రూ. 6,82,233/- ... | 11-Jul-2025 |
| 6 | ... | 29/04/2025 రూ. 9,63,490/- ... | 10-Jul-2025 |
| 7 | ... | 29/04/2025 రూ. 10,01,813/- ... | 10-Jul-2025 |
| 8 | ... | 25/03/2025 రూ. 7,57,598/- ... | 10-Jul-2025 |
| 9 | ... | 18/03/2025 రూ. 18,95,295/- ... | 10-Jul-2025 |
| 10 | ... | 24/02/2025 రూ. 9,42,137/- ... | 10-Jul-2025 |
| 11 | ... | 24/02/2025 రూ. 14,98,890/- ... | 10-Jul-2025 |
| 12 | ... అందరి నివాసం: ఇం.నెం. 1-1-456/1/2, నెహ్రూ నగర్, వార్ నెం.33, సూర్యాపేట టౌన్ & జిల్లా, తెలంగాణ-508213. రుణం నెం. AP/GAJ/GAJL/A000000098 & CO/CPC/CPOF/A000003850, రూ.50,59,954/- | 24/02/2025 రూ. 50,59,954/- (రూపాయలు యాభై లక్షల యాభై తొమ్మిది వేల తొమ్మిది వందల యాభై నాలుగు మాత్రమే) | 10-Jul-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):- ఎస్ఆర్ఓ సూర్యాపేట్ పరిధిలోని తెలంగాణ, సూర్యాపేట పట్టణం & జిల్లా, నెహ్రూ నగర్, వార్డ్ & బ్లాక్ నెం.1, మాధారం ఏరియాలో ఉన్న, 274 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ఇంటి నెం. 1-1-456/1/1 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: మత్రోజు పద్మ స్థలం, దక్షిణం: బోయిన్‌పల్లి లక్ష్మణ్ రావు ఇల్లు, తూర్పు: 15 అడుగుల రోడ్డు, పశ్చిమం: పి.వెంకట్రామి రెడ్డి ఇల్లు. | | |
| 13 | 1. శ్రీ లాలప్ప మేకల ...రుణగ్రహీత, 2 శ్రీమతి సాయమ్మ ఇంతెనికి ...సహ రుణగ్రహీత, ఇరువురి నివాసం: ఇంటి నెం. 1-16, భీమ్పూర్ గ్రామం, మద్దూర్ మండలం, నారాయణపేట జిల్లా, రుణం నెం. AP/HDB/MBNR/A000000849, రూ.8,07,908/- | 29/04/2025, రూ.8,07,908/- (రూపాయలు ఎనిమిది లక్షల ఏడు వేల తొమ్మిది వందల ఎనిమిది మాత్రమే) | 12-07-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):- తెలంగాణ, నారాయణపేట జిల్లా, మద్దూరు మండలం, భీమ్పూర్ గ్రామంలో ఉన్న, ఇంటి నెం.1-16 కలిగిన భూమి మరియు 128.33 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న భూమి, 450 చదరపు అడుగుల ప్లింత్ ఏరియాతో భవనము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: దా॥ శైలు ఇల్లు & వేరంగమ్మ ఆలయం, పశ్చిమం: మద్దెల్‌బీడ్ చిన్నయ్య ఇల్లు, ఉత్తరం: మ్యాకాలి చంద్రప్ప ఇల్లు, దక్షిణం: సిసి రోడ్. | | |


ప్రదేశం: హైదరాబాద్, తెలంగాణ, తేది: 13.07.2025
(అధీకృత అధికారి) హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్


### తెలంగాణ ఉద్యమకారుడికి నివాళులు



**దమ్మపేట, జూలై 12 (నినాదం):** తెలంగాణ సాధనకై 2014 వరకు తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొన్న ఉద్యమకారుడు శావిలి శివ శుక్రవారం సాయంత్రం విజయవాడ నుంచి ఏలూరు వైపు వెళ్తున్న క్రమంలో వెనక నుండి లారీ బలంగా ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందారు. విషయం తెలుసుకున్న అశ్వారావుపేట మాజీ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు శనివారం మొద్దులగూడెం గ్రామంలోని వారి నివాసానికి వెళ్ళి పార్థివదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు.

### బీసీలకు రిజర్వేషన్ల అమలు పట్ల హర్షం



**దమ్మపేట, జూలై 12 (నినాదం):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయంపై బీసీ నాయకుడు కాసాని నాగప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అలాగే ఈ నిర్ణయాన్ని సమర్థంగా మద్దతిచ్చిన రాష్ట్ర మంత్రివర్గానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బీసీ వర్గాల జనాభా మేరకు ప్రాతినిధ్యం కల్పించాలన్న సంకల్పానికి ఇది బలమైన ఉదాహరణ అని, ఇది రాష్ట్రంలో బీసీల రాజకీయ హక్కుల స్థిరీకరణకు మార్గం వేస్తుందని, బీసీ యువతకు రాజకీయాల్లోకి వచ్చే అవకాశాలను పెంచేలా ఈ నిర్ణయం పనిచేస్తుందనీ అయన పేర్కొన్నారు. ఇది కేవలం సంఖ్యల పరంగా కాకుండా సామాజిక న్యాయం సాధించడంలో ఒక కీలక ఘట్టమని అన్నారు. బీసీ వర్గాలు సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న న్యాయాన్ని ఈ ప్రభుత్వం కల్పించిందన్నారు.

## మున్నూరు కాపు నాయకుల ప్రాధాన్యత ప్రశ్నార్థకం

### మున్నూరు కాపు సంఘ నాయకులు



**ఖమ్మం, జులై 12(నినాదం):** బీసీలకు 42 /. రిజర్వేషన్ ఇచ్చినటువంటి కాంగ్రెస్ పార్టీ కి ధన్యవాదాలు తెలిపిన మున్నూరుకాపు రాజకీయపార్టీ నాయకులు ఖమ్మం స్థానిక గట్టయ్య సెంటర్ ఐఎన్‌టియుసి అధ్యక్షులు నారాల నరేష్ మోహన్ నాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఖమ్మం నగర కాపు నాయకుల సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ మున్నూరుకాపుల మనుగడ రాజకీయపార్టీలలో ప్రశ్నార్థకంగా మారిందని ఖమ్మం జిల్లాలో అత్యధికంగా ఉన్న మున్నూరు కాపులకు జిల్లా లో నామినేటెడ్ పోస్టుల విషయంలో అన్యాయం జరుగుతుందని ఈ విషయమై జిల్లా మంత్రులు చొరవ తీసుకొని తగిన న్యాయం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆర్‌జెసి కృష్ణ , కొత్త సీతా రాములు, జనార్దన్ , శ్రీహరి , ప్రసాద్ , అప్పా రావు , మేకల నాగేంద్ర , మదూరి సైదా రావు ,జంగిలి రమణ , మాటేటి రవి ,గంగిశెట్టి శ్రీను , సంపతం నరసింహారావు, నరసింహారావు, బాకీని శ్రీను, వెంకటేశ్వర్లు తిరుమలశెట్టి జయప్రకాష్ , పాల నాగేశ్వరరావు, దేవరపల్లి ప్రసాద్ ,పోతగాని రమణ , రమేష్ , వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ఉగ్రరూపం దాల్చిన గోదావరి వరద

## మొదటి ప్రమాద స్థాయికి చేరిన వరదనీరు

## సహాయక చర్యల్లో ప్రభుత్వ అధికారులు



**మణుగూరు, జూలై 12 (నినాదం):** ఎగువ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలతో గోదావరి క్రమక్రమంగా ఉగ్రరూపం దాల్చింది. శనివారం సాయంత్రం నాలుగు గంటల వరకు గోదావరి 42 అడుగులకు చేరుకోవడంతో జిల్లా యంత్రాంగం అధికారులు అప్రమత్తమయ్యారు. గోదావరి మొదటి ప్రమాద హెచ్చరిక 43 అడుగులు ఉండగా, రెండో ప్రమాద హెచ్చరిక 48 అడుగులు గా అలాగే మూడో ప్రమాద హెచ్చరిక 53 అడుగులకు కేంద్ర జల వనరుల శాఖ నిర్ణయించింది.గోదావరి ఉపనదులైన మంజీరా ప్రాణహిత శబరి తాళి పేరు నదులు పొంగి గోదావరిలో కలవడంతో, గోదావరిలో వరద ఉగ్రరూపం దాల్చింది. గత రెండు రోజుల నుంచి గోదావరి క్రమక్రమంగా పెరుగుతూ మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయికి చేరుకుంది. దీంతో పినపాక నియోజకవర్గం అశ్వాపురం మండలం అమ్మగారి పెల్లి వద్ద నిర్మించిన సీతమ్మ ప్రాజెక్టు పై నీరు పొంగి పొల్లుతుంది. దీనికి తోడు సీతారామ ప్రాజెక్టు వద్ద కూడా భారీగా వరద నీరు వచ్చిచేరడంతో. దీంతో గోదావరి పరివాహక ప్రాంతాల్లో ఉన్న ముంపు ప్రాంతాల గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు అధికారులు తరలిస్తున్నారు. గోదావరి నది వరద నుంచి ప్రజలను రక్షించేందుకు జిల్లా కలెక్టర్ జితేశ్వి పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు స్వయంగా గోదావరి వరద నీటినిఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. వరద సహాయక చర్యల్లో జిల్లా యంత్రాంగం అంత నిమగ్నమై ఉంది. పల్లపు ప్రాంతాలకు గోదావరి నీరు క్రమక్రమంగా చేరుకోవడంతో గ్రామాల్లో ప్రజల్లో అలజడి మొదలైంది. ముంపు బారిన పడే గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేశారు. సహాయ చర్యలో భాగంగా జిల్లా యంత్రాంగం ఎన్డీఆర్ఎఫ్ బృందాలను రంగంలోకి దింపింది. ఈ సహాయ చర్యల్లో పోలీసు రెవెన్యూ శాఖ అటవీశాఖ అధికారులు కూడా సహాయక చర్యల్లో పాలుపంచుకుంటున్నార. గోదావరిలో వరద ఉధృతంగా ఉన్న పరిస్థితుల్లో సందర్శకులు గానీ చాపలు వేటలోకి వెళ్లే వారిని కూడా అధికారులు నిషేధించారు.

# 14 మంది కంప్యూటర్ ఆపరేటర్లు, 21 మంది భూ భారతి ఆపరేటర్ల బదిలీ

## కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**ఖమ్మం, జూలై 12(నినాదం):** కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనుదీప్ దురిశెట్టి రెవెన్యూ శాఖ ప్రక్షాళన దిశగా చర్యలు చేపట్టారు. రెవెన్యూ శాఖ పరిధిలో ఒకే చోట చాలా కాలం నుండి పనిచేస్తున్న 14 మంది కంప్యూటర్ ఆపరేటర్లను, 21 మంది భూ భారతి ఆపరేటర్లను బదిలీ చేస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించేందుకు గాను ఎన్నో ఏళ్లుగా ఒకే చోట పని చేస్తున్న వారిని బదిలీ చేస్తూ కలెక్టర్ నిర్ణయం తీసుకున్నారు. రెవెన్యూ శాఖలో సిసిఎల్ఏ పరిధిలో టైపిస్ట్ కం కంప్యూటర్ ఆపరేటర్లు, భూభారతి ఆపరేటర్లుగా పనిచేస్తున్న సిబ్బందిని బదిలీ చేసి రిలీవింగ్, జాయినింగ్ కు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత మండలాల తహసిల్దార్లకు ఆదేశాలు జారీ చేశారు. పాలనలో జవాబుదారీతనం, పూర్తి పారదర్శకత దిశగా చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. అత్యంత కీలకమైన రెవెన్యూ శాఖలో అన్ని స్థాయిల అధికారులు, సిబ్బంది విధుల్లో అవినీతికి ఆస్కారం లేకుండా, ప్రజలకు న్యాయం చేకూర్చాలనే నిబద్ధతతో నిర్వర్తించాలని కలెక్టర్ అన్నారు.

# ఆరోగ్యకరమైన మొక్కలు పెంచడం లక్ష్యంగా చర్యలు

## వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి తుమ్మల, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం, జూలై12(నినాదం):** వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఆరోగ్యకరమైన, ప్రజలకు ఉపయోగపడే మొక్కలు పెంచడం లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మంత్రి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, నగర మేయర్ పునుకొల్లు నీరజ, నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డి.ఎఫ్.ఓ. సిద్దార్థ విక్రమ్ సింగ్ లతో కలిసి శనివారం, ఖమ్మం నగరపాలక సంస్థ పరిధి 8వ డివిజన్ వై.ఎస్సార్ నగర్ లో వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని 2 ఎకరాల స్థలంలో ఆర్కానట్ (వక్క) మొక్కలు నాటారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర



రావు మాట్లాడుతూ వన మహోత్సవం కార్యక్రమం క్రింద నాటిన మొక్కలకు రెగ్యులర్ గా వాటరింగ్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం నగరంలో రోడ్డు కిరువైపులా, డివైడర్ల వద్ద మొక్కలు నాటేందుకు వీలుగా ఏర్పాట్లు చేయాలని మంత్రి సూచించారు. రోడ్డు విస్తరణ పనులు చేసే సమయంలో చెట్లను తరలించే టెక్నాలజీ వినియోగించాలని అన్నారు.

ప్రజలకు, వాతావరణానికి ఉపయోగపడని మొక్కలు గతంలో నాటే వారని, నేడు ప్రజలకు, రైతులకు ఉపయోగపడే విధంగా మోడల్ ప్లాంటేషన్ లో పంటనిచ్చే ఆర్కానట్ (వక్క) మొక్కలు నాటుతున్నామని అన్నారు. రోడ్డు మీడియన్ లలో వేసిన కోనోకార్పస్ మొక్కల వల్ల ఆరోగ్యానికి ఇబ్బందని వస్తున్న వార్తల దృష్ట్యా ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలలో పూర్తి స్థాయిలో తొలగించామని, వీటి స్థానంలో మహాగని, ఆర్కానట్ మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం అర్బన్ తహసిల్దార్ సైదులు, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, అటవీ, సంబంధిత శాఖల అధికారులు, లక్కీ కిడ్స్ స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# సీతారామ ప్రాజెక్టు పంప్ హౌస్ వద్ద నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే



**మణుగూరు జులై 12 (నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు సబ్ డివిజన్ అశ్వాపురం మండలంలో అమ్మగారి పెల్లి వద్ద గోదావరి నదిపై నిర్మించిన సీతారామ ప్రాజెక్టు వద్ద నుంచి స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శనివారం నీటిని విడుదల చేశారు. సీతారామ ప్రాజెక్టును అనుసంధానం చేస్తూ బిజీ కొత్తూరు పంప్ హౌస్ వద్ద గోదావరి నీటిని విడుదల చేసేందుకు ముందుగా పూజలు నిర్వహించి పంప్ హౌస్ పై పూలు వెదజల్లి ఆ తర్వాత ఎమ్మెల్యే మోటార్ స్విచ్ ఆన్ చేసి నీటిని విడుదల చేశారు. ఇటీవల ప్రతిపక్షాలు పాలక పక్షాల మధ్య వివాదంగా ఉన్న బిజీ కొత్తూరు పంప్ హౌస్ వద్ద నేరెళ్ల పాడు చెరువు ద్వారా పినపాక నియోజకవర్గానికి 25 వేల ఎకరాలకు నీరు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వము వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ద్వారా పనులను ప్రారంభించారు. మొన్నటి వరకు గోదావరిలో నీరు లేక వెల్ వెల బోతున్న గోదావరికి ఎగువ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలతో గోదావరి వరద ఉగ్రరూపం దాల్చింది. దీంతో గోదావరి నదికి భారీగావరద ఉధృతంగా రావడంతో దిగు ప్రాంతానికి నీటిని విడుదల చేసిన అధికారులు, సీతారామ ప్రాజెక్టు ద్వారా కూడా నీటిని విడుదల చేశారు. నీటి విడుదలతో వ్యవసాయానికి నీరు పుష్కలంగా అందే అవకాశం ఉన్నట్లు నీటిపారుదల శాఖ అధికారులు పేర్కొన్నారు. ఇప్పటికే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అత్యల్ప వర్షపాతం నమోదు కావడంతో రైతులు వరుణ్ దేవుడి కోసం ఎదురుచూస్తున్నారు. నార్లను సిద్ధం చేసుకుని నాట్లు వేసేందుకు రైతులు సిద్ధంగా ఉన్నా సరిపడా సాగునీరు లేకపోవడంతో రైతులు నానా అవస్థలు పడుతున్నారు. సీతారామ ప్రాజెక్టు ఆయకట్టు ప్రాంతాల్లో ఉన్న రైతులు నీటి నీ విడుదలతో ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఆయకట్టు రైతులు పాల్గొన్నారు.

# రోడ్డు నిర్మాణ పనులు నాణ్యతతో సకాలంలో పూర్తిచేయాలి

## గుడిసెల్లో ఉంటున్న నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

## బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల, పాల్గొన్న కలెక్టర్

**రఘునాథపాలెం, జూలై12(నినాదం):** గ్రామంలో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులు నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మంత్రి శనివారం రఘునాథపాలెం మండలం కె.వి. బంజరలో కెవి బంజర నుండి క్రొత్త తండా క్రాస్ రోడ్డు వరకు ఎస్.టి.ఎస్.డి.ఎఫ్. నిధులు ఒక కోటి 30 లక్షల అంచనాతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ గ్రామంలో చేపట్టిన బీటీ రోడ్డు నిర్మాణ పనులు నాణ్యతతో పూర్తి చేయాలని, మనం చేసే పని పది కాలాలపాటు ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండాలని అన్నారు. రోడ్డు



నిర్మాణ పనులను గ్రామ ప్రజలు పర్యవేక్షించాలని అన్నారు. నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రవేశ పెట్టిందని అన్నారు. గ్రామంలో గుడిసెల్లో ఉంటున్న నిరుపేదలను ఎంపిక చేసి వారికి 5 లక్షల రూపాయల సహాయం అందించి సొంత ఇళ్ళు నిర్మాణం చేసే విధంగా అర్హులందరికీ దశల వారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, సంబంధిత శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలి

## సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు

**ఖమ్మం,జులై 12(నినాదం):** ప్రభుత్వ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలం అయింది అని, ప్రజల్లో వ్యతిరేకత వుంది అని, రాబోయే కాలంలో ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలి అని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు అన్నారు. శనివారం సిపిఎం ఖమ్మం వన్ టౌన్ , టూ టౌన్ కమిటీల ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జరగబోయే రాజకీయ శిక్షణా తరగతులు పార్టీ జిల్లా ఆఫీస్ లో ప్రారంభం అయ్యాయి. ముందుగా పార్టీ జెండాను జిల్లా సీనియర్ నాయకుడు సుబ్రహ్మణ్యం కుమార్ ఆవిష్కరణ చేశారు ఈ క్లాసులకి ప్రిన్సిపాల్‌గా సిపిఎం పార్టీ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్ వ్యవహరించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని కేంద్రంలో మోడీ అధికారంలోకి వచ్చేముందు స్విసు బ్యాంకులో ఉన్న నల్ల డబ్బులు వెలికి తీసి ప్రజల ఖాతాలలో ఒక్క కుటుంబానికి 15 లక్షల రూపాయలు వేస్తానని చెప్పాడు అంతేకాకుండా నిరుద్యోగులకు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని ఆయన చెప్పిన ప్రకారం ఇప్పటివరకు 22 కోట్లు ఉద్యోగాలు ఇవ్వాల్సి ఉందని కానీ ఎక్కడ కూడా ప్రభుత్వ ఉద్యోగాల కేంద్రం నోటిఫికేషన్లో ఒక్కటి కూడా పడలేదు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో రాకముందు ఆరు గ్యారెంటీ ల పేరుతోటి హామీలు ఇవ్వడం జరిగింది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు




చేయడంలోవిఫలం మయ్యాడు. అని తెలిపారు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం 2000 పెన్షన్ను 4000 రూపాయలు పెంచుతానని పెంచలేదు. అని విమర్శించారు కొత్తరేషన్ కార్డు ఇస్తానని అవి కూడా ఇవ్వలేదు. మహిళలకు 2500 రూపాయలు చొప్పున నెలకు ఇస్తానని చెప్పడం జరిగింది. డబల్ బెడ్ రూమ్ ఇల్లులు, ఐదు లక్షల రూపాయల లోను, ఇళ్ల స్థలాలు లేనివారికి ఇళ్ల స్థలాలు ఇస్తానని చెప్పడం జరిగింది అని ఇలాంటి ముఖ్యమైన హామీలను అమలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేస్తుంది. అని విమర్శిస్తున్నారు కావున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన వాగ్దానాలను అమలు చేసే వరకు ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన అన్నారు. అనంతరం మధ్యాహ్నం క్లాస్ ను పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బండారు రమేష్ బోధించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, పార్టీ వన్ టౌన్ కార్యదర్శి నాగులు మీరా, టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, నాయకులు నర్రా రమేష్, బేగం, భద్రం తదితరులు పాల్గొన్నారు

# ఆయిల్ పామ్ సాగు లాభదాయకం

## డిసిసిబి డైరెక్టర్ మల్లి బాబు యాదవ్, ఉద్యానపట్టు పరిశ్రమ డైరెక్టర్ ముత్యాలు

**ఖమ్మం,జులై 12(నినాదం):** ఆయిల్ ఫామ్ తోటలు సాగు లాభదాయకమని, ఎంతో మేలు చేస్తుందని, పంటలను ప్రోత్సహించే భాగంగా తెలంగాణ ప్రభుత్వం 80% సబ్సిడీతో మొక్కలను సరఫరా చేస్తుందని, సాగుకు సంబంధించి డ్రిప్ పరికరాలను రాయితీపై సరఫరా చేస్తుందని డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, పట్టు ఉద్యాన పరిశ్రమ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ ముత్యాలు, ఉద్యాన శాఖా ధికారి ఆకుల వేణు, జంగారెడ్డిగూడెం గూడెం కు చెందిన పామాయిలు సాగు ప్రముఖ రైతు గొర్రె శేఖర్ బాబు తెలిపారు. కామేపల్లి మండలం, పండితాపురం గ్రామంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ కు సంబందించిన వ్యవసాయ భూమిలో "ఆయిల్ ఫామ్ మెగా ప్లాంటేషన్ డ్రైవ్ ప్రోగ్రాం " క్రింద ఆయిల్ ఫామ్ మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూనెల వాడకం విపరీతంగా ఉందని, దానిలో పామాయిలు ఎక్కువగా వాడుతున్నారని, దేశంలో కోటి ఎకరాలలో పంటల సాగు అవసరమని, కానీ కేవలం 7 లక్షల ఎకరాల్లో మాత్రమే ఇప్పటివరకు సాగు అవుతుందని, ఇంకా 93 లక్షల ఎకరాల్లో పంటలు పండించినా సరిపోదని, 70 శాతం నూనెలు ఇతర దేశాల నుండి దిగుబతి చేసుకోవాల్సిన అవసరం వచ్చిందని, మన తెలంగాణలో దాదాపు రెండున్నర లక్షల ఎకరాల విస్తీర్ణంలో ఆయిల్ ఫామ్ సాగు జరుగుతుందని, సంప్రదాయ పంటలు కాకుండా కూరగాయలు పండ్లు మల్బరీ సాగు లాంటి పంటలను తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రోత్సహిస్తుందని, మన రాష్ట్రంలో 30 ఆయిల్ ఫాం ఫ్యాక్టరీలు ఉన్నాయని, ఎకరానికి సంవత్సరానికి రెండు లక్షల రూపాయల ఆదాయం వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఈ ప్రాంతంలో ఆయిల్ ఫామ్ సాగు అభివృద్ధి చేయడానికి, రైతులకు ఏది లాభం అనుకుంటే, దానిని అభివృద్ధి చేయడానికి తమ వంతు కృషి చేస్తామని మల్లి బాబు యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారులు ఆకుల వేణు, ఏఈఓ తారా దేవి, ఆయిల్ పెడ్ ఫీల్డ్ ఆఫీసర్ శ్రావణి, రైతులు మరియు తదితరులు పాల్గొన్నారు తెలిపారు.




కామేపల్లి మండలం, పండితాపురం గ్రామంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ కు సంబందించిన వ్యవసాయ భూమిలో "ఆయిల్ ఫామ్ మెగా ప్లాంటేషన్ డ్రైవ్ ప్రోగ్రాం " క్రింద ఆయిల్ ఫామ్ మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూనెల వాడకం విపరీతంగా ఉందని, దానిలో పామాయిలు ఎక్కువగా వాడుతున్నారని, దేశంలో కోటి ఎకరాలలో పంటల సాగు అవసరమని, కానీ కేవలం 7 లక్షల ఎకరాల్లో మాత్రమే ఇప్పటివరకు సాగు అవుతుందని, ఇంకా 93 లక్షల ఎకరాల్లో పంటలు పండించినా సరిపోదని, 70 శాతం నూనెలు ఇతర దేశాల నుండి దిగుబతి చేసుకోవాల్సిన అవసరం వచ్చిందని, మన తెలంగాణలో దాదాపు రెండున్నర లక్షల ఎకరాల విస్తీర్ణంలో ఆయిల్ ఫామ్ సాగు జరుగుతుందని, సంప్రదాయ పంటలు కాకుండా కూరగాయలు పండ్లు మల్బరీ సాగు లాంటి పంటలను తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రోత్సహిస్తుందని, మన రాష్ట్రంలో 30 ఆయిల్ ఫాం ఫ్యాక్టరీలు ఉన్నాయని, ఎకరానికి సంవత్సరానికి రెండు లక్షల రూపాయల ఆదాయం వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఈ ప్రాంతంలో ఆయిల్ ఫామ్ సాగు అభివృద్ధి చేయడానికి, రైతులకు ఏది లాభం అనుకుంటే, దానిని అభివృద్ధి చేయడానికి తమ వంతు కృషి చేస్తామని మల్లి బాబు యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ తారా దేవి, ఆయిల్ పెడ్ ఫీల్డ్ ఆఫీసర్ శ్రావణి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కోతులతో పరేషాన్

## ఇబ్బంది పడుతున్న ప్రజలు

**గుండాల, జూలై 12(నినాదం):** మండల కేంద్రంలో కోతులు రోజురోజుకీ విపరీతంగా పెరుగుతూ స్వైర విహారం చేస్తున్నాయి. అకారణంగా మహిళలు, పిల్లలు, వృద్ధుల మీద దాడి చేసేందుకు బెదిరిస్తున్నాయి. ఒకప్పుడు మండల కేంద్రంలో ఒక్క కోతి కూడా లేకుండా గ్రామం ప్రశాంతంగా ఉండేది. ఎక్కడో పట్టణాలలో పట్టిన కోతులను ఇలా గ్రామాలపై వదలడంతో ఇప్పుడు వాటి సంఖ్య వందల్లో పెరిగిపోయిందని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. మండల కేంద్రంలో షాపులపై, ఇండ్లపై, వారు పెంచుకుంటున్న కూరగాయల చెట్లు, పండ్ల చెట్లపై దండుగా మూకుమ్మడిగా దాడి చేస్తూ నాశనం చేస్తున్నాయని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదేకాక ఇండ్లల్లో ఉన్న వస్తువులను ఎత్తుకెళు తున్నాయి. దీనితో ఇండ్లలో ఎప్పుడూ తలుపులు వేసుకునే పరిస్థితి వస్తున్నదని మహిళలు వాపోతున్నారు. మండల



పరిషత్ పాఠశాల ఆవరణలో గుంపులుగా ఉంటూ ఉదయం వాకింగ్ కు వెళ్లే వారిని తరుముతున్నాయి. పాఠశాలకు వెళ్లే విద్యార్థులు ఎప్పుడు అవి దాడి చేస్తాయోనని భయం వ్యక్తం చేస్తున్నారు. రోజురోజుకీ వాటి సంఖ్య విపరీతంగా పెరిగిపోతున్నా పట్టించుకునే వారు లేకపోవడంతో కోతుల బెడదను నివారించే వారే లేరా అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా గ్రామపంచాయతీ, సంబంధిత అధికారులు ఏదైనా పెద్ద ప్రమాదం జరగక ముందే స్పందించి కోతుల బెడదను నివారించాలని మహిళలు, వ్యాపారస్థులు, పాఠశాల చిన్నారులు, ప్రజలు వేడుకుంటున్నారు. కోతుల సమస్యపై గుండాల గ్రామపంచాయతీ సెక్రటరీ శ్యాంసుందర్ రెడ్డిని వివరణ కోరగా ప్రస్తుతం గ్రామపంచాయతీలో నిధులు లేనందున సమస్యను పరిష్కరించలేకపోతున్నామని, సరిపోను నిధులు ఉన్నట్లయితే ఫారెస్ట్ సిబ్బంది సహకారంతో కోతులను పట్టి అడవులలో వదిలేస్తామని వివరణ ఇచ్చారు.


# ఘనంగా మాణిక్ భవన్ పాఠశాల పూర్వ విద్యార్థుల స్వర్ణోత్సవాలు

## పాల్గొన్న అర్బన్ శాసనసభ్యులు సూర్యనారాయణ



**నిజామాబాద్ ప్రతినిధి, జులై 12 (నినాదం) :** మాణిక్ భవన్ పాఠశాల పదోవతరగతి (1972 - 73 ) పూర్వ విద్యార్థుల స్వర్ణోత్సవాలు మాణిక్ భవన్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా పూర్వ విద్యార్థిగా అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులు సుబ్బారావు, కృష్ణారావులను సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు గోల్డెన్ జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించి చిన్ననాటి మిత్రులను ఒక్కదగ్గరికి చేర్చిన ఆర్గనైజేషన్ కమిటీని ముందుగా అభినందించారు.గోల్డెన్ జూబ్లీలో మిత్రులందరి కలయిక చూసి తన బాల్యపు రోజులను గుర్తు చేసుకున్నారు. 50 సంవత్సరాల నాటి విద్యారంభం నుండి నేటివరకు వరకు సాగిన తమ స్నేహం ఒక విలువైన ఆస్తిగా భావిస్తున్నాట్లు తెలియజేసారు. తాము నేడు వివిధ రంగాలలో ఉన్నత స్థానాల్లో ఉన్నారంటే మాణిక్ భవన్ పాఠశాల అనే జ్ఞాన మందిరం, గురువులే కారణం అన్నారు. మాణిక్ భవన్ పాఠశాల %-% తన విజయపథానికి తొలి అడుగు అని అన్నారు. ప్రతి వ్యక్తి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే, బలమైన పునాది అవసరమని, అలాంటి పునాది తనకు మాణిక్ భవన్ పాఠశాల అని పేర్కొన్నారు.పాఠశాలలో నేర్చుకున్న విద్య, విలువలు, క్రమశిక్షణ %-% ఇవన్నీ తన జీవితాన్ని తీర్చిదిద్దిన మూలస్తంభాలుగా నిలిచాయన్నారు.నేడు తను ఒక విజయవంతమైన వ్యాపారవేత్తగా ఎదగగలగడం, అలాగే నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యుడిగా ప్రజల సేవలో ఉండగలగడం,తన గురువుల ఆశీర్వాదం, పాఠశాల ఇచ్చిన మార్గదర్శకత వల్లే సాధ్యమైందని తను గర్వంగా గా తెలియజేసారు. విద్య, వైద్య రంగాలలో సేవలందించడం, ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం, గోసేవ వంటి కార్యక్రమాల్లో పాల్గొనడం చేయాలన్నారు. ముఖ్యంగా తమ అనుభవంతో సమాజంలో చైతన్యాన్ని తీసుకురావాలని యువతను సరైన మార్గంలో నడిపిస్తున్న వారిని అన్ని రంగాలలో రాణించేల ప్రోత్సహించలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, గోపాల్ రెడ్డి, గౌతమ్,మోహన్ పాటోళ్ల, చిన్న రెడ్డి పాల్గొన్నారు.


# మున్సిపల్ కార్పొరేషన్ స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్ శ్యామ్‌కు సన్మానం



**నిజామాబాద్ ప్రతినిధి,జులై 12 (నినాదం) :** జాతీయ బీసీ యువజన సంక్షేమ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు గా ఎన్నికైన, బాధ్యతలు స్వీకరించిన శ్యామ్ ని జాతీయ బీసీ సంక్షేమ సంఘం నిజామాబాద్ జిల్లా కమిటీ ఘనంగా సన్మానించారు. అలాగే జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా ఇంఛార్జి పోతంకర్ లక్ష్మీనారాయణ జన్మదినాన్ని పురస్కరించుకుని, లక్ష్మీనారాయణ ని సైతం ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. వారితోపాటు ఫిజికల్ డైరెక్టర్ అసోసియేషన్ జిల్లా ఛైర్మన్ గా ఎన్నికైన, బీసీ జేఏసీ జిల్లా అధ్యక్షులు బొబ్బిలి నర్సయ్య ని సన్మానించి అభినందనలు తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మినిస్టీరియల్ స్టాఫ్ రాష్ట్ర అధ్యక్షుడుగా హెచ్. రేవంత్ ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా రేవంత్ ను బీసీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హెచ్ రేవంత్ , జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కెంపుల నాగరాజు, ప్రధాన కార్యదర్శి ఏనుగందుల మురళి, ఉపాధ్యక్షులు శివాజీ లక్ష్మణ్ రావు, మెతుకు శివ కుమార్, కార్యదర్శి సుభాష్ పద్మ, అధికార ప్రతినిధి ఆమండ్ ప్రవీణ్ కుమార్, నగర కార్యదర్శి హైమద్, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నవాతే ప్రతాప్, జిల్లా నాయకులు కరిపే రాజు, న్యాలం రమేష్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఇంచార్జిని కలిసిన వైరా ఆర్యవైశ్య నాయకులు

**వైరా, జూలై 12 (నినాదం):** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు ఏ సి సి కార్యదర్శి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చల్లా వంశీ చందర్ రెడ్డిని ఖమ్మం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో. వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్ సమక్షంలో శనివారం ఆర్యవైశ్య సంఘ ప్రముఖ నాయకులు కలిసి ఇన్చార్జి బాధ్యతలు తీసుకున్న చందా వంశీ చందర్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పట్టణ ఆర్యవైశ్య సంఘం నాయకులు కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఆర్యవైశ్య సంఘం నాయకులు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీకి అండదండగా ఉంటూ స్థానిక సంస్థల్లోనూ చురుగ్గా పాల్గొంటు పార్టీకి అండదండగా ఉన్నారని. గత అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపులో మా కమ్యూనిటీ పాత్ర కూడా ఎంతో ప్రాముఖ్యత చెందిందని. మెజార్టీ వర్గంగా ఉన్న మాకు వైరా పట్టణ పార్టీ అధ్యక్షులుగా ఆర్యవైశ్యులకు కేటాయించాలని వినతి పత్రంలో కోరారు. గతంలో కూడా పట్టణ పార్టీ అధ్యక్ష పదవిని ఆర్యవైశ్యులకు కేటాయించారని వైరా మండల



పరిధిలోమెజార్టీకమ్యూనిటీపర మైన మాకు పట్టణ పార్టీ అధ్యక్ష పదవికేటాయించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. వైరాలో ఆర్యవైశ్య కుటుంబానికి చెందిన అనేక మంది కార్యకర్తలు నిజాయితీ గా పార్టీలో ఉంటూ ఇప్పటికీ పార్టీ నియమ నిబంధనలు కనుగుణంగా నడుచుకుంటున్నారని. మా కమ్యూనిటీ పరంగా మెజారిటీ కుటుంబాలు కూడా కాంగ్రెస్ పార్టీ బాటలో నడుస్తున్నాయని ఈ సందర్భంగా వారికి విన్నవించారు. కావున జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ అయిన తమరు కాంగ్రెస్ పట్టణ పార్టీ అధ్యక్ష పదవిని మా కమ్యూనిటీకి కేటాయించేలా చూడాలని విన్నవించారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బాధ్యతలు తీసుకున్న వంశి చందర్ రెడ్డిని ఆర్యవైశ్య సంఘ నాయకులు ఘనంగా దుశ్శాలవతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మిట్టపల్లి నాగేశ్వరరావు (నాగి), కోదండ రామాలయం మాజీ చైర్మన్ మిట్టపల్లి శ్రీనివాసరావు, అనుమో లు భాస్కర్ రావు, రాష్ట్ర కల్వ సుజాత అభిమాన సంఘం నాయకులు గ్రంధి ప్రవీణ్ కుమార్, వైరా మండల కాంగ్రెస్ సేవదళ్ అధ్యక్షులు జీవివి రవికుమార్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తాటికొండ రాము, బండారు కృష్ణారావు, మైలవరపు శ్రీనివాసరావు, కొణతం రాజా, చిన్ని నరేష్ వంశీ చందర్ రెడ్డి కలిసి వినతి పత్రం అందించిన వారిలో ఉన్నారు.

# టిటిడిలో అన్యమతస్థులు ఉన్నమాట నిజమే

**వీరిపై విచారణ కొనసాగుతోందన్న ఆనం**
**నిరుద్యోగ అర్చకస్వాములకు 3వేల నిరుద్యోగ భృతి**
**టిటిడి ఇవోతో సమావేశమైన**
**మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి**



**తిరుమల,జులై 12(నినాదం):** టీటీడీలో అన్యమతస్తులు ఉండేది వాస్తవమని దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి స్పష్టం చేశారు. టీటీడీలో వెయ్యి మంది అన్యమతస్తులు ఉన్నారని కేంద్రమంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై విచారణ కొనసాగుతోందన్నారు. అయితే ఎవరున్నా వారిని తొలగిస్తామని అన్నారు. రాష్ట్రంలో అర్చక నిరుద్యోగులుగా ఉన్న అర్చక స్వాములకు భృతి ఇవ్వాలని మేనిఫెస్టోలో ఉందని దేవాదాయశాఖ మంత్రి అన్నారు. ఆ మేరకు రాష్ట్రంలో 590 మంది వేద పండితులు నిరుద్యోగులుగా ఉన్నారు.. వారికి 3 వేల రూపాయలు ఇవ్వాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. శ్రీవాణి ట్రస్టు ద్వారా రాష్ట్రంలోని పునర్నిర్మాణంలో ఉన్న ఆలయాలకు రూ.147 కోట్లు విడుదల కాకుండా నిలిచిపోయాయన్నారు. శ్రీవాణి ట్రస్టు ద్వారా మరో రూ.11 కోట్లు నిధులు మిగిలా ఆలయాలకు రావాల్సి ఉందని తెలిపారు. వీటన్నింటిపై చర్చించి నిర్ణయం తీసుకుంటామని బోర్డు, అధికారులు చెప్పారని మంత్రి వెల్లడించారు. తిరుమలలో టీటీడీ, దేవాదాయశాఖ సంయుక్త సమావేశం ముగిసింది. ఈ సందర్భంగా దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ.. టీటీడీ ఛైర్మన్, ఈవో, అదనపు ఈవో, దేవాదాయ శాఖ అధికారులతో కలిసి సమీక్ష చేశామన్నారు. గతంలో సీఎం చంద్రబాబు దగ్గర జరిగిన సమావేశంలో ఆలయాలకు సంబంధించిన కొన్ని సమస్యలు ముందుకు వచ్చాయని.. వాటిని చర్చించమని ముఖ్యమంత్రి ఆదేశించారని తెలిపారు. దేవాదాయ చట్టం ప్రకారం 9 శాతం కామన్ గుడ్ ఫండ్ టీటీడీ నుంచి తీసుకోవాల్సిన నిబంధనలు ఉన్నాయని చెప్పారు. గతంలో 5 శాతం ఉన్న దానిని 9 శాతానికి పెంచామని తెలిపారు. విజయవాడ దుర్గ గుడికి వెళ్లేందుకు మరో రోడ్డు మార్గం వేసేందుకు టీటీడీ సహకారం కావాలని కోరారు. టీటీడీ కాలేజీ, పాఠశాలల్లో ఉన్న 192 పోస్టులను ఒప్పంద లెక్చరర్లతో భర్తీ చేసేందుకు పరిశీలిస్తున్నట్లు- మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు. కాగా.. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు అధ్యక్షతన తొలి సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో టీటీడీ ఈవో, అదనపు ఈవో, దేవాదాయ శాఖ అధికారులు పాల్గొన్నారు. కామన్ గుడ్ ఫండ్ (సీజీఎఫ్) నిధుల విడుదల, శ్రీవాణి ట్రస్ట్ నిధులతో నిర్మిస్తున్న ఆలయాల వివరాలు, ఆలయాల పునరుద్ధరణ పరిరక్షణ, వాటి పురోగతి అంశాలపై విస్తృతంగా చర్చించారు.

# తిరుమల ఆలయ పవిత్రతను దెబ్బతీసే కుట్ర

**వేయిమంది అన్యమతస్థులు ఉన్నారనడం దారుణం**
**టిటిడిపై బండి సంజయ్ వ్యాఖ్యలు పూర్తిగా అబద్ధం**
**వైకాపా నేత, మాజీ టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి**



**తిరుపతి,జులై 12(నినాదం):** టీటీడీలో వెయ్యి మంది అన్యమత ఉద్యోగులు ఉన్నారంటూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను వైకాపా నేత, టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి తప్పుబట్టారు. వెయ్యిమంది అన్యమతస్థులు ఉన్నారని అనడం శుద్ధ అబద్ధమని అన్నారు. బండి సంజయ్ వ్యాఖ్యల వెనుక తిరుమల ఆలయ పవిత్రతను దెబ్బతీసే కుట్ర దాగి ఉందని అనుమానం వ్యక్తం చేశారు. టిటిడి లెక్కల ప్రకారమే 20 మంది ఉన్నారని తెలిపారు. శనివారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. టీటీడీలో ఉన్న వెయ్యి మంది అన్యమత ఉద్యోగస్తులను తొలగించాలని బండి సంజయ్ హెచ్చరించారని.. పూర్వ అధ్యక్షుడిగా బండి సంజయ్ వ్యాఖ్యలను తాను ఆక్షేపిస్తున్నట్లు తెలిపారు. బండి సంజయ్ కామెంట్స్ శ్రీవారి ఆలయంపై దాడిలా ఉందని మండిపడ్డారు. దర్శనానికి వచ్చి దర్శనం చేసుకుని పోకుండా.. ఇంత పెద్ద బండ టీటీడీపై వేయటం సబబుగా లేదన్నారు. టీటీడీలో 22 మంది అన్యమత ఉద్యోగులను గుర్తించామని ఆరు నెలల క్రితం టీటీడీ బోర్డు ప్రకటించిందని.. కానీ ఇప్పుడు బండి సంజయ్ మాత్రం వెయ్యి మందికి పైగా ఉన్నారని చెబుతున్నారని భూమన అన్నారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా ఉన్న బండి సంజయ్ తన వద్ద ఆధారాలు ఉంటే తెలపాలని భూమన సవాల్ చేశారు. దాదాపు 20 శాతం మంది అన్యమత ఉద్యోగులు టీటీడీలో ఉన్నట్లు బండి సంజయ్ వ్యాఖ్యల సారాంశమని చెప్పుకొచ్చారు. కూటమి ప్రభుత్వం బండి సంజయ్ వ్యాఖ్యలను సమర్థిస్తుందా అని ప్రశ్నించారు. బండి సంజయ్ హెచ్చరిక చేసి 24 గంటలు అయ్యిందని.. ఇప్పటి దాకా టీ-టీ-డీ ఛైర్మన్, ఈఓ, ప్రభుత్వం, డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ కానీ దీన్ని ఖండించలేదన్నారు. వీరంతా బండి సంజయ్‌కి లొంగిపోయారా? ఆయన చెప్పింది నిజమని సమర్థిస్తున్నారా అని నిలదీశారు. కేంద్ర మంత్రి ఆరోపణలపై వివరణ ఇవ్వాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికి ఉందన్నారు. పాలక మండలిని, టీటీడీ ఉద్యోగులను తీవ్రంగా అవమాన పరిచేలా బండి సంజయ్ వ్యాఖ్యలు ఉన్నాయని భూమన కరుణాకర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

## కూన అజయ్ మృతి బాధాకరం

**చింతపల్లి,జులై 12(నినాదం):** మండలంలోని గొల్లపల్లి గ్రామ పరిధిలోని సమైక్య నగర్ కాలనీకి చెందిన కూన అజయ్ మృతి బాధాకరమని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి అన్నారు. సమైక్య నగర్ లో విద్యుత్ ఘాతంతో మృతి చెందిన అజయ్ మృతదేహానికి పూల మాల వేసి నివాళు లర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ ఘాతంతో మృతి చెందిన అజయ్ కుటుంబాన్ని ప్రభుత్వం పరంగా ఆదుకోవాలని కోరారు. అజయ్ మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# హత్యకేసులో జనసేన నేత

**శ్రీకాళహస్తి ఇన్‌ఛార్జ్ వినుత సస్పెన్షన్**
**జనసేన నుంచి తొలగిసతూ ఉత్తర్వులు**



**శ్రీకాళహస్తి, జులై 12((నినాదం):** జనసేన శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ వినుతనుఆ పార్టీ అధిష్టానం బహిష్కరించింది. ఈ మేరకు మీడియాకు జనసేన అధిష్టానం శనివారం లేఖ విడుదల చేసింది. వినుత వ్యవహార శైలి జనసేన విధి విధానాలకి భిన్నంగా ఉండటంతో ఆమెని గత కొంతకాలంగా పార్టీ కార్యక్రమాలకి దూరంగా ఉంచినట్లు- జనసేన హై కమాండ్ తెలిపింది. ఆమెపై చెన్నైలో జరిగిన ఓ హత్య కేసు ఆరోపణలు పార్టీ దృష్టికి వచ్చాయని గుర్తుచేసింది. ఈ క్రమంలో వినుత కోటను పార్టీ నుంచి బహిష్కరించామని జనసేన హై కమాండ్ ప్రకటించింది. కోట వినుత డ్రైవర్ శ్రీనివాసులు అలియాస్ రాయుడు(24) చెన్నైలో దారుణ హత్యకి గురయ్యాడు. చెన్నై మిట్ రెడ్ హిల్స్ పరిసర ప్రాంతాల్లో రాయుడు మృతదేహం కనిపించడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందజేశారు. సంఘటన స్థలానికి చేరుకొని పోలీసులు పరిశీలించారు. వినుత డ్రైవర్ రాయుడు కుటుంబ సభ్యులకు పోలీసులు సమాచారం అందజేశారు. సంఘటనా స్థలానికి రాయుడు నానమ్మ వచ్చింది. ఆమెని పోలీసులు విచారణ చేశారు. మూడు నెలలుగా రాయుడుకు వినుత కుటుంబ సభ్యులతో విభేదాలు ఉన్నాయని తెలిపింది. రాయుడు మృతికి వినుత కుటుంబ సభ్యులే కారణమని అనుమానం వ్యక్తం చేశారు. రాయుడు నానమ్మ ఫిర్యాదు మేరకు వినుత, ఆమె భర్త కోట చంద్రబాబు, వినుత తండ్రి భాస్కర్‌లని చెన్నై పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ మేరకు పోలీసులు ఈ కేసుని ముమ్మరంగా దర్యాప్తు జరుపుతున్నారు. ఈ క్రమంలో జనసన ఆమెను పార్టీనుంచి సస్పెండ్ చేసింది.

# ప్రాథమిక నివేదికపై ఇప్పుడే నిర్ణయం తగదు

**మంత్రి రామ్మోహన్ నాయుడు**

**విశాఖపట్టణం,జులై12(నినాదం):** అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) ఇచ్చిన ప్రాథమిక నివేదికపై కేంద్ర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు స్పందించారు. విమాన ప్రమాదంపై అప్పుడే ఒక నిర్ణయానికి రావొద్దని విశాఖపట్నంలో మంత్రి మీడియాతో మాట్లాడుతూ అన్నారు. తుది నివేదిక వచ్చేవరకు వేచి చూడాలని సూచించారు. ప్రపంచంలోనే అత్యంత ప్రతిభ కలిగిన పైలట్లు-, సిబ్బంది మన దగ్గర ఉన్నారు. వారు పౌర విమానయానానికి వెన్నెముక వంటివారు. ఈ రంగానికి వారే ప్రధాన వనరులు. వారి సంక్షేమం, శ్రేయస్సు కోసం మా ప్రభుత్వం పనిచేస్తుంది. ఇలాంటి సమయంలో ఎలాంటి నిర్ధరణకు రాకుండా తుది నివేదిక కోసం వేచిచూద్దామని తెలిపారు. గత నెలలో జరిగిన అహ్మదాబాద్-లండన్ ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంపై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో నివేదిక ప్రాథమిక నివేదికను వెల్లడించింది. ఫ్యూయల్ కంట్రోల్ స్విచ్‌లు ఆఫ్ కావడంతో, ఇంజన్లకు ఇంధన సరఫరా నిలిచిపోయినట్లు తేలింది. అయితే, ఇలా ఎందుకు జరిగిందనే దానిపై మరింత లోతుగా దర్యాప్తు చేయాల్సి ఉంది. ఈ నివేదికపై పౌరవిమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు శనివారం స్పందించారు. దీనిపై మనం ఇప్పుడే ఏలాంటి నిర్ధారణకు రాకూడదని చెప్పారు. మనకు ప్రపంచంలోనే అత్యుత్తమ పైలట్లు-, సిబ్బంది ఉన్నారని తాను నమ్ముతున్నానని, దేశంలో పైలట్లు, సిబ్బంది చేస్తున్న అన్ని ప్రయత్నాలను అభినందిస్తున్నానని చెప్పారు. వారే పౌర విమానయానానికి వెన్నెముక అని చెప్పారు. కాబట్టి మనం ఇప్పుడే ఏ నిర్ణయానికి రాకుండా, తుది నివేదిక కోసం వేచి చూద్దామని విలేకరులతో అన్నారు.

# వైసిపి నేతల హింసారాజకీయ ప్రవృత్తి

**-పేర్నినాని వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం**
**-ఎమ్మెల్యే బోడె ప్రసాద్ విమర్శలు**



**అమరావతి,జులై 12(నినాదం):** ప్రజాస్వామ్యాన్ని అంతం చేసేందుకు వైసీపీ శ్రేణులు కుట్రలు చేస్తున్నారని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ విమర్శలు గుప్పించారు.'చీకట్లో కన్ను కొడితే.. తలలు నరికేయండి' అని కృష్ణా జిల్లా వైసీపీ అధ్యక్షులు పేర్ని నాని చేసిన వ్యాఖ్యలపై ఎమ్మెల్యే బోడె ప్రసాద్ తీవ్రంగా మండిపడ్డారు. చంద్రబాబు అభివృద్ధి, సంక్షేమం చేసి ప్రజల మన్ననలు పొందాలని పదేపదే చెప్తూ ఉంటారన్నారు. కానీ వైసీపీ వారు మాత్రం హత్యలు చేయండి.. తలలు నరకండని చెప్తున్నారంటే వారి పార్టీ ఆలోచనలు, నాయకుల మానసిక పరిస్థితి ఏ రకంగా ఉందో అర్థమవుతుందన్నారు. హింస, విధ్వంసం వైసీపీ పాలసీ అని పేర్నినాని వ్యాఖ్యల ద్వారా మరోసారి స్పష్టమైందని ఎమ్మెల్యే విమర్శించారు. శనివారం నాడు మీడియాతో మాట్లాడిన ఆయన.. ప్రజాప్రతినిధులు చేసే ప్రతీ పనిని ప్రజలు నిశితంగా గమనిస్తారన్నారు. తప్పు జరిగితే క్షమించను అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పదేపదే చెబుతున్నారని గుర్తు చేసిన ఎమ్మెల్యే.. వైసీపీ నేతలు మాత్రం విధ్వంసమే పరమావధిగా ప్రవర్తిస్తున్నారని దుయ్యబట్టారు. రెంటపాళ్లలో వైసీపీ కార్యకర్త రప్పా.. రప్పా.. అని ప్లకార్డు పట్టుకుంటే.. మీడియా సమక్షంలో దానిని సమర్థించారంటే జగన్ రెడ్డి మానసిక పరిస్థితి ఎలా ఉందో అర్థం అవుతోందని ఎద్దేవా చేశారు. ఒక పార్టీ అధ్యక్షుడిగా, మాజీ సీఎంగా ప్రజాప్రతినిధులకు ఇచ్చే స్ఫూర్తి ఇదేనా అని జగన్ రెడ్డిని ఎమ్మెల్యే ప్రశ్నించారు. రప్పా.. రప్పా.. నరికేస్తాం.. అనేది వైసీపీ తీసుకువచ్చిన రాజారెడ్డి రాజ్యాంగమని విరుచుకుపడ్డారు. కూటమి ప్రభుత్వంలో అంబేద్కర్ రాజ్యాంగం అమలవుతోందని స్పష్టం చేశారు. రేషన్ బియ్యం, అక్రమ మైనింగ్, భూ దందా, అవినీతి సొమ్ముతో పేర్ని నాని విర్రవీగి వ్యవహరిస్తున్నారని.. ఎన్నికల ఫలితాలను గుర్తు చేసుకోవాలని హితవుపలికారు. గత ప్రభుత్వ పాలనలో బీచ్ రోడ్డులో పూరి గుడిసెలకు నిప్పు పెట్టడం, ప్రజా రక్షణ కోసం పని చేసే పోలీస్ స్టేషన్‌పై దాడి చేయడం అనేది నిజమా..? కాదా..? అని ప్రశ్నించారు. 'రప్పా.. రప్పా అని టీ-వీల ముందు కాదు.. మచిలీపట్నంలో నువ్వు అక్రమించిన వెయ్యి గజాల తమ్మిన వారి సత్రం దగ్గర కానీ, నువ్వు కబ్జా చేసిన కోటా జయరాం పొలం వద్ద కానీ, రంగనాయక స్వామి గుడి దగ్గరకు కానీ వెళ్తే అక్కడి స్థానికులు నీ రప్పా.. రప్పా.. సంగతి చెప్తారు' అంటూ బోడె ప్రసాద్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

**దర్యాప్తు సక్రమంగా నిర్వహించి**


# నేరస్తులకు శిక్షలు పడేలా కృషి చేయాలి

**-జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఆదేశం**



**వనపర్తి ప్రతినిధి,జులై 12(నినాదం)** పోలీసులు దర్యాప్తు సక్రమంగా నిర్వహించి నేరస్తులకు శిక్షలు పడేవిధంగా కృషి చేయాలని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఆదేశించారు. శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని పోలీసు అధికారులతో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ పెండింగ్ కేసులపై సమీక్షా సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్, మిస్సింగ్ కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తును త్వరితగతిన పూర్తి చేసి బాధితులకు అండగా ఉండాలని, అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులు పరిమితలిమిట్లో ఉండాలని,ఫోక్సో, ఎస్సీ, ఎస్టీ, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి 60 రోజుల్లో కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలని సూచించారు. ప్రతి అధికారికి పూర్తి ఇన్వెస్టిగేషన్, స్టేషన్ మేనేజ్మెంట్ తెలిసి ఉండాలని, ప్రతిరోజు కేసులను ఆన్లైన్లో నమోదు చేయాలని కోరారు. కేసులను అన్ని కోణాలలో ఇన్వెస్టిగేషన్ చేసి కేసు ఫైనల్ చేయాలని సూచించారు. లాంగ్ పెండింగ్ కేసులు త్వరగా చేదించాలని తెలిపారు. లాంగ్ పెండింగ్ కేసుల ఛేదనకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలని సీఐ లకు సూచించారు. పోక్సో, అత్యాచార కేసులలో జిల్లా భరోసా సేవలను వినియోగించుకొని బాధితులకు మెడికో, లీగల్ సేవలను అందిస్తూ వీలైనంత త్వరగా ఇన్వెస్టిగేషన్ పూర్తి చేయాలని, దోషులను న్యాయస్థానం ముందు ప్రవేశపెట్టాలని అన్నారు. ఆన్లైన్ బెట్టింగ్స్, బెట్టింగ్ యాప్స్, ఆన్లైన్ మోసాలు, డ్రగ్ దుర్వినియోగం, ట్రాఫిక్ రూల్స్ పై జిల్లా ప్రజలలో విద్యాసంస్థలలో కమ్యూనిటీ పోలిసింగ్ ద్వారా అవగాహన కల్పిస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో డిసిఆర్బి ఎస్సై తిరుపతి రెడ్డి, ఐటి కోర్, డిసిఆర్బి, కమ్యూనికేషన్ పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# సిట్ విచారణకు విజయసాయి డుమ్మా



**అమరావతి,జులై12(నినాదం):** మద్యం కుంభకోణం కేసులో మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి శనివారం సిట్ విచారణకు హాజరుకాలేదు. అయితే తాను విచారణకు రాలేనని సిట్ అధికారులకు ముందే సమాచారం ఇచ్చారు. తనకు ముందుగా నిర్ణయించిన కార్యక్రమాలు ఉండటం వలన రాలేకపోతున్నట్లు- విజయసాయి సమాచారం పంపారు. తాను రేపో మాపో విచారణకు వచ్చే తేదీని తెలియజేస్తానని చెప్పారు. కాగా.. ఈ కేసుకు సంబంధించి ఇప్పటికే ఒకసారి సిట్ ముందు విజయసాయి విచారణకు హాజరయ్యారు. అయితే ఈరోజు సిట్ ముందుకు విజయసాయి రావాల్సి ఉండగా.. అంతుముందే సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ఆయన ఆసక్తికరమైన పోస్ట్ చేశారు. ఎవరైతే కర్మను చేస్తారో వారు అనుభవించక తప్పదు అనే విధంగా భగవద్గీతకు సంబంధించి ఓ శ్లోకాన్ని ఆయన పోస్టు చేశారు. కాగా.. ఈ కేసుకు సంబంధించి ఏప్రిల్ 18న విజయసాయిని తొలిసారి సిట్ అధికారులు ప్రశ్నించారు. గత విచారణలో కీలక సూత్రధారులు, పాత్రధారుల పేర్లను మాజీ ఎంపీ వెల్లడించారు. ఈ క్రమంలో ఈ కేసులో మొత్తం 11 మందిని సిట్ అధికారులు అరెస్ట్ చేశారు. వీరంతా ప్రస్తుతం జైలులో ఉన్నారు.


**HINDUJA HOUSING FINANCE**

## హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com

కార్పొరేట్ కార్యాలయము: 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015. తమిళనాడు, ఇండియా

### డిమాండ్ నోటీసు

మీరు, క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులు మీ స్థిరాస్తిని/లను హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్ వారికి తనఖా పెట్టడం ద్వారా గృహ రుణాలు/ఆస్తిపై రుణం (లు) పొందియున్నారు. ఆ రుణములు మీరు తిరిగి చెల్లించడములో విఫలమైనారు. మీ రుణం/లు నిరర్ధక ఆస్తులుగా వర్గీకరించబడ్డాయి. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద నోటీసులో తెలిపిన బకాయిలు తిరిగి చెల్లించమని కోరుతూ, ఆఖరిగా తెలిపిన చిరునామాలకు పంపిన నోటీసులు బట్వాడ కాకుండా తిరిగి వచ్చినవి. అందువల్ల ఈ విషయములు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3(1) తో చదవబడు చట్టములోని సెక్షన్ 13(2) ప్రకారం మరియు మీకు ప్రత్యామ్నాయ సేవ ద్వారా దీనితో ప్రచురించబడుతున్నాయి. సెక్షన్ 13(2) క్రింద పంపబడిన రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు, హామీదారులు, సెక్యూరిటీలు, బకాయిలు, డిమాండ్ నోటీసు మరియు దాని క్రింద క్లెయిమ్ చేయబడిన మొత్తం వివరాలు క్రింద ఇవ్వబడ్డాయి.

| క్ర. సం. | రుణగ్రహీత/సహ-రుణగ్రహీ/హామీదారుల పేరు/రుణ ఖాతా నెం. | ఎన్‌పిఏ తేది | డిమాండ్ నోటీసు తేది & బకాయి మొత్తం |
|---|---|---|---|
| 1 | 1. శ్రీ దినేష్ కుమార్ మెరుగు ...రుణగ్రహీత. 2. శ్రీమతి సుజాత మెరుగు ...సహ-రుణగ్రహీత. నివాసం: డోర్ నెం. 2/3, రామన్నపూడి, గుడివాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 521322. రుణ దరఖాస్తు నెం. AP/VWD/VJDA/A000000185 & రూ. 8,00,000/-. | 03-06-2025 | 23/06/2025 & 23/06/2025 నాటికి రూ. 7,57,646/- |
| | వడ్డీ సృష్టించబడిన సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరణ: కృష్ణా జిల్లా, గుడివాడ, రామన్నపూడి గ్రా॥ మరియు గ్రామ పంచాయతీ వద్ద అసెస్‌మెంట్ నెం. 164, ఆర్.ఎస్. నెం. 69/2లో 299.58 చ॥గ॥లు లేదా 250.44 చ॥మీ॥ల స్థలం విస్తీర్ణములోని ఆర్‌సిసి భవనము గ్రౌండ్ ఫ్లోర్ డోర్ నెం. 1-164 యావదాస్తి. అన్ని ఈజ్‌మెంట్ హక్కులతో పాటు సరిహద్దులు: తూర్పు: మతంగి విమళ మరియు మెరుగు సుజా ల యొక్క ఆస్తి -60.0 అడుగులు, దక్షిణం: అంగన్వాడి స్కూల్ యొక్క ఆస్తి -39.0 అడుగులు, పడమర: రోడ్డు - 68.2 అడుగులు, ఉత్తరం: మెరుగు అజంత బాబు యొక్క ఆస్తి - 43.9 అడుగులు. గమనిక: "ఈ నోటీసు ద్వారా, ఈ రుణ ఖాతా నంబరులో జారీ చేయబడిన మునుపటి నోటీసులన్నింటినీ ఇందుమూలంగా గుర్తుచేయబడుతున్నాయి" | | |
| 2 | 1. శ్రీ గిరిబాబు కొనకళ్ళ ...రుణగ్రహీత. 2. శ్రీమతి మాధవి కొనకళ్ళ ...సహ-రుణగ్రహీత. నివాసం: డోర్ నెం. 4-82, యుపి స్కూల్ దగ్గర, బంటుమిల్లి మం॥, ఆర్తమూరు, కృష్ణ, మచిలీపట్నం, ఆంధ్రప్రదేశ్ - 521369. రుణ దరఖాస్తు నెం. AP/VWD/VJDA/A000000307 & రూ. 9,80,000/-. | 03-06-2025 | 23/06/2025 & 22/06/2025 నాటికి రూ. 9,16,824/- |
| | వడ్డీ సృష్టించబడిన సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరణ: కృష్ణా జిల్లా, బంటుమిల్లి మం॥, ఆర్తమూరు గ్రా॥ మరియు గ్రామ పంచాయతీ వద్ద ఆర్.ఎస్.నెం. 427-3సిలో 169.4 చ॥గ॥లు లేదా 141.63 చ॥మీ॥ల స్థలం విస్తీర్ణములోని ఆర్‌సిసి దాబా డోర్ నెం. 2-150ఎ యావదాస్తి. అన్ని ఈజ్‌మెంట్ హక్కులతో పాటు సరిహద్దులు: తూర్పు: యార్లగడ్డ వర్ధన రావ్ ఇతరులకు అమ్మిన ఆస్తి, దక్షిణం: కొనకళ్ళ అర్జున రావ్ యొక్క ఆస్తి, పడమర: పంచాయతీ రోడ్డు, ఉత్తరం: వీరంకి భద్రాచలం యొక్క ఆస్తి. గమనిక: "ఈ నోటీసు ద్వారా, ఈ రుణ ఖాతా నంబరులో జారీ చేయబడిన మునుపటి నోటీసులన్నింటినీ ఇందుమూలంగా గుర్తుచేయబడుతున్నాయి" | | |
| 3 | 1. శ్రీ గోను చిరంజీవి ...రుణగ్రహీత. 2. శ్రీ శ్రీనివాస రావ్ గోను ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: 14-93, హెచ్/ఓ. పురుషోత్త పట్నం, గనపవరం, పల్నాడు, గనపవరం, అర్బన్, చిలకలూరిపేట, ఆంధ్రప్రదేశ్ -522619. ఇంకా ఇక్కడ కూడా నివాస: 1-4-19, ప్రభుత్వ వెటర్నటీ హాస్పిటల్ వెనుక వైపు, గనపవరం గ్రా॥, నాందెండ్ల మం॥, పల్నాడు జిల్లా, చిలకలూరిపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522619. రుణ దరఖాస్తు నెం. AP/VWD/VJDA/A000001143 & రూ. 8,00,000/-. | 03-06-2025 | 23/06/2025 & 22/06/2025 నాటికి రూ. 8,02,790/- |
| | వడ్డీ సృష్టించబడిన సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరణ: బాపట్ల జిల్లా, బాపట్ల రిజిస్ట్రేషన్ జిల్లా, మార్టూర్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, మార్టూర్ మం॥, రాజాపాలెం గ్రామ పంచాయతీ, రాజుపాలెం గ్రా॥లోని డి.నెం. 420 వద్ద 121.33 చ॥గ॥ల విస్తీర్ణములో నిర్మాణంలో ఉన్న డోర్ నెం. 3-39/ఎ, అసెస్‌మెంట్ నెం. 748 యావదాస్తి. సరిహద్దులు: ఆర్‌సిసి 940 చ॥అ॥లు, అసెస్‌మెంట్ 746. తూర్పు: సకమూరి రవి మరియు ఇతరులకు చెందిన ఆస్తి, దక్షిణం: జాస్తి శ్రీనివాస రావ్ కు చెందిన ఆస్తి, పడమర: గల్లి బజారు, ఉత్తరం: సర్కార్ రోడ్డు. గమనిక: "ఈ నోటీసు ద్వారా, ఈ రుణ ఖాతా నంబరులో జారీ చేయబడిన మునుపటి నోటీసులన్నింటినీ ఇందుమూలంగా గుర్తుచేయబడుతున్నాయి". | | |
| 4 | 1. శ్రీ కరీముల్ల షేక్ ...రుణగ్రహీత. 2. శ్రీమతి షహీరున్ షేక్ ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: డి.నెం. 1-55, రాజాపేట, అర్బన్, చిలకలూరిపేట, హెచ్/ఓ. పురుషోత్తమపట్నం, ఆంధ్రప్రదేశ్, ఇండియా - 522626. రుణ దరఖాస్తు నెం. AP/VWD/VJDA/A000000851 & రూ. 20,00,000/-. | 03-06-2025 | 23/06/2025 & 22/06/2025 నాటికి రూ. 19,88,465/- |
| | వడ్డీ సృష్టించబడిన సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరణ: పల్నాడు జిల్లా, చిలకలూరిపేట ఉప జిల్లా, చిలకలూరిపేట మున్సిపాలిటీ ఏరియా, పురుషోత్తమపట్నం గ్రా॥లో 121 చ॥గ॥ల విస్తీర్ణములోని ఆర్‌సిసి దాబా ఇల్లు 660 చ॥అ॥లు గల డి.నెం. 162/2 యావదాస్తి. సరిహద్దులు: డోర్ నెం. 2-271. తూర్పు: వదిత నాయక్ ఆస్తి - 333 అడుగులు, దక్షిణం: మున్సిపల్ బజార్ - 33 అడుగులు, పడమర: మున్సిపల్ బజార్ - 33 అడుగులు, ఉత్తరం: వడితె శ్రీనివాస్ నాయక్ ఆస్తి - 33 అడుగులు. గమనిక: "ఈ నోటీసు ద్వారా, ఈ రుణ ఖాతా నంబరులో జారీ చేయబడిన మునుపటి నోటీసులన్నింటినీ ఇందుమూలంగా గుర్తుచేయబడుతున్నాయి". | | |
| 5 | 1. శ్రీ నబి సాహెబ్ షేక్ ...రుణగ్రహీత. 2. శ్రీమతి జెన్న బి షేక్ ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: డి.నెం. 8-122, లేమల్లె గ్రా॥, కార్లపూడి, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 522016. రుణ దరఖాస్తు నెం. AP/VWD/IBPT/A000000155 & రూ. 19,00,000/-. | 03-06-2025 | 23/06/2025 & 22/06/2025 నాటికి రూ. 18,39,007/- |
| | వడ్డీ సృష్టించబడిన సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరణ: గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, అమరావతి ఉప జిల్లా, అమరావతి మండలం, కర్లపూడి శివరావు, లేమల్లె గ్రామపంచాయతీ ఏరియా, కర్లపూడి గ్రామములో 314.6 చ॥గ॥ల స్థలం విస్తీర్ణములోని ఆర్‌సిసి దాబా ఇంటి (800 చ॥అ॥లు) డి.నెం. 322 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ప్రభుత్వ రోడ్డు, దక్షిణం: గుంటుపల్లి నరేష్ స్థలం, పడమర: నంబూరు సత్యం స్థలం, ఉత్తరం: గుంటుపల్లి శివయ్య స్థలం. గమనిక: "ఈ నోటీసు ద్వారా, ఈ రుణ ఖాతా నంబరులో జారీ చేయబడిన మునుపటి నోటీసులన్నింటినీ ఇందుమూలంగా గుర్తుచేయబడుతున్నాయి". | | |
| 6 | 1. శ్రీ ప్రసన్న కుమార్ నేతి ...రుణగ్రహీత. 2. సంధ్యారాణి నేతి ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: డి.నెం. 5-97, మసీద్ దగ్గర, మంగళగిరి, ఆత్మకూరు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522503. రుణ దరఖాస్తు నెం. AP/VWD/IBPT/A000000039 & రూ. 32,00,000/-. | 03-06-2025 | 23/06/2025 & 22/06/2025 నాటికి రూ. 30,40,932/- |
| | వడ్డీ సృష్టించబడిన సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరణ: గుంటూరు జిల్లా, మంగళగిరి సబ్ జిల్లా, మంగళగిరి మం॥, ఆత్మకూరు గ్రా॥ వద్ద బ్లాక్ నెం. 5, 180.0 చ॥గ॥లు లేదా 151.2 చ॥మీ॥ల స్థలం విస్తీర్ణములోని ఆర్‌సిసి సరిహద్దు నెం. 210 లో ఎసిసి షీట్ ఇంటి డోర్ నెం. 5-97, అసెస్‌మెంట్ నెం. 892 యావదాస్తి. అన్ని ఈజ్‌మెంట్ హక్కులతో సరిహద్దులు: తూర్పు: షేక్ హుస్సేన్ బీ యొక్క ఆస్తి - 53.6 అడుగులు, దక్షిణం: కోటలపల్లి రామయ్య, కల్లిపార రామేశ్వర లింగం యొక్క ఉమ్మడి ప్యాసేజ్ -30.0 అడుగులు, పడమర: కొమ్మ సుందర రావ్ యొక్క ఆస్తి -54.6 అడుగులు, ఉత్తరం: 3.0 అడుగుల వెడల్పు జాయింట్ ప్యాసేజ్ -30.0 అడుగులు. గమనిక: "ఈ నోటీసు ద్వారా, ఈ రుణ ఖాతా నంబరులో జారీ చేయబడిన మునుపటి నోటీసులన్నింటినీ ఇందుమూలంగా గుర్తుచేయబడుతున్నాయి". | | |
| 7 | 1. శ్రీమతి శ్రీ నికిత శేషాద్రి ...రుణగ్రహీత. 2. శ్రీ అశోక్ ప్రభాకర్ మేస ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: డోర్ నెం. 1-31-40, ఎడ్లపల్లి వారి వీధి, తెనాలి, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 52220. రుణ దరఖాస్తు నెం. AP/VWD/VJDA/A000000703 & రూ. 35,00,000/-. | 03-06-2025 | 23/06/2025 & 22/06/2025 నాటికి రూ. 35,15,118/- |
| | వడ్డీ సృష్టించబడిన సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరణ: గుంటూరు జిల్లా, మంగళగిరి సబ్ జిల్లా, మంగళగిరి మం॥, ఆత్మకూరు గ్రామ పంచాయతీ ఏరియా, ఆత్మకూరు గ్రా॥, డోర్ నెం. 5-240/1 సమీపాన, 254 చ॥గ॥లు లేదా 212.36 చ॥మీ॥ల విస్తీర్ణములోని "లక్ష్మి నరసింహ అన్‌క్లేవ్" అపార్ట్‌మెంట్‌లో గల డి.నెం. 162/2సి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: లంకిరెడ్డి తులసమ్మ కు చెందిన ఆస్తి - 28 అడుగులు, దక్షిణం: లంకిరెడ్డి తులసమ్మ కు చెందిన ఆస్తి -80 అడుగులు, పడమర: 33 అడుగుల వెడల్పు రోడ్డు - 30.3 అడుగులు, ఉత్తరం: మానెం నాగ రాజు మరియు మార్నేని జోగయ్య లకు చెందిన ఆస్తి -77 అడుగులు. ఈ సరిహద్దుల్లో 254 చ॥గ॥లు లేదా 212.36 చ॥మీ॥ల స్థలంలో "లక్ష్మీ నరసింహ ఎన్‌క్లేవ్" అపార్ట్‌మెంట్ ఉంది. షెడ్యూల్ బి: 254 చ॥గ॥లలో 31.75 చ॥గ॥లు లేదా 26.54 చ॥మీ॥ల విస్తీర్ణంలో ఉన్న అవిభాజ్య మరియు పేర్కొనబడని స్థలంతో పాటు, "లక్ష్మీ నరసింహ ఎన్‌క్లేవ్" అపార్ట్‌మెంట్‌లోని 840 చ॥అ॥ల ప్లింత్ ఏరియా కలిగిన 210 చ॥అ॥ల కామన్ ఏరియాలు మరియు 100 చ॥అ॥ల కార్ పార్కింగ్ మరియు అన్ని ఉపకరణాలు కలిగిన రెండవ అంతస్తులోని ఫ్లాట్ నెం. 301 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: కామన్ కారిడార్, దక్షిణం: ఖాళీ ప్రదేశం, పడమర: ఖాళీ ప్రదేశం, ఉత్తరం: ఖాళీ ప్రదేశం. గమనిక: "ఈ నోటీసు ద్వారా, ఈ రుణ ఖాతా నంబరులో జారీ చేయబడిన మునుపటి నోటీసులన్నింటినీ ఇందుమూలంగా గుర్తుచేయబడుతున్నాయి". | | |
| 8 | 1. శ్రీ లక్ష్మా రెడ్డి కావూరు ...రుణగ్రహీత. 2. శ్రీమతి లక్ష్మి కావూరు ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: డోర్ నెం. 3-57, తుమ్మలపాలెం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522309. రుణ దరఖాస్తు నెం. AP/VWD/VJDA/A000000844 & రూ. 14,30,000/- . | 03-06-2025 | 17/06/2025 & 17/06/2025 నాటికి రూ. 14,13,601/- |
| | వడ్డీ సృష్టించబడిన సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరణ: బాపట్ల జిల్లా, చెరుకుపల్లి ఉప జిల్లా, చెరుకుపల్లి మండలం, ఆరెల్లి శివారు, తూర్పుపాలెం గ్రామ పంచాయతీ ఏరియా, మట్టివారిపాలెం ఏరియా, ఆరెపల్లి గ్రామం, 732.18 చ॥గ॥ల స్థలం విస్తీర్ణములోని ఆర్‌సిసి దాబా ఇంటితో పాటు, ప్లింత్ ఏరియా గ్రౌండ్ ఫ్లోర్ ఆర్‌సిసి 1000 చ॥అ॥లు మరియు ఎసిసి 250 చ॥అ॥లు గల డి.నెం. 486 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: పంచాయతీ బజార్, దక్షిణం: తూము శివ రామ కృష్ణ స్థలం, ఇల్లు, పడమర: విశ్వంధుని రంగారావు స్థలం, ఇల్లు, ఉత్తరం: మట్టి సుబ్బారావు స్థలం, ఇల్లు. | | |
| 9 | 1. శ్రీ షరీఫ్ షేక్ ...రుణగ్రహీత. 2. శ్రీమతి చాందిని షేక్ ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: డోర్ నెం. 12-796, మద్దినగర్, చిలకలూరిపేట, పురుషోత్తపట్నం, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 522616. రుణ దరఖాస్తు నెం. AP/VWD/VJDA/A000000840 & రూ. 15,00,000/-. | 03-06-2025 | 17/06/2025 & 17/06/2025 నాటికి రూ. 14,39,523/- |
| | వడ్డీ సృష్టించబడిన సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరణ: పల్నాడు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, చిలకలూరిపేట ఉప జిల్లా, చిలకలూరిపేట మునిసిపాలిటీ పరిధిలో, పసుమర్రు గ్రామం, డి.నం. 742/ఎ-సి, చిలకలూరిపేట మున్సిపాలిటీ, 76 చ॥గ॥ల స్థలం విస్తీర్ణములోని 675 చ॥అ॥ల ఆర్‌సిసి దాబా ఇంటి డోర్ నెం. 12-1413/ఎ యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: కల్లి రామా దేవి స్థలం - 45 అడుగులు, దక్షిణం: గుంజి శ్రీనివాసరావు స్థలం - 15 అడుగులు, పడమర: ప్రేమ సుబ్రహ్మణ్యం ఇల్లు - 46 అడుగులు, ఉత్తరం: 5-అడుగుల వెడల్పు బజార్ - 15 అడుగులు. | | |
| 10 | 1. శ్రీ విజయ్ బండ్ల ...రుణగ్రహీత, 2. శ్రీమతి భద్రమ్మ బండ్ల ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: 39-314 2 రమణ కాలనీ, నందిగామ, ఆంధ్రప్రదేశ్ - 521185. రుణ దరఖాస్తు నెం. AP/VWD/BENZ/A000000774 & రూ. 7,00,000/-. | 03-06-2025 | 17/06/2025 & 17/06/2025 నాటికి రూ. 7,12,358/- |
| | వడ్డీ సృష్టించబడిన సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరణ: ఎన్‌టిఆర్ జిల్లా, నానా, నందిగామ ఉప జిల్లా, నందిగామ మండలం, నందిగామ నగర్ ప్రాంతం, నందిగామ పట్టణంలో ఆర్ఎస్. నెం. 701/1ఎ లోని 96.8 చ॥గ॥ల స్థలం మరియు ఆర్‌సిసి దాబాతో పాటు ప్లింత్ ఏరియా 728 చ॥అ॥ల ఇంటి డోర్ నెం. 39-150/1బి యావదాస్తి.సరిహద్దులు: తూర్పు: సి.సి. రోడ్ దక్షిణం: సలికిటి యేసు ఆస్తి, పడమర: దారెల్లి చరణ్ రాజు ఆస్తి, ఉత్తరం: నూకేశ్వర రావు ఇల్లు. | | |
| 11 | 1. శ్రీమతి భవాని ధరనికోట ...రుణగ్రహీత, 2. శ్రీ శంకర్ ధరణికోట ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: డోర్ నెం. 1-113, కంటెపూడి గ్రా॥, బొడ్డురాయి బజార్, సత్తెనపల్లి మం॥, పల్నాడు, ఆంధ్రప్రదేశ్ - 522438. రుణ దరఖాస్తు నెం. AP/VWD/VJDA/A000000679 & రూ. 11,00,000/-. | 03-06-2025 | 23/06/2025 & 22/06/2025 నాటికి రూ. 10,43,305/- |
| | వడ్డీ సృష్టించబడిన సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరణ: పల్నాడు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, సత్తెనపల్లి ఉప జిల్లా, సత్తెనపల్లి మండలం, కంటెపూడి గ్రామ పంచాయితీ ఏరియా, కంటెపూడి గ్రామం డి.నెం. 35, 145.2 చ॥గ॥ల స్థలం విస్తీర్ణములోని ఆర్‌సిసి దాబా ఇంటి డోర్ నెం. 1-116, అసెస్‌మెంట్ నెం. 116 సరిహద్దులు: తూర్పు: వెదుళ్లపల్లి కోటేసు మరియు ఇతరులకు చెందిన స్థలం, దక్షిణం: మద్దా శ్రీనివాసరావు కు చెందిన ఆస్తి, పడమర: బజార్, ఉత్తరం: ధరణికోట నాగరాజు ఆస్తి యొక్క ఆస్తి. గమనిక: "ఈ నోటీసు ద్వారా, ఈ రుణ ఖాతా నంబరులో జారీ చేయబడిన మునుపటి నోటీసులన్నింటినీ ఇందుమూలంగా గుర్తుచేయబడుతున్నాయి". | | |
| 12 | 1. కుమారి దుర్గ చంచుల ...రుణగ్రహీత, 2. శ్రీ శ్రీనివాస రావ్ చంచుల ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: డోర్ నెం. 2-169, యేపురు, యేపురు, యేపురు, బాపులపాడు, కృష్ణా, ఆంధ్రప్రదేశ్ - 521105. రుణ దరఖాస్తు నెం. AP/VWD/GDVD/A000000092 & రూ. 8,50,000/- . | 03-06-2025 | 23/06/2025 & 22/06/2025 నాటికి రూ. 8,47,818/- |
| | వడ్డీ సృష్టించబడిన సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరణ: పశ్చిమ గోదావరి జిల్లా, వట్లూరు ఉప జిల్లా, పెదపాడు మండలం, ఏపూరు గ్రామ పంచాయతీ ఏరియా, ఏపూరు గ్రామంలో ఆర్.ఎస్. నెం. 151, 148.5 చ॥గ॥ల స్థలం విస్తీర్ణములో ఆర్‌సిసి దాబా ఇంటి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: పసివేదల రామారావు స్థలం - 27.4 అడుగులు, దక్షిణం: చుంచుల శ్రీనివాసరావు స్థలం - 48.0 అడుగులు, పడమర: పంచాయతీ రోడ్డు - 28.7 అడుగులు, ఉత్తరం: కపగని రాజు ఇల్లు - 49.0 అడుగులు. గమనిక: "ఈ నోటీసు ద్వారా, ఈ రుణ ఖాతా నంబరులో జారీ చేయబడిన మునుపటి నోటీసులన్నింటినీ ఇందుమూలంగా గుర్తుచేయబడుతున్నాయి". | | |
| 13 | 1. శ్రీ ఉమా సత్య హనుమాన్ గణేష్ కుమార్ మరీన ...రుణగ్రహీత, 2. శ్రీ మోహన్ మరీన, 3. శ్రీ దుర్గా ప్రసాద్ మరీన ...1వ సహ-రుణగ్రహీత, 4. శ్రీమతి జ్యోతి మరీన ...2వ సహ-రుణగ్రహీత, ....సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: ఇం.నెం. 6బి-14-20, ఏలూరు, దక్షినపు వీధి, ఏలూరు మున్సిపాలిటీ, జాలపరమేశ్వర కాలనీ, ఏలూరు జిల్లా, అర్బన్, ఏలూరు, ఆంధ్రప్రదేశ్ - 534001. రుణ దరఖాస్తు నెం. AP/VWD/ELRU/A000000457 & రూ. 12,45,000/-. | 03-06-2025 | 23/06/2025 & 22/06/2025 నాటికి రూ. 12,17,999/- |
| | వడ్డీ సృష్టించబడిన సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరణ: పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు ఎస్ఆర్ఓ, ఏలూరు సిటీ, సౌత్ స్ట్రీట్, వార్డు బి, టిఎస్ నెం. 1480 వద్ద 66-65 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 16లో నిర్మాణములో ఉన్న డోర్ నెం. 6బి-14-20 (11781), అసెస్‌మెంట్ నెం. 1075031103 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నెం. 15 ఆస్తి, దక్షిణం: రోడ్డు, పడమర: మరీన వరలక్ష్మి యొక్క ఆస్తి, ఉత్తరం: ప్లాట్ నెం. 13 ఆస్తి. గమనిక: "ఈ నోటీసు ద్వారా, ఈ రుణ ఖాతా నంబరులో జారీ చేయబడిన మునుపటి నోటీసులన్నింటినీ ఇందుమూలంగా గుర్తుచేయబడుతున్నాయి". | | |
| 14 | 1. శ్రీ శ్రీనివాస రావ్ పుట్టి ...రుణగ్రహీత, 2. శ్రీమతి వెంకట శివ కుమార్ పుట్టి ....సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: ఇం.నెం. 2-95-1, లక్ష్మీపురం గ్రా॥, లక్ష్మీపురం, పెదవేగి మం॥, ఎంపియుపి స్కూల్ దగ్గర, ఏలూరు జిల్లా, రూరల్, పెదవేగి, ఆంధ్రప్రదేశ్ - 534450. రుణ దరఖాస్తు నెం. AP/VWD/ELRU/A000000291 & రూ. 17,40,000. | 03-06-2025 | 23/06/2025 & 18/06/2025 నాటికి రూ. 17,58,235/- |
| | వడ్డీ సృష్టించబడిన సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరణ: పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు ఉప జిల్లా, పెదవేగి మండలం, లక్ష్మీపురం గ్రామపంచాయతీ, పెదవేగి రెవెన్యూ గ్రామం, ఆర్.ఎస్. నెం. 708/8, 290 చ॥గ॥ల విస్తీర్ణంలో తొలగించబడిన ఇంటి డోర్ నెం. 1-192, అసెస్‌మెంట్ నెం. 192, యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: గుడ్ల రంగారావు మరియు గుడ్ల ఆంజనేయులు యొక్క భవనము స్థలం, దక్షిణం: పంచాయితీ రోడ్డు, పడమర: జిల్లా పరిషత్ రోడ్డు, ఉత్తరం: మార్గని వెంకటేశ్వరరావు యొక్క భవన స్థలం, గమనిక: "ఈ నోటీసు ద్వారా, ఈ రుణ ఖాతా నంబరులో జారీ చేయబడిన మునుపటి నోటీసులన్నింటినీ ఇందుమూలంగా గుర్తుచేయబడుతున్నాయి". | | |

పైన పేర్కొన్న రుణగ్రహీత/లు సెక్షన్ 13(2) క్రింద నోటీసు జారీ చేసిన తేదీ నుండి 60 రోజుల వ్యవధిలోపు బకాయిలను చెల్లించాలని సూచించబడింది. విఫలమైన యెడల సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద పైన పేర్కొన్న తేదీ నుండి నోటీసు జారీ చేసిన 60 రోజుల గడువు ముగిసిన తరువాత తదుపరి చర్యలు తీసుకోబడతాయి.

తేది: 13.07.2025, ప్రదేశం: ఆంధ్రప్రదేశ్, సం/- అధీకృత అధికారి, హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్.


## పెట్రోల్ బంకు వ్యతిరేక నిరసనకు జనసేన పార్టీ మద్దతు

**దమ్మపేట, జులై 12(నినాదం):** మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణంలో గత 13 రోజులుగా జరుగుతున్న రిలే నిరాహార దీక్షకు శనివారం జనసేన పార్టీ మండల అధ్యక్షులు షేక్ రహీం పిలుపు మేరకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు నిరాహార దీక్షలో పాల్గొని మద్దతు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ బస్టాండ్ ప్రాంగణంలో పెట్రోల్ బంకు నిర్మాణం ప్రభుత్వం అధికారకంగా నిలిపివేయాలని అలాగే బస్టాండ్ కు పూర్వ వైభవం తీసుకురావాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ క్రమంలో పెట్రోల్ బంకు నిర్మాణం పూర్తిగా నిలిపే వరకు తమ మద్దతు ఉంటుందని తెలిపారు.



# ఉచిత పథకాలు ఎవడబ్బ సొమ్ము !




ఎడిటోరియల్

అప్పులు చేసి అభివృద్ధి చేస్తున్నామన్న పాలకుల ధోరణి కారణంగా ..ఏటేటా రాష్ట్రాల్లో అప్పుల మూట పెరుగుతోంది. ఉచిత పథకాలే అభివృద్ధి అన్నచందంగా పాలన సాగుతోంది. అభివృద్ధి పక్కకుపోయింది. కేవలం పందేరాలు కొనసాగుతున్నాయి. విద్య,వైద్యరంగాలను విస్మరించారు. మంచినీటి సరఫరా సరిగా జరగడం లేదు. రోడ్ల విస్తరణ కానరావడం లేదు. దోమల నిర్మూలన అటకెక్కింది. పారిశుద్ధ్యం పడకేసింది.

గ్రామాల్లో ఆర్థిక కార్యకాలాపాలు సాగడం లేదు. ఈ క్రమంలో కొత్తకొత్త పథకాలతో ప్రజలకు దోచిపెడుతూ దానకర్ణుడిలా గొప్పలు చేసామని తెలుగు వల్లభులు చాటుకుంటున్నారు. చేతికి ఎముక లేదన్నట్లుగా పథకాలతో ఖజానాను ఊడ్చేస్తున్నారు. ఇదంతా అభివృద్ధిగా చూపుతూ..దేశమంతా ఇదే పాటించాలన్న డిమాండ్‌ను పెడుతున్నారు. ఉచిత విద్యుత్, కిలో రూపాయికే సన్న బియ్యం, ఉచిత బస్సు, ఇంటింటికీ పెన్షన్లు వంటి పథకాల జోరు కొనసాగుతోంది. వీటికి తోడు కులాల కుంపట్లు రగిలిస్తున్నారు. ఇవన్నీ అమలు చేయడానికి అప్పులు చేయడం, వడ్డీలకు మళ్లీ అప్పులు చేయడం, వివిద రకాల్లో పన్నులు వడ్డించడం అలవాటయ్యింది. ఆదాయం పెంచే శాఖలపై అదేపనిగా సమీక్షలు చేయడం చేస్తున్నారు. నిజానికి రైతులకు ఎంత ఉచిత విద్యుత్ అవసరమో లెక్కలేదు. ఎవరికి ఎంత పొలం ఉంది..వారికి ఎంత విద్యుత్ అసవరం.. వారు ఏ పంటలు పండిస్తున్నారో లెక్కలు తీయడం లేదు. ఉచిత విద్యుత్ పొందుతున్న వారిలో ఎందరు పంటలు పండిస్తున్నారు.. ఏ పంటలు పండిస్తున్నారు..అన్న లెక్కలు కూడా లేవు. కొందరు ఇతరత్రా పనులకు ఉచిత విద్యుత్‌ను ఉపయోగిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. నిజానికి ఉచిత విద్యుత్‌ను కూడా లెక్కగట్టి ఇవ్వాలి. ఏ పంట పండిస్తారో చూడాలి. ప్రజలు పన్నుల రూపంలో కట్టిన డబ్బులతో విద్యుత్ కొని ఇస్తున్నప్పుడు దానికి లెక్కా పత్రం ఉండాలి. ప్రజలను ఆదుకోవడం వేరు..ఓటు బ్యాంక్ రాజకీయాల కోసం పథకాలను అమలు చేయడం ద్వారా తమను తాము గప్ప పాలకులుగా భావిస్తున్నారు. ఇప్పుడు ఖర్చు పెడుతున్న ప్రతిపైసా వీరి జేబులోంచి తీయడం లేదు. కనీసం ఒక్క రూపాయి కూడా ఇందులో కలపడంలేదు. రైతుభరోసా కావచ్చు...రుణమాఫీ కావచ్చు...ఇతర పథకాలు కావచ్చు..దుబారాను అరికట్టాలి. దూరదృష్టి లేకుండా పథకాల పేరుతో దుబారా చేస్తే నష్టపోయేది రాష్ట్రప్రజలే అని గుర్తించాలి. రూపాయికే కిలో బియ్యం అన్నది అర్థం లేని పథకంగా ఇప్పటికే గుర్తించాల్సింది. అయినా దానిని సమీక్షించడం లేదు. ఇలాంటి పథకాలు గుదిబండగా మారుతున్నాయి. ఓ రకంగా చెప్పాలంటే దళారీలకు దందాలు చేసే పథకంగా మారింది. ఇలాంటి పథకాల వల్ల ఆర్థిక దుర్భర పరిస్థితులు ఎదుర్కోవాల్సి వచ్చే ప్రమాదం రాకుండా చూసుకోవాలి. ముఖ్యంగా ఉభయ తెలుగు రాష్ట్ర వల్లభులు దీనిపై పాఠాలు నేర్చుకోవాలి. జీతాలకు ఇవ్వలేక, అభివృద్ధి పనులు చేపట్టలేక, ఉన్నది ఉచితంగా దోచిపెడుతూ తామేదో ఘనకార్యం చేస్తున్నామనుకుంటున్న కాంగ్రెస్, కూటమి పాలకులు కళ్లు తెరవాలి. పథకాల కోసం కొత్తగా డబ్బుల వేట మొదలు పెట్టడం, అప్పులు చేయడం సరైనపని కాదని గుర్తించాలి. ఉన్న అప్పులను తీర్చడమెలా అన్నది పక్కన పెట్టి కొత్త అప్పులు చేయడమెలా అన్నదానిపైనా పాలకులు దృష్టి పెట్టడం దారుణం కాక మరోటి కాదు. పాలన అంటే పంచిపెట్టడం కాదని గుర్తించాలి. నగదు బదిలీలతో ప్రజలను మచ్చిక చేసుకుని ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తూ అధికారాన్ని గుప్పిట్లో ఉంచుకుని చేస్తున్న యత్నాలు విరమించుకోవాలి. ఉచిత పథకాలపై నెత్తీనోరు మొత్తుకుంటున్నా ఇద్దరు సిఎంలు వాటిని ఆపాలని ప్రయత్నించడం లేదు సరికదా అదేదో మహత్కార్యం చేసినట్లుగా ప్రకటనలు చేస్తున్నారు. ఇంకా ఆలస్యం చేయకుండా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఉచిత పథకాలపై కత్తెర వేయాలి. డబ్బుల పంపిణీని ఆపాలి. మరీ ముఖ్యంగా దుబారా పథకాలపై సమీక్షించాలి. ఇబ్బడి ముబ్బడిగా పోటీపడి కొనసాగిస్తున్న ఉచిత పథకాలను రద్దు చేయాలి. రైతుబంధు, రైతుల రుణ మాఫీలు, ఉచిత్ గొర్రెల పథకం, దళితబంధు వంటి పథకాల కారణంగా తెలంగాన అప్పుల్లో కూరుకుపోయింది. వీటిగురించి గొప్పలు చెప్పడం మానుకోవాలి. పథకాలు ఎంతమంచివైనా అర్హులకు సాయం అందించడంలో తప్పు లేదు. కానీ దుబారా పథకాలను కొనసాగిస్తే ప్రజలు ఊరికే వచ్చిన వాటిని తింటారు. తరవాత తిట్టడానికి కూడా వెనకాడరు. విపక్షాలు కూడా ఈ పథకాలపై చర్చించి దుబారాను అరికట్టాలని కోరాలి. లేకుంటే వారు కూడా ఇందుకు బాధ్యతులు కాగలరు. రూపాయికి కిలో సన్న బియ్యం, ఉచిత విద్యుత్, రైతుభరోసా, ఉచిత బస్సు వంటి పథకాలు ఇలా ఒక్కోటి చెప్పుకుంటూ పోతే..ఒక్కో పథకంలో ఎంతమంది పేదలు, అందులో అర్హులు ఉన్నారో లెక్క గట్టాలి. ప్రచారార్భాటాలు కాకుండా ప్రజలు తమంతగా తాము బాగుపడ్డామని చెప్పగలిగినప్పుడే సుపరి పాలన అందించిన వారం అవుతాం. 78 ఏళ్ల స్వాతంత్ర్యం తరవాత కూడా ఇంకా పేదలు అంటూ పాలన చేయడం సరికాదు. ప్రజల కష్టాలను కొంతయినా తగ్గించగలిగే నిర్ణయాలు మాత్రమే కావాలి. ప్రజలకు నేరుగా డబ్బులు పందేరం అన్నది వారిని సోమరులను తయారు చేసే ప్రయత్నం మాత్రమే కాగలదు. బంగారు పళ్లెంలో అన్నం పెట్టాలని ఎవరూ కోరుకోవడం లేదు. అన్నం తినగలిగేలా, గౌరవంగా బతికేలా వారి జీవితాలకు అడ్డం పడకుండా నిర్ణయాలు తీసకుంటే అదే మేలు. అప్పుడే ప్రజలు స్వాగతిస్తారు. ఎసి గదుల్లో కూర్చుని నిర్ణయాలు చేయడం..అవి ప్రజలకు చేరుతున్నాయో లేదో గమనించకపోవడం కాదు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే విధంగా చేసేందుకు అవసరమైన కఠిన నిర్ణయాలు తీసుకుంటే మంచిది. అంతేగానీ కులాలు,మతాలు పేరుతో విభజించి పథకాలు అమలు చేయడం సరికాదు.



## సెకన్ పాటు ఆగిన
# ఇంధన స్విచ్‌లు
## ప్రమాదం వెనక ఎలాంటి కుట్రకోణం లేదు
### పక్షి ఢీకొన్న ఆనవాళ్లు అసలే లేవు
### ఎయిరిండియా ప్రమాదంపై 15పేజీల ప్రాథమిక నివేదిక

**న్యూఢిల్లీ,(నినాదం):**
**అహ్మదాబాద్‌లో ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం పై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో ప్రాథమిక నివేదిక విడుదల చేసింది. మొత్తం 15 పేజీలతో ప్రాథమిక నివేదికలో కీలక విషయాలు వెల్లడించింది. విమానం టేకాఫ్ అయ్యాక ఇంధన కంట్రోలర్ స్విచ్‌లు సెకన్ పాటు ఆగిపోయినట్లు వెల్లడించింది. ఈ ప్రమాదం వెనుక ఎలాంటి కుట్ర కోణం లేదని తెలిపింది. పక్షి ఢీకొన్న ఆనవాళ్లు కూడా కన్పించలేదని నివేదికలో తెలిపింది.**

'విమానం ప్రయాణించిన మార్గానికి సమీపంలో పక్షులు ఎగరలేదు. పక్షి ఢీ కొన్న ఆనవాళ్లు కూడా గుర్తించలేదు. వాతావరణ సంబంధిత సమస్యలు కూడా లేవు. ఆకాశం కూడా క్లియర్‌గా ఉంది. విజిబిలిటీ బాగుంది. గాలి స్వల్పంగా వీస్తోందని తెలిపింది. అంతేకాదు, ప్రమాదం వెనుక ఎలాంటి కుట్ర కోణం లేదని తెలిపింది. విమానంపై దాడి జరిగినట్లు- చెప్పేందుకు ఎలాంటి ఆధారాలూ కనిపించలేదని వివరించింది. జూన్ 12న మధ్యాహ్నం 1:30 గంటల సమయంలో గుజరాత్‌లోని అహ్మదాబాద్ నుంచి లండన్ బయల్దేరిన ఎయిర్ ఇండియా బోయింగ్ డ్రీమ్‌లైనర్ 787-8 విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కూలిపోయిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో 270 మంది మరణించారు. దుర్ఘటన జరిగి శనివారానికి సరిగ్గా నెల రోజులైంది. దీంతో ఇవాళ తెల్లవారుజామున ఈ ప్రమాద ఘటనపై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో ప్రాథమిక నివేదిక విడుదల చేసింది. మొత్తం 15 పేజీలతో ప్రాథమిక నివేదికలో కీలక విషయాలు వెల్లడించింది. పైలట్ ఎందుకు స్విచ్ ఆఫ్ చేసినట్లు- మరో పైలట్‌ను ప్రశ్నించాడని, తాను స్విచ్ ఆఫ్ చేయలేదని మరో పైలట్ సమాధానం ఇచ్చాడని నివేదికలో పేర్కొంది. కాక్‌పిట్‌లో ఇవే పైలట్ల ఆఖరి మాటలని తెలిపింది. తర్వాత పైలట్లు తర్వాత మరొకటి ఆగినట్లు నివేదికలో తెలిపింది. ప్రమాదానికి ముందు విమానం కేవలం 32 సెకన్ల పాటు గాల్లో ఉన్నట్లు- వెల్లడించింది. రన్‌వేకు కేవలం 0.9 నాటికల్ మైళ్ల దూరంలోని ఓ హాస్టల్ భవంతిపై విమానం కూలిపోయిందని నివేదిక వివరించింది. ఇంజిన్లు శక్తిని కోల్పోయిన తర్వాత ర్యామ్ ఎయిర్ టర్బైన్‌ను యాక్టివేట్ చేసినట్లు గుర్తించారు. ఇది యాక్టివేట్ అయినట్లు సీసీటీవీ దృశ్యాల్లో కన్పించిందని ఏఏఐబీ తమ నివేదికలో వెల్లడించింది. ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్ స్పందించినప్పటికీ ఎలాంటి స్పందన రాలేదన్న ఏఏఐబీ, ఈలోపే విమానం



మేడేకాల్ ఇచ్చారని, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్ స్పందించినప్పటికీ ఎలాంటి స్పందన రాలేదని వెల్లడించింది. ఈలోపే విమానం కూలిపోయిందని పేర్కొంది. విమానం టేకాఫ్ అయ్యాక సెకన్ల వ్యవధిలో ఇంధన కంట్రోల్ స్విచ్‌లు ఆగిపోయినట్లు వెల్లడించింది. ఆ స్విచ్ ఎందుకు ఆఫ్ చేశావని ఒక పైలట్.. మరో పైలట్‌ను ప్రశ్నించాడని రిపోర్ట్‌లో పేర్కొంది. తాను స్విచ్ ఆఫ్ చేయలేదని మరో పైలట్ సమాధానం ఇచ్చినట్లు తెలిపింది. కాక్‌పిట్‌లో ఇవే పైలట్ల ఆఖరి మాటలని ఏఏఐబీ తెలిపింది. ఈ రెండు స్విచ్‌లు ఒక సెకను తేడాతో ఒకదాని కూలిపోయిందని వివరణ ఇచ్చింది. ప్రమాదానికి సంబంధించిన ఫొటోలు, వీడియోల పరిశీలన పూర్తి చేసినట్లు చెప్పింది. విమానానికి సంబంధించి రెండు ఇంజిన్లను వెలికితీసినట్లు, తదుపరి పరీక్షలకు కాంపోనెంట్స్‌ను గుర్తించామని పేర్కొంది. ఇంజిన్లను భద్రపరిచినట్లు తెలిపింది. ప్రమాదానికి ముందు ఇంధనం, బరువు సైతం పరిమితుల్లోనే ఉన్నాయని, విమానంలో ప్రమాదకరమైన వస్తువులు ఏమీ లేవని తన నివేదికలో స్పష్టం చేసింది. విమానంలో ఇంధనం కూడా స్వచ్ఛంగానే ఉందని, కలుషితమైన ఆనవాళ్లు లేవని తెలిపింది.

# ప్లాస్టిక్ వద్దు.. పేపర్ బ్యాగే ముద్దు
### జూలై12న పేపర్ బ్యాగ్ దినోత్సవం

**న్యూఢిల్లీ,(నినాదం):** భూమిలో త్వరగా కరిగిపోయే పేపర్ బ్యాగ్‌ల పేరు మీద ఓ దినోత్సవాన్ని జరిపే పరిస్థితులు ఈ రోజుల్లో ఉన్నాయి. కారణం కాలుష్యం. ఇందుకు సంబంధించి కొన్ని కఠిన వాస్తవాలు తెలుసుకోవాలి. ప్రతి సంవత్సరం జులై 12న ప్రపంచ దేశాలన్నీ పేపర్ బ్యాగ్ దినోత్సవాన్ని జరుపు తున్నాయి. తెల్లారితే చాలు... మనం ఏ షాపుకి వెళ్లినా... కూరగాయల కోసం, టిఫిన్ల కోసం వెళ్లినా ..ప్లాస్టిక్ లేదా పాలిథిన్ కవర్లలోనే ఐటెమ్స్ ఇస్తుంటారు. వాడి పారేశాక... అవి భూమిలో కరగవు. కొన్ని వేలు, లక్షల సంవత్సరాలు కరగకుండా అలాగే ఉంటాయి. ఫలితంగా సముద్రాలు, నదులు, డ్రైనేజీల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు పెరిగిపోతున్నాయి. చివరకు సముద్రాల్లో చేపల కంటే ప్లాస్టిక్ కవర్లే ఎక్కువనే రోజులు వచ్చేలా ఉన్నాయి. ఈ పాలిథిన్ కవర్ల బదులు మనమే పేపర్ బ్యాగులు వాడితే బాగుంటుందనే ప్రచారం మొదలైంది. వీటి వల్ల పర్యావరణానికి కాలుష్యం పెద్దగా ఉండదు. పైగా... ఇవి భూమిలో త్వరగా కరిగిపోతాయి. ప్రతి సంవత్సరం ఈ రోజున స్కూళ్లు, కాలేజీలు, యూనివర్శిటీల్లో పేపర్ బ్యాగుల వాడకం పై అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తారు. అలాగే పాలిథిన్ కవర్ల వల్ల కలిగే నష్టాలను వివరిస్తారు. అలాగే కేంద్ర, రాష్ట్రాల ప్రభుత్వాలు కూడా ప్రజలను పేపర్ బ్యాగులు వాడమని ప్రోత్సహిస్తాయి. ఇందుకోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తాయి.అమెరికాకి చెందిన ఫ్రాన్సిస్ వోల్లే మొదటిసారి పేపర్ బ్యాగ్ యంత్రాన్ని తయారుచేశారు. ఓ రకమైన కలపతో ఈ బ్యాగులను తయారుచేస్తారు. 1871లో మార్గరెట్ నైట్... మరో



యంత్రం చేశారు. అది ఫ్లాట్ బాటమ్ పేపర్ బ్యాగ్స్ తయారుచేసింది. ఆమెను గ్రాసరీ బ్యాగ్ మాతృమూర్తిగా పిలుస్తారు. ఇలా కాలక్రమంలో రకరకాల యంత్రాలు వచ్చి... మంచి పేపర్ బ్యాగులు తయారవుతున్నాయి. పేపర్ బ్యాగులు పర్యావరణానికి హాని చెయ్యవు. వీటిని వాడటం చాలా ఈజీ. వీటిలో ప్యాకింగ్ తేలిగ్గానే ఉంటుంది. ఇవి చూసేందుకు చాలా అందంగా ఉంటాయి. ఇవి భూమిలో విష వ్యర్థాలను వదలవు. వీటిని వాడేశాక... న్యూస్ పేపర్లు, మేగజైన్లు, పుస్తకాలుగా రీసైక్లింగ్ చెయ్యవచ్చు.గతేడాది 2022 నాటికి యూజ్ అండ్ త్రో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించాలంటూ 2017లో ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కానీ ఆచరణలో అది అమలు కావడం లేదు. మన దగ్గర మార్కెట్‌లోకి వస్తున్న ప్లాస్టిక్‌లో 80 శాతం తిరిగి సముద్రంలోకి చేరుతుంది. ప్లాస్టిక్ నియంత్రణ, డిస్పోజల్‌కు సరైన పద్దతులు అమలు చేయకపోవడం వల్ల ఈ సమస్య తలెత్తుతోంది.

## ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ
### కేంద్ర ఎన్నికల కమిషన్ పరిశీలన

**న్యూఢిల్లీ,(నినాదం):** ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణపై కేంద్ర ఎన్నికల కమిషన్ కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు- తెలుస్తోంది. త్వరలోనే దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ చేపట్టనున్నట్లు- కేంద్ర ఎన్నికల కమిషన్ అధికారులు తెలిపారు. ఆగస్టులో ఓటర్ల జాబితా సవరణని ప్రారంభించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం సన్నాహాలు చేస్తోంది. బీహార్ ఎన్నికల నేపథ్యంలో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణపై ఇప్పటికే పెద్ద ఎత్తున విమర్శలు, ఆరోపణలు వస్తున్నాయి. ప్రత్యేక సవరణకు గ్రీన్‌సిగ్నల్ ఇస్తూనే ఈసీకి సుప్రీంకోర్టు కొన్ని సూచనలు చేసింది. బీహార్ తర్వాత అసెంబ్లీ ఎన్నికలు జరిగే పశ్చిమబెంగాల్, తమిళనాడు తదితర రాష్ట్రాల్లోనూ ఇదే పక్రియను చేపట్టనుందని ప్రచారం జరుగుతోంది. ఎన్నికలు జరిగే రాష్ట్రాల్రే కాకుండా దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణకు సిద్ధమవుతున్నట్లు- కేంద్ర ఎన్నికల కమిషన్ అధికారులు వెల్లడించారు. ఇందుకు సంబంధించి ఆయా రాష్ట్రాల ఎన్నికల సంఘం అధికారులకు ఇప్పటికే సమాచారం ఇచ్చినట్లు- ఈసీ అధికారులు తెలిపారు. పూర్తిస్థాయి షెడ్యూల్‌ని త్వరలోనే కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించే అవకాశాలు ఉన్నాయి.

# గుత్తి కథలు అభ్యుదయ కథా సాహిత్యానికి మూల స్తంభాలు
### గుత్తి రామకృష్ణ జయంతి

తెలుగు సాహిత్య చరిత్రలో, ముఖ్యంగా రాయలసీమ ప్రాంతంలో సామాజిక స్పందనను కేంద్రంగా చేసుకొని రచనా ధోరణిని అలవరచుకున్న అరుదైన రచయితల్లో గుత్తి రామకృష్ణ ప్రముఖులు. ఆయన ఒక కథకుడి గానే కాకుండా, పాత్రికేయుడు, ఉద్యమ కారుడిగా ప్రజల జీవితాల్లో మమేకమైన వ్యక్తి. కమ్యూనిస్టు ఆలోచనలకు ఆకర్షితుడై, రాయలసీమ ప్రాంతంలోని అణగారిన వర్గాల సంక్షేమాన్ని రచనల ద్వారా నిగూఢంగా ప్రతిబింబించిన ఆయన్ను అభ్యుదయ కథకుల కాంతివంతమైన ప్రదీప్తిగా పరిగణించ వచ్చు.

గుత్తి రామకృష్ణ 1915, జూలై 13న అనంతపురం పాత వూరు లో గుత్తి వెంకటప్ప, నారాయణమ్మ దంపతులకు జన్మించారు. ఆయన బాల్యం, విద్యాభ్యాసంపై విస్తృత సమాచారం లభించక పోయినా, ఆయన రచనలు, ఉద్యమాలలో పాల్గొనడం ద్వారా సమాజంపై ఆయనకు ఉన్న అవగాహన, బాధ్యత స్పష్టమవుతుంది. కమ్యూనిస్టు సిద్ధాంతాల పట్ల ఆసక్తి, రాయలసీమలో పార్టీని స్థాపించడంలో పాల్గొనడం %-% ఇవన్నీ ఆయనలో ఉన్న సామాజిక స్పృహకు నిదర్శనం.

ఆయన పాత్రికేయుడిగా చేసిన సేవలు, ఆ కాలంలో విలక్షణంగా నిలిచాయి. పత్రికా రచన ద్వారా ప్రజలలో చైతన్యం సృష్టించాలన్న తపన ఆయనకు ఉన్నది. ఆయన వ్రాసిన వ్యాసాలు సామాజిక అసమానతలపై ధీటుగా వ్యాఖ్యానించేవి. అన్యాయాలను విమర్శించడంలో, ప్రజల పక్షాన నిలవడంలో ఆయన నిబద్ధత స్పష్టంగా కనిపించేది. స్వాతంత్ర్యానికి పూర్వమే బ్రిటీష్ హయాంలోనే స్వతంత్ర భారత్, ఆకాశవాణి పత్రికలకు జిల్లా సమస్యల గురించి వ్యాసాలు, వార్తలు వ్రాస్తూ ప్రజా సమస్యలను ప్రతిబింబింప జేసేవాడు. ప్రజాశక్తి, విశాలాంధ్ర, దక్కన్ క్రానికల్, ఆంధ్రభూమి, ఆంధ్రజ్యోతి, ఈనాడు, జనశక్తి, ఉజ్జ్వల, జనత మొదలైన పత్రికలకు తొలి విలేఖరిగా దాదాపు 70 సంవత్సరాలు పత్రికా విలేఖరిగా పనిచేశారు. భారత బంజార సంఘం ప్రోత్సాహంతో బంజారా పత్రికను అనంతపురం నుండి రెండేళ్లపాటు సంపాదకుడిగా ఉండి నడిపారు. జనప్రభ దినపత్రికకు కూడా సంపాదకుడిగా పనిచేశారు.స్వరాజ్య దీపిక, రాయలసీమ జాగృతి వంటి ముఖ్య తెలుగు పత్రికల్లో కూడా ఆయన రచనలు ప్రాచుర్యం పొందినవి.



కథకుడిగా గుత్తి రామకృష్ణ చేసిన కృషి తెలుగు సాహిత్యానికి ఒక కొత్త దిశను చూపింది. ముఖ్యంగా రాయలసీమ గ్రామీణ జీవితం, ప్రజల కష్టనష్టాలు, వలసలు, ఆకలి తెగులు వంటి అంశాలు ఆయన కథల్లో ప్రధానంగా దృశ్యమాన మవుతాయి. ఆయన కథల్లో రాయలసీమ మాండలిక భాష, సామాజిక పరిస్థితుల చిత్తశుద్ధి ప్రతిబింబించేవి. హాస్యాన్ని ఆధారంగా చేసుకుని వ్యంగ్యాన్ని బలంగా ఉపయోగించి, తీవ్రమైన విషయాలపై పాఠకుల దృష్టిని సారించ గలిగారు. గుత్తి రామకృష్ణ తెలుగు సాహిత్యంలో, ముఖ్యంగా రాయలసీమలో, అభ్యుదయ భావజాల కథలకు దారితీసిన మార్గదర్శి రచయిత. ఆయన రాసిన కథలు, వ్యాసాలు అప్పటిదాకా కథలో కనిపించని శ్రమజీవుల జీవితాలను, సామాజిక అసమానతలను, వ్యవస్థ పట్ల తిరుగుబాటు ధోరణిని తీసుకు వచ్చాయి. ఇది ఆయన తరాన్ని దాటి, తరువాతి తరపు రచయితలపై స్థిరమైన ప్రభావాన్ని చూపింది.

గుత్తి కథలు రాయలసీమను ఒక కథా సాహిత్య పీఠంగా తీర్చిదిద్దాయి. అనంతపురం, కర్నూలు, చిత్తూరు జిల్లాల్లో రచనా అభిరుచితో ఉన్న యువతలో సామాజిక చైతన్యం కలిగించాయి. ముఖ్యంగా గ్రామీణ జీవితం, శ్రమజీవుల సమస్యలు, కులవ్యవస్థపై విమర్శత్మక దృష్టితో కథ రాయాల్సిన అవసరాన్ని గుత్తి కథలే నేర్పాయి.

ఆయన రాసిన కథా సంపుటుల్లో "వలస బాట", "సీతమ్మ వీధిలో", "చీకటి రేఖ" ప్రత్యేక ప్రాధాన్యం గలవిగా నిలిచాయి. "వలస బాట"లో వలస కూలీల బాధలను మానవీయ కోణంలో ఆవిష్కరించారు. "సీతమ్మ వీధిలో" సామాజిక అసమానతలపై ధీటుగా వ్రాసిన కథలు పొందు పరిచారు. "చీకటి రేఖ" వంటి రచనల్లో రాజకీయ అవగాహన, శాసన సభల పై విమర్శాత్మక దృష్టి కనిపిస్తుంది.

ఆయన కథల్లో మానవతా భావన, సామాజిక చైతన్యం, నైతిక విలువలపై నమ్మకం ప్రధానంగా ప్రతిఫలించాయి. అవి నాటకీయ సంభాషణలు కాని, అలంకారాలు కాని కాకుండా %-% జీవితం పట్ల ఆయనకున్న అవగాహన, ప్రజల పట్ల ఉన్న ప్రేమ ప్రతిబింబించేవిగా ఉన్నాయి.

వ్యాసకర్తగా ఆయన్ని విశ్లేషించినప్పుడు, ఆయన రచనల్లో భాష సరళంగా ఉంటూ కూడా భావంలో తీవ్రత కలిగి ఉంటుంది. ఆయన వ్యాసాల శైలి విమర్శాత్మకంగా ఉండేను గానీ, వ్యక్తిగత దూషణలకు దూరంగా, సామాజిక న్యాయంపై నిలబడేలా సాగుతుంది. వ్యంగ్యం ఆయన రచనా శైలిలో ప్రధాన సాధనం. ఆనాటి పాలకవర్గాలపై ప్రశ్నలు విసురుతూ, ప్రజల పక్షాన నిలిచే ధైర్యాన్ని ఆయన రచనలు కలిగి ఉండేవి.

గుత్తి కథలు సాహిత్యవేత్తలకే కాక, సామాజిక శాస్త్రవేత్తలకు, చరిత్రకారులకు విలువైన పాఠ్య సామగ్రిగా నిలుస్తాయి. శిల్ప పరంగా కాకపోయినా, వాటిలోని జీవం, వాస్తవికత, అభ్యుదయ దృక్పథం వాటిని మేటి కథలుగా నిలబెట్టాయి. కమ్యూనిస్టు భావజాలాన్ని కథా వస్తువుగా మలచిన తొలి తరం కథకుల్లో ఆయన ప్రాముఖ్యం ప్రత్యేకమైనది.

2009, మే 12వ తేదీన ఆయన మృతి చెందినా, ఆయన రచనలు కాలపరిమితిని దాటి సమకాలీనతను పొందినవిగా ఉన్నాయి. ఆయన సాహిత్యం, పాత్రికేయ సేవలు, ఉద్యమాల పట్ల చూపిన నిబద్ధత భావితరాలకు ప్రేరణగా నిలుస్తాయి. కథను ఉద్యమంగా మలిచిన రచయితగా గుత్తి రామకృష్ణ పేరు తెలుగు సాహిత్య చరిత్రలో పదిలంగా నిలిచి పోతుంది.

**రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్..**
**9440595494**

# భూదానోద్యమ ఆద్యుడు రామచంద్రారెడ్డి
### వెదిరె రామచంద్రారెడ్డి జయం

**భూమి కోసం జరిగిన భూ పోరాటాలు ప్రపంచ చరిత్రలో ఎన్నో ఉన్నాయి. పోరాటమే లేకుండా, రక్తపు బొట్టు చిందకుండా 58 లక్షల ఎకరాల భూమి పేద ప్రజలకు అంద జేయడం ఒక మహా అద్భుతం. 1951 సంవత్సరంలో గాంధీజీ ప్రియశిష్యుడైన ఆచార్య వినోబాభావే నేతృత్వంలో భూదాన్ ఉద్యమం మహా యజ్ఞంగా సాగింది. పోచంపల్లి భూదాన్ ఉద్యమానికి భూ పంపిణీకి స్ఫూర్తినిచ్చింది తెలంగాణకు చెందిన సామాజిక కార్యకర్త వెదిరె రామచంద్రా రెడ్డి.**

1951, ఏప్రిల్ 18న పోచంపల్లి నుంచే ఆచార్య వినోబాభావే భూదాన్ ఉద్యమం ప్రారంభిం చారు. ఆయన చేపట్టిన పాదయాత్ర దేశంలో ఓ కొత్త శకానికి నాంది పలికింది. పోచంపల్లి వేదికగా నిలిచింది. వినోబాభావే పిలుపుతో ఈ గ్రామానికి చెందిన వెదిరె రామచంద్రారెడ్డి హరిజనులకు తనకున్న వంద ఎకరాల భూమిని పంచేశారు.

14 ఏళ్ల పాటు దాదాపు 70వేల కిలోమీటర్లు కాలినడకన తిరిగి లక్షల ఎకరాల భూమిని సేకరించి రైతులకు పంచిన వినోబా భావే అడగగానే తొట్ట తొలి భూ దాతగా 100 ఎకరాల భూమిని పోచంపల్లికి చెందిన వెదిరె రామచంద్రారెడ్డి



పేదలకు దానంగా ఇవ్వడం చరిత్రలో మరిచి పోలేని జ్ఞాపకం. వెదిరె రామచంద్రారెడ్డి (1905, జూలై 13 - 1986, డిసెంబరు 9) 1905, జూలై 13న నరసారెడ్డి - లక్ష్మి నరసమ్మ దంపతులకు తెలంగాణ రాష్ట్రం, యాదాద్రి భువనగిరి జిల్లా, పోచంపల్లిలో జన్మించాడు. 1935 - 1938 మధ్య కాలంలో పూణేలోని ఫెర్గూసన్ లా కాలేజీలో తన లా/బారిస్టర్ శిక్షణ పూర్తి చేశాడు.

కొన్ని సంవత్సరాలు న్యాయవాద వృత్తిని చేపట్టి, తరువాత రాజీనామా చేసి, సంఘ సంస్కరణలో క్రియా శీలక పాత్ర పోషించాడు.

రామచంద్రారెడ్డి చెల్లెలు సీతాదేవిని తెలంగాణ సాయుధ పోరాట యోధుడు రావి నారాయణరెడ్డి, వివాహం చేసుకున్నాడు. మహాత్మా గాంధీ మార్గదర్శకత్వంలో ఆచార్య వినోభా భావే 1951 ఏప్రిల్ 18 న పోచంపల్లి గ్రామానికి వచ్చి, అక్కడ భూదాన ఉద్యమాన్ని ప్రారంభించాడు. వినోభా భావే తొలి ప్రయత్నంగా రామచంద్రారెడ్డిని కలిసి భూమిని దానం చేయమని అభ్యర్థించగా, ఆయన వెంటనే స్పందించి తన తండ్రి




నరసారెడ్డి జ్ఞాపకార్థం వందెకరాల భూమిని దానంగా ఇవ్వడానికి అంగీకరించాడు. ఈ గొప్ప త్యాగం భూదాన ఉద్యమానికి స్ఫూర్తిని ఇచ్చింది. పోచంపల్లి గ్రామాన్ని భూదాన పోచంపల్లిగా నామాంకితను చేసింది. భూదాన ఉద్యమంలో మొట్టమొదటగా తన భూమిని దానం చేసినందుకు భూదాన్ అనే బిరుదును అందు కున్నాడు. అలా భూమిని దానంగా ఇచ్చి 'భూదాన్' రామచంద్రారెడ్డిగా చరిత్ర పుటల్లో వారు నిలిచిపోయాడు.

రామచంద్రారెడ్డి 1986, డిసెంబరు 9న మరణించాడు. 2022 జూలై 17న రామ చంద్రారెడ్డి పేరు, ఫోటోతో పోస్టల్ కవర్ విడుదల చేయడం, రామచంద్రారెడ్డి జీవిత కథతో సినిమా తెరకెక్కిం చేందుకు రామచంద్రారెడ్డి మనవడు అరవింద్ రెడ్డి సమర్పణలో అల్లు అర్జున్ మామ కంచెర్ల చంద్రశేఖర్ రెడ్డి నిర్మాతగా, దర్శకుడు నీలకంఠ దర్శకత్వంలో చిత్రాన్ని రూపొందించడం, ఆయన జీవిత చరిత్ర ఆధారంగా బయోపిక్ తీయడం నిజంగా ఆ భూ దాతకు లభించిన నిజమైన గౌరవం.

**-రామ కిష్టయ్య సంగన భట్ల...**
**9440595494**

# బ్లాక్ రైస్‌లో అనేక పోషకాలు

ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అధిక శాతం మందికి బియ్యం ప్రధాన ఆహారంగా ఉంది. మన దేశంలో ఉత్తరాది కన్నా దక్షిణాది వారు బియ్యాన్ని ఎక్కువగా తింటుంటారు. అయితే ఆరోగ్యంగా ఉండాలంటే బ్రౌన్ రైస్‌ను తినాలని చెబుతుంటారు. ఇది మాత్రమే కాదు, రైస్‌లోనూ ఇంకా చాలా వెరైటీలు మనకు అందుబాటులో ఉన్నాయి. వాటిల్లో బ్లాక్ రైస్ కూడా ఒకటి. ఇది ముదురు ఊదా రంగులో ఉంటుంది. కనుకనే నలుపు రంగులో ఉన్నట్లు మనకు దర్శనమిస్తుంది. అయితే ఈ రైస్‌లో ఎన్నో పోషక విలువలు ఉంటాయి. బ్లాక్ రైస్‌ను చైనీయులు ఎక్కువగా తింటారు.



దీన్ని తింటే అనేక పోషకాలు లభిస్తాయి. అలాగే పలు వ్యాధుల నుంచి బయట పడవచ్చు. బ్లాక్ రైస్‌ను తరచూ ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక లాభాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

### పోషకాలు అధికం..

100 గ్రాముల ఉడకబెట్టిన బ్లాక్ రైస్‌ను తింటే మనకు సుమారుగా 170 క్యాలరీల శక్తి లభిస్తుంది. ఈ రైస్‌లో సంక్లిష్టమైన పిండి పదార్థాలు ఉంటాయి. అలాగే ఫైబర్ సమృద్ధిగా లభిస్తుంది. ప్రోటీన్లు, కొవ్వు తక్కువగా, విటమిన్ ఇ, బి విటమిన్లు, ఐరన్, జింక్, మెగ్నిషియం, ఫాస్ఫరస్, మాంగనీస్, కాపర్, క్రోమియం, సెలీనియం అధికంగా ఉంటాయి. బ్లాక్ రైస్‌లో ఆంథో సయనిన్స్, ఫ్లేవనాయిడ్స్, కెరోటినాయిడ్స్, పాలిఫినాల్స్, ఫెరులిక్ యాసిడ్ అధికంగా ఉంటాయి. ఇవన్నీ యాంటీ ఆక్సిడెంట్ల జాబితాకు చెందుతాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో ఫ్రీ ర్యాడికల్స్ వల్ల జరిగే నష్టం నివారించబడుతుంది. బ్లాక్ రైస్‌లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు కణాలకు జరిగే నష్టాన్ని నివారిస్తాయి. దీని వల్ల అంతర్గతంగా ఉండే వాపులు తగ్గుతాయి. ఫలితంగా గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు.

### గుండె ఆరోగ్యానికి..

బ్లాక్ రైస్‌ను ఆహారంలో భాగం చేసుకుంటే యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా లభిస్తాయి కనుక శరీరంలో చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్) తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్) పెరుగుతుంది. రక్తనాళాల్లో ఉండే కొవ్వు కరిగిపోతుంది. దీని వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా అడ్డుకోవచ్చు. తరచూ బ్లాక్ రైస్‌ను తింటుంటే గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. కొలెస్ట్రాల్ స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. బ్లాక్ రైస్‌లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది మలబద్ధకాన్ని నివారిస్తుంది. ప్రీబయోటిక్ ఆహారంగా పనిచేస్తుంది కనుక జీర్ణ వ్యవస్థలో ఉండే మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. గ్యాస్, అసిడిటీ, కడుపు ఉబ్బరం వంటి జీర్ణ సమస్యలను తగ్గిస్తుంది.

### డయాబెటిస్ ఉంటే..

బ్లాక్ రైస్ చాలా తక్కువ గ్లైసీమిక్ ఇండెక్స్ (జీఐ) విలువను కలిగి ఉంటుంది. అందువల్ల ఈ రైస్‌ను తింటే షుగర్ లెవల్స్ త్వరగా పెరగవు. పైగా ఇందులో ఉండే ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు షుగర్ లెవల్స్‌ను తగ్గిస్తాయి. దీంతో డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. అందువల్ల షుగర్ ఉన్నవారు సైతం బ్లాక్ రైస్‌ను ఎలాంటి భయం లేకుండా తినవచ్చు. ఈ రైస్‌ను ఆహారంలో భాగం చేసుకుంటే చాలా తక్కువ తిన్నా కూడా కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో జంక్ ఫుడ్ జోలికి వెళ్లకుండా ఉంటారు. దీని వల్ల బరువు తగ్గడం తేలికవుతుంది. బ్లాక్ రైస్‌లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, ఫైబర్ మెటబాలిజంను పెంచుతాయి. దీంతో క్యాలరీలు ఖర్చవుతాయి. కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. ఇలా బ్లాక్ రైస్‌ను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

అవని

# ఆలుగడ్డల జ్యూస్‌ను అంత తేలిగ్గా తీసుకోకండి..



**ఎన్నో అద్భుతమైన లాభాలు ఉంటాయి..!**

ఆలుగడ్డలు అంటే చాలా మందికి ఇష్టమే. వీటితో రకరకాల వంటకాలను చేసి తింటుంటారు. కూరగా, వేపుడు, చిప్స్, బిర్యానీ వంటి వాటిల్లో ఆలుగడ్డలను ఎక్కువగా ఉపయోగిస్తారు. అయితే వీటితో జ్యూస్‌ను తయారు చేసి తాగితే ఎన్నో లాభాలు ఉంటాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఆలుగడ్డల జ్యూస్‌ను తాగితే పోషకాలు లభించడంతోపాటు పలు వ్యాధులను నయం చేసుకోవచ్చని వారు అంటున్నారు. 100 ఎంఎల్ ఆలుగడ్డల జ్యూస్‌ను సేవిస్తే అనేక పోషకాలను పొందవచ్చు.



ఇందులో విటమిన్ సి అధికంగా ఉంటుంది. అలాగే విటమిన్లు బి9, బి6, పొటాషియం, ఐరన్, క్యాల్షియం, జింక్, ఫాస్ఫరస్, మాంగనీస్, కాపర్, పాలిఫినాల్స్, ఫ్లేవనాయిడ్స్ అధికంగా ఉంటాయి. ఇవన్నీ మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. రోగాలు రాకుండా రక్షిస్తాయి.

**వాపులు, నొప్పులకు..**

ఆలుగడ్డల జ్యూస్‌ను సేవించడం వల్ల సహజసిద్ధమైన అంటాసిడ్ మాదిరిగా పనిచేస్తుంది. జీర్ణాశయంలో అధికంగా ఉత్పత్తి అయ్యే యాసిడ్ల పరిమాణం తగ్గుతుంది. దీంతో అసిడిటీ తగ్గుతుంది. జీర్ణాశయం, పేగుల గోడలు సురక్షితంగా ఉంటాయి. అల్సర్లు రాకుండా అడ్డుకోవచ్చు. ఆలుగడ్డల జ్యూస్ ప్రీ బయోటిక్ ఆహారంగా పనిచేస్తుంది. ఈ జ్యూస్‌ను సేవిస్తుంటే జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఆలుగడ్డల్లో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. వీటిల్లో యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఎక్కువే. ముఖ్యంగా ఫినోలిక్ సమ్మేళనాలు, కెరోటినాయిడ్స్ ఉంటాయి. ఇవి శరీరంలోని వాపులను తగ్గించేందుకు సహాయం చేస్తాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్, రుమాటిజం, కీళ్ల నొప్పులు ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. నొప్పులు, వాపుల నుంచి ఉపశమనం పొందవచ్చు.


**రోగ నిరోధక వ్యవస్థకు..**

ఆలుగడ్డల జ్యూస్‌లో విటమిన్ సి సమృద్ధిగా ఉంటుంది. ఇది శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. రోగ నిరోధక వ్యవస్థను బలోపేతం చేస్తుంది. ఈ జ్యూస్‌లో అధికంగా ఉండే జింక్ రోగ నిరోధక శక్తిని పెంచేందుకు సహాయం చేస్తుంది. అందువల్ల ఆలుగడ్డల జ్యూస్‌ను సేవిస్తుంటే ఇన్ఫెక్షన్లు తగ్గుతాయి. రోగాల నుంచి త్వరగా కోలుకుంటారు. ఆలుగడ్డలు సహజంగానే ఆల్కలైన్ స్వభావాన్ని కలిగి ఉంటాయి. అందువల్ల లివర్ పనితీరును మెరుగు పరుస్తాయి. లివర్‌లో ఉన్న వ్యర్థాలు బయటకు పోయేలా చేస్తాయి. దీంతో లివర్ ఆరోగ్యంగా ఉంటుంది. ముఖ్యంగా ఫ్యాటీ లివర్ ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. లివర్‌లో ఉండే కొవ్వు కరిగి ఆరోగ్యంగా ఉంటారు.

**హైబీపీ తగ్గేందుకు..**

ఆలుగడ్డల జ్యూస్‌లో పొటాషియం సైతం అధికంగానే ఉంటుంది. ఇది రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. బీపీ తగ్గేలా చేస్తుంది. హైబీపీ ఉన్నవారికి ఈ జ్యూస్ ఎంతో మేలు చేస్తుంది. రోజూ తాగితే బీపీని అదుపులో ఉంచుకోవచ్చు. దీంతో గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది. గుండె పోటు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. ఆలుగడ్డల జ్యూస్‌ను నేరుగా ముఖానికి రాసుకోవచ్చు. దీంతో ముఖం కాంతివంతంగా మారి యవ్వనంగా కనిపిస్తుంది. ముఖంపై ఉండే మొటిమలు, మచ్చలు పోతాయి. ఆలుగడ్డల జ్యూస్‌ను జుట్టుకు రాసుకుంటే శిరోజాలు ఒత్తుగా దృఢంగా పెరుగుతాయి. జుట్టు రాలడం తగ్గిపోతుంది. చుండ్రు నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇలా ఆలుగడ్డల జ్యూస్‌తో అనేక లాభాలను పొందవచ్చు.

# గ్యాస్ ట్రబుల్ సమస్యకు మీ ఇంట్లోనే పరిష్కారం



గ్యాస్ ట్రబుల్ సమస్య సహజంగానే చాలా మందికి ఉంటుంది. గ్యాస్ రావడం అన్నది ఎవరికైనా సాధారణమే. కొందరికి నోట్లో నుంచి త్రేన్పుల రూపంలో గ్యాస్ బయటకు పోతుంది. కొందరికి వెనుక నుంచి గ్యాస్ వస్తుంది. అయితే రోజంతా గ్యాస్ వస్తూనే ఉంటే మాత్రం చాలా ఇబ్బంది అనిపిస్తుంది. ఏ పని చేయాలనిపించదు. గ్యాస్ ట్రబుల్ సమస్య వచ్చేందుకు అనేక కారణాలు ఉంటాయి. సరైన టైముకు భోజనం చేయకపోవడం, అతిగా తినడం, రాత్రి పూట ఆలస్యంగా తినడం, ఎక్కువ సేపు మేల్కొని ఉండడం, ఉదయం ఆలస్యంగా నిద్రలేవడం, గంటల తరబడి కూర్చుని పనిచేస్తూ ఉండడం, శీతల పానీయాలను అధికంగా సేవించడం, కారం, మసాలాలు ఉండే ఆహారాలను అధికంగా తినడం, పలు రకాల మందులను వాడడం వల్ల కూడా గ్యాస్ సమస్య వస్తుంది. అయితే గ్యాస్ సమస్య ఉంటే చాలా మంది మెడిసిన్లను వాడుతారు. కానీ వాటితో పనిలేదు. మన ఇంట్లో ఉండే పదార్థాలతోనే సహజసిద్ధంగా ఈ సమస్య నుంచి బయట పడవచ్చు. అందుకు ఏం చేయాలో ఇప్పుడు చూద్దాం.

**అల్లం..** గ్యాస్ సమస్య ఉన్నవారికి అల్లం అద్భుతంగా పనిచేస్తుంది. ఇది జీర్ణ వ్యవస్థలో ఎంజైమ్‌లు ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. దీంతో మనం తిన్న ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. అల్లంలో యాంటీ స్పాస్మోడిక్ గుణాలు ఉంటాయి. ఇది పేగుల కండరాలను ప్రశాంత పరుస్తుంది. గ్యాస్ సులభంగా బయటకు వెళ్లేలా చేస్తుంది. చిన్న అల్లం ముక్కను భోజనం చేసిన అనంతరం తింటుండాలి. లేదా భోజనానికి ముందు 1 టీస్పూన్ మోతాదులో అల్లం రసం సేవించవచ్చు. భోజనం అనంతరం చిన్న అల్లం ముక్కను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను తాగవచ్చు. ఇలా అల్లాన్ని తీసుకున్నా కూడా గ్యాస్ సమస్య తగ్గిపోతుంది. అలాగే భోజనం చేసిన అనంతరం సోంపు గింజలను తింటున్నా కూడా ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. గ్యాస్ ఏర్పడదు. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యం మెరుగు పడుతుంది. సోంపు గింజలను వేసి మరిగించిన నీళ్లను తాగుతున్నా కూడా ఉపయోగం ఉంటుంది. గ్యాస్ సమస్యను తగ్గించడంలో సోంపు గింజలు అద్భుతంగా పనిచేస్తాయి.

**వాము..** వాములో శక్తివంతమైన కార్మినేటివ్ గుణాలు ఉంటాయి. ఈ గింజల్లో థైమోల్ ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. గ్యాస్ సమస్యను తగ్గిస్తుంది. కడుపు ఉబ్బరం నుంచి ఉపశమనం లభించేలా చేస్తుంది. భోజనం చేసిన అనంతరం ఒక టీస్పూన్ వాము గింజలను కాస్త నల్ల ఉప్పుతో కలిపి నేరుగా అలాగే తిని ఒక గ్లాస్ గోరు వెచ్చని నీళ్లను తాగాలి. లేదా వాము గింజలను వేసి మరిగించిన నీళ్లను కూడా తాగవచ్చు. దీంతో సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. అన్ని జీర్ణ సమస్యలను తగ్గించడంలో జీలకర్ర కూడా బాగానే పనిచేస్తుంది. జీలకర్రను కాస్త తీసుకుని పెనంపై వేయించి పొడిగా చేయాలి. దాన్ని ఒక టీస్పూన్ మోతాదులో తీసుకుని ఒక గ్లాస్ మజ్జిగలో కలిపి తాగాలి. లేదా జీలకర్రను వేసి మరిగించిన నీళ్లను తాగుతున్నా కూడా గ్యాస్ సమస్య తగ్గిపోతుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది.

**ఇంగువ..** మనం వంటల్లో వాడే ఇంగువ గ్యాస్ సమస్యను తగ్గిస్తుంది. ఇందులో యాంటీ ఫ్లాటులెంట్ గుణాలు ఉంటాయి. ఇంగువను కొద్దిగా తీసుకుని ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో కలిపి తాగాలి. లేదా మీరు చేసే కూరల్లో ఇంగువను వేస్తుండాలి. దీంతో గ్యాస్ రాకుండా అడ్డుకోవచ్చు. జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడంలో పుదీనా ఆకులు కూడా బాగానే పనిచేస్తాయి. పుదీనా ఆకుల రసాన్ని మజ్జిగలో కలిపి తాగుతుంటే గ్యాస్ తగ్గుతుంది. లేదా పుదీనా ఆకులను నేరుగా నమిలి తినవచ్చు. భోజనం చేసిన అనంతరం ఒక లవంగాన్ని నోట్లో వేసుకుని నమిలి తినాలి. ఇది కూడా ఆహారం జీర్ణం అయ్యేలా చేస్తుంది. గ్యాస్ సమస్యను తగ్గిస్తుంది. ఇలా సహజసిద్ధమైన చిట్కాలను పాటించి గ్యాస్ సమస్యను తగ్గించుకోవచ్చు. దీంతో జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా కూడా ఉంటుంది.

# భారత్‌లో ఇటాలియన్ స్కూటర్లు



**ఫీచర్స్ మామూలుగా లేవుగా**

ఇటాలియన్ ద్విచక్ర వాహన సంస్థ (వెలోసిఫెరో) ఈ సంవత్సరం పండుగ సీజన్‌లో భారతదేశంలో తన కొత్త మాబ్‌స్టర్ స్కూటర్‌ను విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. మాబ్‌స్టర్ భారతదేశంలో కంపెనీ రెండవ మోడల్ అవుతుంది. కంపెనీ గతంలో టెన్నిస్ ఎలక్ట్రిక్ స్కూటర్‌ను విడుదల చేసింది. ఇది స్పోర్టీ స్కూటర్ అవుతుంది. ఇందులో ఇన్-బిల్ట్ డాష్‌క్యామ్ వంటి అనేక అధునాతన లక్షణాలు ఉంటాయి. భారతదేశంలో బ్రిక్స్టన్ మోటార్ సైకిళ్లను కూడా విక్రయించే మోటోహాస్ ద్వారా భారతదేశానికి తీసుకువస్తోంది. మోబ్‌స్టర్ పెట్రోల్‌తో నడిచే స్కూటర్, ప్రత్యేకంగా యువ కస్టమర్ల కోసం రూపొందించారు. దీనిని ప్రముఖ ఇటాలియన్ డిజైనర్ అలెశాండ్రో టార్టారిని రూపొందించారు. దీని లుక్ హై-పెర్ఫార్మెన్స్ స్ట్రీట్‌ఫైటర్ మోటార్‌సైకిళ్ల నుండి ప్రేరణ పొందింది. దీని డిజైన్ చాలా పదునైనది, ఆకర్షణీయమైనదిగా ఉండనుంది. దీని బాడీపై చాలా కట్‌లు, మడతలు ఉన్నాయి. దీని ముందు భాగంలోలతో కూడిన ట్విన్ హెడ్‌లైట్లు, పొడవైన ఫ్లైస్క్రీన్, ఓపెన్ హ్యాండిల్‌బార్ ఉన్నాయి. సైడ్ ప్రొఫైల్‌లో తక్కువ బాడీవర్క్, ఎక్స్‌పోజ్డ్ ఇంజిన్, కాంపాక్ట్ సీటు ఉన్నాయి.

**అద్భుతమైన ఫీచర్స్:**


ఈ స్కూటర్ రెండు రంగులలో వస్తుంది. వీటిలో ఎరుపు, బూడిద రంగు ఎంపికలు ఉంటాయి. ఈ స్కూటర్ హై టెన్సైల్ స్టీల్ ఫ్రేమ్‌పై నిర్మించింది కంపెనీ. హైడ్రాలిక్ సస్పెన్షన్‌ను కలిగి ఉంటుంది. రెండు చక్రాలలో బ్రేకింగ్ కోసం డిస్క్ బ్రేక్‌లు ఉంటాయి. ఇందులో అల్లాయ్ వీల్స్ ఉంటాయి. వీటిపై ప్రీమియం టైర్లు ఉంటాయి. అయితే కంపెనీ పెద్దగా సమాచారాన్ని పంచుకోలేదు. ఇందులో ఫ్రంట్ డాష్‌క్యామ్, లిక్విడ్ కూలింగ్, స్విచ్చుబుల్ వంటి ఫీచర్లు ఉంటాయి. దీనితో, 5-అంగుళాల డిస్‌ప్లే అందుబాటులో ఉంటుంది. ఇది రైడ్ డేటా, నోటిఫికేషన్‌లు, కంట్రోల్ సిస్టమ్ ఉంటుంది. ఇది మొబైల్ స్క్రీన్ మిర్రరింగ్ సౌకర్యాన్ని కలిగి ఉంటుంది. తద్వారా నావిగేషన్, కాల్స్, మ్యూజిక్‌ను నియంత్రించవచ్చు. ఛార్జింగ్ పోర్ట్ కూడా అందుబాటులో ఉంటుంది.

**శక్తివంతమైన ఇంజిన్**

ఇది లిక్విడ్-కూల్డ్‌గా ఉంటుందని, అంతర్జాతీయంగా ఈ స్కూటర్ 125 సిసి, 180 సిసి ఇంజిన్ ఎంపికలలో లభిస్తుంది. 125 సిసి ఇంజిన్ 11.8 బిహెచ్‌పి, 11.7 ఎన్‌ఎమ్ టార్క్‌ను ఇస్తుంది. అయితే 180 సిసి ఇంజిన్ 17.7 బిహెచ్‌పి, 15.7 ఎన్‌ఎమ్ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. 180 సిసి వెర్షన్ భారతదేశంలో లాంచ్ అవుతుందని నమ్ముతారు. మోటోహాస్ ఇండియా మొదట ఢిల్లీ, పూణే, బెంగళూరు, అహ్మదాబాద్, గోవా, కొల్హాపూర్, సాంగ్లి వంటి ముఖ్య నగరాల్లో మోబ్‌స్టర్ అమ్మకాలను ప్రారంభించి, తరువాత ఇతర నగరాలకు విస్తరిస్తుంది. రాబోయే కొన్ని నెలల్లో ఈ లాంచ్ జరుగుతుందని భావిస్తున్నారు. ఈ స్కూటర్ ఒక ప్రత్యేక విభాగాన్ని లక్ష్యంగా చేసుకుంటుంది. ఇది రాబోయే హీరో జూమ్ 160, కొత్త అప్రిలియా 175, యమహా ఏరోక్స్ 155 వంటి ప్రీమియం స్కూటర్లతో పోటీ పడనుంది.




## ప్రభుత్వ ఉద్యోగులు పెన్షనర్లకు అదిరిపోయే గుడ్‌న్యూస్!



కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు 8వ వేతన సంఘం అమలుతో జీతాలు, పెన్షన్లు 30-40 శాతం వరకు పెరగవచ్చు. 2026-27 నుండి అమలుకు అవకాశం ఉంది. ప్రభుత్వం దీనికి రూ.1.8 లక్షల కోట్లు ఖర్చు చేయాల్సి ఉంటుంది. ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్ పై పెరుగుదల ఆధారపడనుంది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు 8వ వేతన సంఘం అదిరిపోయే శుభవార్త అందించే సూచనలు కనిపిస్తున్నాయి. కమిషన్ నివేదిక అమలు తర్వాత ఉద్యోగుల జీతం, పెన్షనర్ల పెన్షన్ 30 నుండి 40 శాతం వరకు పెరగవచ్చు.ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్ నిర్ణయించిన తర్వాత జీతం లెక్కించబడుతుందని నివేదిక పేర్కొంది. ఈ పెరుగుదల 2026-27 ఆర్థిక సంవత్సరం నుండి అమలులోకి రావచ్చు. దీనిని అమలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం అదనంగా రూ. 1.8 లక్షల కోట్లు ఖర్చు చేయాల్సి ఉంటుందని సమాచారం. దీని ప్రకారం కనీస ప్రాథమిక వేతనం రూ.18 వేలుగా ఉంది. అగతంలో 7వ వేతన సంఘం అమలు కోసం ప్రభుత్వం అదనంగా రూ.1.02 లక్షల కోట్లు ఖర్చు చేయాల్సి వచ్చింది. 8వ వేతన సంఘం ఏర్పడిన తర్వాత నివేదికను సిద్ధం చేయడానికి వివిధ పార్టీలతో చర్చించడానికి సమయం పడుతుందని ఆంబిట్ క్యాపిటల్ తెలిపింది. 7వ వేతన సంఘం తన నివేదికను సమర్పించడానికి 18 నెలలు పట్టింది. అందుకే కొత్త వేతన సంఘం సిఫార్సులు ఆర్థిక సంవత్సరం 2027 నాటికి అమలులోకి వస్తాయని భావిస్తున్నారు. ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్ నిర్ణయించిన తర్వాత జీతం లెక్కించబడుతుందని నివేదిక పేర్కొంది. వేతన కమిషన్‌లో ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్ ద్వారా జీతం పెరుగుతుంది. చివరిసారి 7వ వేతన కమిషన్‌లో దీనిని 2.57గా నిర్ణయించారు. దీని ప్రకారం కనీస ప్రాథమిక వేతనం రూ.18 వేలుగా ఉంది. అయితే ప్రతిసారీ కొత్త కమిషన్ అమలు చేసినప్పుడు డీఏ సున్నాగా చేస్తారు. ఇది వాస్తవ జీతం పెరుగుదలను తగ్గిస్తుంది. ఈసారి ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్ చాలా బలంగా ఉంటుందని, దీని కారణంగా మొత్తం జీతంలో 30 నుండి 34 శాతం పెరుగుదల సాధ్యమవుతుందని ఆంబిట్ క్యాపిటల్ అంచనా వేసింది.

# హైదరాబాద్‌లో సరికొత్త స్ఫూర్తిని రగిలించిన ఏస్ ప్రో



చిన్న వ్యాపారులకు బలం, భద్రత, పురోగతిలో సాధికారత కల్పించడమే లక్ష్యంగా ఏస్ ప్రో హైదరాబాద్‌లో అడుగు పెట్టింది. ఈ కార్యక్రమంలో లైవ్ టెస్ట్ డ్రైవ్‌లు, ఫైనాన్సింగ్ విధానం, కమర్షియల్ వాహనాలకు ఇది సరికొత్త ఆరంభం అని చెప్పొచ్చు. హైదరాబాద్‌లో ఏస్ ప్రో ను ప్రారంభించడం టాటా మోటార్స్‌కు గర్వకారణమని కంపెనీ ప్రతినిధులు చెప్పారు. సమగ్ర అభివృద్ధి స్ఫూర్తితో టాటా మోటార్స్ కమర్షియల్ వెహికల్స్ టీవీ9 నెట్‌వర్క్ హైదరాబాద్‌లో ఏస్ ప్రో అబ్ మేరీ బారీ క్యాంపెయిన్‌ను ప్రారంభించాయి. ఈవీ, పెట్రోల్, బై-ఫ్యూయల్ వేరియంట్‌లతో ఏస్ ప్రో ఔత్సాహికులకు నమ్మకమైన, లాభదాయకమైన మొబిలిటీని అందిస్తుంది. పుణే, బెంగళూరు, చెన్నై ప్రాంతాల్లో ప్రభావవంతమైన లాంచ్‌ల తర్వాత, హైదరాబాద్ ఎడిషన్ కొత్త ఏస్ ప్రో ను ప్రారంభించింది. టెస్ట్ డ్రైవ్‌లు, ఫైనాన్స్ డెస్క్, టాటా లీడర్‌షిప్, బ్యాంకింగ్ భాగస్వాములతో ఈ ప్రొ కొనసాగింది. దేశాభివృద్ధిలో భాగస్వాములు అయ్యేవారిని ప్రోత్సహించడమే తమ ఉద్దేశ్యమని టాటా మోటార్స్ కమర్షియల్ వెహికల్స్ వైస్ ప్రెసిడెంట్ బిజినెస్ హెడ్ పినాకి హల్దర్ అన్నారు. ఏస్ ప్రోను అత్యంత సురక్షితమైన, అత్యంత అనువైన ఉత్పత్తిగా అభివర్ణించారు. హైదరాబాద్‌లో ఏస్ ప్రో ను ప్రారంభించడం టాటా మోటార్స్‌కు గర్వకారణమని చెప్పారు. అదే సమయంలో ఇండస్ఇండ్ బ్యాంక్ తెలుగు రాష్ట్రాల హెడ్ పవన్ జుపూడి ఫైనాన్సింగ్‌కు సంబంధించిన విషయాలను వివరించారు. బెస్ట్ ఫైనాన్సింగ్ ప్యాకేజీలో భాగంగా సరికొత్త స్కీమ్స్‌ను అందిస్తున్నామని తెలిపారు. ఏస్ ప్రో ఒక వాహనం కాదు.. స్మాల్ కమర్షియల్ వెహికిల్ రంగంలో ఒక విప్లవం అని కంపెనీ చెబుతోంది.

# బంగారం కన్నా వెరీ చీప్..

**దీన్ని నమ్ముకుంటే మాత్రం లాభాల పంటే..**



ద్రవ్యోల్బణం నుంచి సంపదను కాపాడుకోవడానికి, ఆర్థిక అనిశ్చితిని తట్టుకోవడానికి వెండి ఎప్పటినుంచో నమ్మకమైన సాధనం. భౌతిక ఆస్తిగా, పరిమిత లభ్యత కలిగి ఉండటంవల్ల దీని విలువ నిలకడగా ఉంటుంది. చాలామంది మదుపరులు తమ పోర్ట్‌ఫోలియోలను విస్తరించడానికి, కరెన్సీ విలువ తగ్గకుండా చూసుకోవడానికి, ఆర్థిక భద్రత కోసం వెండిని ఆశ్రయిస్తారు. మీరు కొత్తగా పెట్టుబడి పెట్టేవారైనా, అనుభవజ్ఞులైనా.. దీర్ఘకాలిక సంపద సృష్టికి వెండి స్థిరమైన, బహుముఖ అవకాశాలను అందిస్తుంది. మీరు నాణేలు, కడ్డీలు లేదా ఆభరణాల రూపంలో వెండిని కొనుగోలు చేయవచ్చు. వెండి నాణేలు విస్తృతంగా లభిస్తాయి, సులభంగా నిల్వ చేయవచ్చు లేదా విక్రయించవచ్చు. వెండి కడ్డీలు వివిధ పరిమాణాల్లో వస్తాయి, గ్రాముకు మెరుగైన విలువను అందిస్తాయి. మీరు చాలా సంవత్సరాలు వెండిని కొని దాచుకోవాలని అనుకుంటే దానిని సురక్షితమైన లాకర్ లేదా బ్యాంకు వాల్ట్‌లో నిల్వ చేయడం మంచిది.

**సిల్వర్ ఈటీఎఫ్‌లు (ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్)**

సిల్వర్ ఈటీఎఫ్‌లు అంటే వెండిని భౌతికంగా సొంతం చేసుకోకుండానే పెట్టుబడి పెట్టవచ్చు. ఈ ఫండ్స్ వెండి మార్కెట్ ధరను ట్రాక్ చేస్తాయి. సాధారణ షేర్ల వలె స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో వర్తకం అవుతాయి. భారతదేశంలో, అనేక మ్యూచువల్ ఫండ్ సంస్థలు సిల్వర్ ఈటీఎఫ్‌లను అందిస్తున్నాయి. ఇది చిన్న మొత్తాలతో మదుపరులు పెట్టుబడి పెట్టడాన్ని సులభతరం చేస్తుంది.

**డిజిటల్ సిల్వర్**

డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లతో, మీరు ఇప్పుడు ఆన్‌లైన్‌లో చిన్న మొత్తాల్లో (ఒక గ్రాము కూడా) వెండిని కొనవచ్చు. మీ వెండిని విక్రేత సురక్షితంగా నిల్వ చేస్తారు. మీరు తర్వాత విక్రయించడానికి లేదా భౌతిక డెలివరీ అడగడానికి ఎంచుకోవచ్చు. ఇది సౌకర్యవంతంగా ఉంటుంది, కాగిత రహిత పెట్టుబడిని ఇష్టపడేవారికి అనుకూలంగా ఉంటుంది.

**సిల్వర్ మైనింగ్ స్టాక్స్**

వెండిని తవ్వే కంపెనీలలో పెట్టుబడి పెట్టడం అధిక రాబడిని ఇవ్వగలదు, కానీ అధిక నష్టాలు ఉంటాయి. ఈ స్టాక్స్ వెండి ధరలు మాత్రమే కాకుండా, కంపెనీ పనితీరు, మార్కెట్ పోకడలు, నిర్వహణ సమస్యల వల్ల ప్రభావితమవుతాయి.

**సిల్వర్ ఫ్యూచర్స్**

అనుభవజ్ఞులైన మదుపరులకు, సిల్వర్ ఫ్యూచర్స్ మరో ఎంపిక. ఇవి నిర్ణీత ధరకు తర్వాత తేదీలో వెండిని కొనడానికి లేదా విక్రయించడానికి ఒప్పందాలు. అయితే, వీటికి లోతైన మార్కెట్ అవగాహన, అధిక స్థాయి నష్టం ఉంటాయి.

# భూగర్భ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**నాచారం, జులై 12 ( నినాదం) :** మీర్పేట్ - హెచ్ బి కాలనీ డివిజన్ లోని భక్షిగూడ మరియు కృష్ణనగర్ రోడ్ నెంబర్ 5కె లో 14 లక్షల అంచనా వ్యయంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం పనులను మరియు తిరుమలనగర్ కాలనీలో సీసీ కెమెరాలను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి విషయంలో అవసరమైన సహకారం అందిస్తూ ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటానని, ఉప్పల్ నియోజకవర్గం యొక్క అభివృద్ధికి పూర్తి స్థాయి లో కృషి చేస్తానని తెలిపారు. కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ మాట్లాడుతూ ఎల్లవేళలా డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కార దిశగా కృషి చేస్తామని అలాగే డివిజన్ అభివృద్ధి విషయంలో సహకారం అందిస్తున్న ఎమ్మెల్యే కి మరియు డివిజన్ నాయకులకు కార్పొరేటర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు మల్లారెడ్డి, మల్లేష్ గౌడ్, బాలయ్య గౌడ్, రాజు, రామకృష్ణ, చారి, అంజయ్య గౌడ్, ఉల్లెం బాలరాజు, దేవేందర్ కుమార్, నిసార్ అహ్మద్ గోరి కాలనీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ఎస్‌పీఆర్ గ్లోబల్ స్కూల్‌లో ఘనంగా వనమహోత్సవ వేడుకలు

**ప్రజలకు అవగాహన కల్పిస్తూ విద్యార్థులతో భారీ ర్యాలీ**

**పాఠశాల ఆవరణలో మొక్కలు నాటిన పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు**






**కుత్బుల్లాపూర్, జులై 12 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ చిత్తరమ్మ దేవి నగర్ లోని శ్రీ ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్లో ఘనంగా వన మహోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మొక్కలను నాటి వాటిని పెంచడం వల్ల కలిగేటువంటి ప్రజా ప్రయోజనాలను వివరిస్తూ ప్లే కార్డ్స్ ప్రదర్శన చేస్తూ పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు భారీ ర్యాలీ నిర్వహించారు. భూమిపై వృక్ష సంపద సంఖ్యను ఇంతగా పెంచితే పర్యావరణం అంతగా ఆరోగ్యవంతంగా ఉంటుందని, కావలసిన వర్షాలు కురుస్తాయని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శ్రీ ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యావరణ పరిరక్షణకు, మొక్కల పెంపునకు పెద్దపీట వేస్తున్నారని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం హరితహారం కార్యక్రమాన్ని ప్రత్యేకంగా నిర్వహిస్తూ ప్రతి విద్యార్థి, సమాజంలో నివసిస్తున్న ప్రతి ఒక్క వ్యక్తి కనీసము ఒక్క మొక్కను నాటి దానిని పరిరక్షించుటకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ప్రచారం నిర్వహించడం అభినందనీయమన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన హరితహారం కార్యక్రమాన్ని స్ఫూర్తిగా తీసుకొని శ్రీ ఎస్‌పీఆర్ గ్లోబల్ స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు కలసి వనమహోత్సవాన్ని ఉత్సాహంగా జరిపారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటడం, పర్యావరణంపై చైతన్యాన్ని కలిగించే ప్రసంగాలు, పాటలతో ఈ కార్యక్రమాన్ని ఆనందోత్సాహాలతో నిర్వహించారు. "వృక్షో రక్షతి రక్షితః" నినాదంతో విద్యార్థులు పాఠశాల చుట్టూ పర్యావరణ "గ్రీన్ తెలంగాణ "లక్ష్యానికి తోడ్పడే సందేశాన్ని సమాజానికి చాటి చెప్పారు. ఈ కార్యక్రమం లో శ్రీ ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ చైర్మన్ శ్రీ సొంటిరెడ్డి పున్నారెడ్డి, వైస్ చైర్మన్ చైతన్య పున్నారెడ్డి , ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు చిన్నారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నేతల చిత్రపటాలకు పాలాభిషేకం

**కాప్రా డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కే.నాగ శేషు**



**కాప్రా జులై 12 ( నినాదం) :** దేశ చరిత్రలోనే మొట్టమొదటిసారిగా బిసి బలహీన వర్గాలకు 42 శాతం ఉద్యోగ, రాజకీయ రిజర్వేషన్లు చేయడం గొప్ప పరిణామమని కాప్రా డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొబ్బరి నూరి నాగ శేషు అన్నారు. శనివారం కాప్రా మండల ఆఫీస్ దగ్గర ఉప్పల్ నియోజకవర్గ ఇన్చార్జి పరమేశ్వర్ రెడ్డి ఆదేశానుసారం, కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణ రాజ్ శివమణి ఆధ్వర్యంలో కాంగ్రెస్ మహాశయులకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగ శేషు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా మొదటిసారిగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బడుగు బలహీన వర్గాలకు ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించడం ఆనందించదగ్గ విషయమని దీనికి రాహుల్ గాంధీ ఆశీర్వచనాలు మల్లికార్జున కర్గే దీవెనలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో టీ పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్లకు, బీసీ వర్గాలు రుణపడి ఉన్నాయని తెలిపారు. రిజర్వేషన్లకు అనుకూలంగా కాంగ్రెస్ ప్రభుత్వ ప్రకటన పలు తెలంగాణ బిసి వర్గాలను ఆనందపరిచిందని సంతోషంతో కాంగ్రెస్ పెద్దలకు పాలాభిషేకం చేయడం జరిగిందని తెలిపారు. శ్రీ పాలాభిషేకం కార్యక్రమానికి మాజీ కార్పొరేటర్ పవన్ రెడ్డి, సెకండ్ డివిజన్ అధ్యక్షుడు శెట్టి ప్రసాద్ ,సీనియర్ కాంగ్రెస్ లీడర్ కొత్త అంజిరెడ్డి, రాఘవరెడ్డి ,ఏఎంసీ మాజీ డైరెక్టర్ కె. నాగరాజు, ఏఎంసీ డైరెక్టర్ పూర్ణ యాదవ్, శ్రీధర్ రెడ్డి, తోటకూర శ్రీకాంత్, పవన్ కుమార్, మల్లారెడ్డి, బాబురావు, షాబుద్దీన్, సతీష్ యాదవ్, జీవన్, శ్రీకాంత్ ,వినోద్, రాకేష్, ప్రశాంత్ గౌడ్, సత్యనారాయణ, శ్రీహరి, రిజ్వాన్ ఖాన్, సంతోష్, చారి, సోమనాథ్, అరుణ్, సంతోష్, నాగరాజు యాదవ్, లక్ష్మణ్, బాలరాజ్ ,ఇమ్రాన్, తదితర కాప్రా డివిజన్ కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కారానికి కృషి

**ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి**



**అల్వాల్, జులై 12 (నినాదం) :** తన దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు తను వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. అల్వాల్ డివిజన్లోని హరిజన బస్తి లో ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు స్థానిక కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి జలమండలి, ఇంజనీరింగ్, అధికారులతో కలిసి పర్యటించిన మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ప్రజలను అడిగి సమస్యలు తెలుసుకున్నాడు. పర్యటనల్లో స్థానికులు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి దృష్టికి తెచ్చిన సమస్యలు నీటి బకాయి బిల్లులు మాఫీ చేయాలి, ఓల్డ్ ఆల్వాల్ లోని హరిజన బస్తి గ్రామ కంఠం స్థలంలో పూర్వీకులు కాలం నుండి నివసిస్తున్న వారికి ఇంటిపట్టాలు లేకపోవడంతో సరైన ఆధారాలు లేకపోవడంతో ఇంటి కొరకు తీసుకున్న త్రాగునీరూ కనెక్షన్కు ఎక్కువ నీటి బిల్లుల వస్తున్నాడంతో సమస్యగా మారి పేద ప్రజల పైన భారమై కట్టలేని పరిస్థితిలో ఉన్నామని కాలనీవాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. నీటి బిల్లులు మాఫీ చేయాలని అధికారుల దృష్టికి తీసుకెళ్లగా వారు కొత్తగా నీటి మీటర్లు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. అందుకు నీటి మీటర్లకు అయ్యే ఖర్చులో తన వంతు ఆర్థిక సహాయం చేస్తాననిఎమ్మెల్యేకాలనీవాసులకుతెలియజేశారు. మహిళా భవన్ లో ఉపాధి కల్పనకు కృషిచేసి మహిళా భవనం అందుబాటులో ఉండే విధంగా కృషి చేయాలని చెప్పారు. ప్రాపర్టీ టాక్స్ అధికంగా వస్తుందని తెలుపడంతో వెంటనే సంబంధిత అధికారికి తెలియజేసి పరిశీలించాలని తెలిపారు. వీధి దీపాలు వేయించాలని, లోతట్టు ప్రదేశాలలో డ్రైనేజీ, సిసి రోడ్డు సమస్యలనుపరిష్కరించాలని, పారిశుద్ధ నిర్వహణ చేయించాలని సికింద్రాబాద్ నుండి ఓల్డ్ అల్వాల్ వెళ్లే 21 డబ్ల్యు బస్సును ఓల్డ్ ఆల్వాల్ హరిజన బస్తి పోచమ్మ గుడి వరకు వచ్చే విధంగా కృషి చేయాలని ఎమ్మెల్యేకు కాలనీ వాసులు విన్నవించారు. స్టాటిస్టిక్ వాటర్ ట్యాంకు బిగించాలని మరమ్మత్తులు చేయించాలని విద్యుత్ లైన్ లకు అడ్డుగా ఉన్న చెట్టు కొమ్మలను అడ్డు తొలగించాలని కోరగా వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేసి సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు.

# నియోజకవర్గ అభివృద్ధి.. సంక్షేమమే లక్ష్యం

**పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ**



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమమే తన లక్ష్యమని, నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తున్నానని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. శనివారం మియాపూర్ డివిజన్ పరిధిలోని నాగార్జున ఎనక్లేవ్ కాలనీలో ఎమ్మెల్యే ఎస్డిఎఫ్ నిధుల కింద రూ. 50 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే మంచి నీటి పైప్ లైన్ నిర్మాణ పనులకు పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా విచ్చేసి కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, జలమండలి అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగార్జున ఎనక్లేవ్ కాలనీ వాసులు, ప్రజలు ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఈ రోజు మంచి నీటి పైప్ లైన్ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. నాగార్జున ఎనక్లేవ్ కాలనీ వాసులకు స్వచ్ఛమైన మంచి నీరు అందించడమే ధ్యేయంగా పనిచేస్తానని, అదేవిధంగా ప్రతి కాలనీలో స్వచ్ఛమైన మంచి నీటి పైప్ లైన్ నిర్మాణం చేపట్టడం ద్వారా కాలనీ వాసులకు, ప్రజలకు, స్వచ్ఛమైన మంచి నీరు అందివ్వగలు గుతామని తెలిపారు. ఏ చిన్న సమస్య అయిన నా దృష్టికి, కార్పొరేటర్ దృష్టికి వచ్చిన తప్పకుండా పరిష్కరిస్తామని, కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ, కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళుతు సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీ లుగా తీర్చిదిద్దడమే నా ప్రథమ లక్ష్యమని గాంధీ తెలియచేసారు. అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని సంబంధిత అధికారులకు సూచించారు. నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని, అన్నివేళలో ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు డీజీఎం నారాయణ మేనేజర్లు సునీత, శిరీష, నాయకులు కార్యకర్తలు, కాలనీల అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఈస్ట్ఆనంద్ బాగ్ డివిజన్‌లోని కాలనీలలో కార్పొరేటర్ పాదయాత్ర



**అల్వాల్, జులై 12( నినాదం న్యూస్) :** ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని ఎన్ఎండిసి ముత్తూట్ ఫైనాన్స్ పక్కన కాలనీలో కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ అధికారులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులు సెంటర్ డ్రైనేజీ మరియు రోడ్డు కావాలని వాసులు కార్పొరేటర్ కు కోరడం జరిగింది వెంటనే స్పందించి అధికారులతో కలిసి పరిశీలించి త్వరలోనే పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఈ లౌక్య, ఏ ఈ శ్రీకాంత్, వాటర్ వర్క్స్ మేనేజర్ తేజస్విని, కాలనీవాసులు గోపీనాథ్, వెంకట్ రెడ్డి గణేష్ శేఖర్ రెడ్డి రాజు సింగల్ రెడ్డి, కరీముల్లా హరీష్ కాంగ్రెస్ నాయకులు సత్యనారాయణ సంపత్ రావు కిషోర్ తదితరులు పాల్గొన్నారు

# గేటెడ్ కమ్యూనిటీలో కూన శ్రీశైలం గౌడ్ పర్యటన



**కుత్బుల్లాపూర్, జులై 12 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి,ప్రణీత్ ఆంటీలియా గేటెడ్ కమ్యూనిటీలో మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ స్థానికులతో కలిసి పర్యటించారు. గేటెడ్ కమ్యూనిటీ ప్రజల రహదారి సమస్యను తెలుసుకొని ఆ ప్రాంతం ప్రజలకు జరుగుతున్న అన్యాయం పట్ల సంబంధిత అధికారులతో మాట్లాడారు. అనంతరం ప్రణీత్ ఆంటీలియా గేటెడ్ కమ్యూనిటీ గుండా100 అడుగుల రహదారి ప్రవేశపెట్టే ప్రయత్నాలు నిలిపివెయ్యాలని సంబంధిత అధికారులను కోరారు. ఎన్నో సంవత్సరాల నుండి నివసిస్తున్న ప్రజలను భయభ్రాంతులకు గురిచేయొద్దన్నారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ పర్యటన సందర్భంగా హాజరైన విలేకరులతో మాట్లాడుతూ ప్రణీత్ ఆంటీలియా గేటెడ్ కమ్యూనిటీ గుండా ఏర్పాటు చేసే రహదారి ప్రయత్నలను తీవ్రంగా ఖండించారు. రియల్ ఎస్టేట్ భడా వ్యాపరులు వారి స్వలాభ ప్రయోజనాల కోసం ప్రభుత్వాన్ని, ప్రజలను తప్పుతోవ పట్టించే ప్రయత్నం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరారు. ప్రణీత్ ఆంటీలియా కాంపౌండ్ వెనుక భాగంలోని భూమి సర్వే నం.170, ఉప సర్వే నంబర్లు, నిషేధిత జాబితాలో ఉన్నాయన్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఇంచార్జ్ మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్తానని భరోసా ఇచ్చారు. ఈ భూమిని సర్వే జరిపించి మల్లంపేట నివాసితుల కోసం కమ్యూనిటీ హాల్ / ఫంక్షన్ హాల్ వంటి ప్రజా ప్రయోజనార్థ కార్యక్రమాల కోసం వినియోగిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రణీత్ ఆంటీలియా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మహేష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు శ్రీ రాజ్ రెడ్డి గార్లతో పాటు కమ్యూనిటీ వాసులు, అధికారులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామి ఆలయ ట్రస్టీ బోర్డు ప్రమాణ స్వీకారోత్సవం



**కాప్రా జులై, 12 ( నినాదం):** కుషాయిగూడ లోని శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామి దేవాలయం ట్రస్టీ బోర్డు ధర్మకర్తల ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా జరిగింది. శుక్రవారం రాత్రి ఆలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకాగా దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ ప్రణీత్ కొత్తగా ఎన్నికైన పాలకమండలి సభ్యులతో ప్రమాణం చేయించి బాధ్యతలను అప్పగించారు. ఈ సందర్భంగా ధర్మకర్తలుగా బాధ్యతలు స్వీకరించిన సింగిరెడ్డి వెంకట రెడ్డి , తాళ్లపల్లి మేఘరాజు, మైలారపు సదానందం, నల్లచెరువుల రాకేష్, కేసిరెడ్డి సుజీత్ రెడ్డి, ఇందూరి రమాదేవి, సార వినోద్ కుమార్, మూర మోహన్ రెడ్డి, గద్దల క్రాంతి కుమార్, మైలారం బాల్ నరసింహ, సింగిరెడ్డి బలవంత్ రెడ్డి, వెంకటరమణ చార్యులు శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో వీరేశం, చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, మాజీ కార్పొరేటర్ పావని రెడ్డి, స్థానిక కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ల పెంపుతో మల్లాపూర్‌లో సంబురాలు



**నాచారం, జులై 12 ( నినాదం) :** ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు మల్లాపూర్ డివిజన్ మరియు నాచారం డివిజన్, మీర్పేట్ - హెచ్ బి కాలనీ డివిజన్ లకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లాపూర్ ఎలిఫెంట్ సర్కిల్ లో పాలాభిషేకం నిర్వహించి సంబరాలు చేసుకున్నారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర క్యాబినెట్ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించేందుకు ఆమోదం తెలుపడం హర్షించదగ్గ విషయమని కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. కృతజ్ఞతగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ లు తుంగ తిరుపతి, జీ. కృష్ణారెడ్డి, గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వి.ఎస్ ప్రకాష్ రెడ్డి, కప్పర సాయి, శ్రీకాంత్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, పసియోద్దీన్, దంతూరి రాజు గౌడ్, మల్లాపూర్, మిర్పేట్-హెచ్ బి కాలనీ, నాచారం డివిజన్ల కాంగ్రెస్ పార్టీ బీసీ నాయకులు, సినియర్ నాయకులు, అధ్యక్షులు మరియు మహిళా నాయకురాలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్‌యుఐ, ఎస్సీ, ఎస్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్వయం ఉపాధితో యువత రాణించాలి




**మహేశ్వరం, జులై 12 (నినాదం) :** ఉద్యోగుల కోసం నిరీక్షించకుండ స్వయం ఉపాధి రంగాలను ఎంచుకుని రాణించాలని ప్రముఖ సినీ తార కుమారి ఐశ్వర్య రాజేష్, ఏసిపి కృష్ణయ్య, సీఐ సైదిరెడ్డి అన్నారు, శనివారం ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ పరిధిలోని కర్మన్ ఘాట్ శుభం ప్రెస్టేజ్ పక్కన ప్రధాన రహదారి పై నూతనంగా ఏర్పాటు చేసిన కుబేర సిల్క్స్ షాప్ ను సంక్రాంతి సినిమా ప్రముఖ సినీ తార కుమారి ఐశ్వర్య రాజేష్, ఎల్బీనగర్ ఏసిపి ఏ. కృష్ణయ్య, సిఐ సైది రెడ్డి ఎస్సైలు, పలు రాజకీయ నాయకులు,డివిజన్ కార్పొరేటర్లు, ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా విచ్చేసి నిర్వాహకులతో కలిసి ప్రారంభించారు, అనంతరం నిర్వాహకులు శ్రీనివాస్, శ్యాంసుందర్, సిబ్బందిలతో మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు వేసి మెమొంటో అందజేస్తూ, శాలువతో ఘనంగా సత్కరిస్తూ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భముగా ఏసిపి మాట్లాడుతూ.. శాంతి భద్రత పరిరక్షణలో పోలీసులకు సహకరించాలన్నారు. రోడ్డు భద్రత మనందరి బాధ్యత, ప్రజలకు ఇబ్బంది కలుగకుండా చూడాలని సూచించారు. నాణ్యమైన అన్ని రకాల పట్టు బ్రైడల్ డిజైనర్ చీరల చిన్నపిల్లల నుండి పెద్దల వరకు దుస్తులు ప్రత్యేకత ఉండాలని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన వెరైటీలను అందించి ప్రజల మన్ననలు పొందాలని నిర్వాహకులకు సూచించారు. ప్రత్యేక ప్రజలకు అందించాలన్నారు. పరిశుభ్రతమైన నాణ్యత గల జాగ్రత్త పాటించాలన్నారు. అభివృద్ధి చెందలంటే మారుతున్న కాలానుగుణంగా కష్టపడి పురోగతి చెంది వినియోగదారులకు మంచి సేవలు అందించినప్పుడే వినియగదారుల ఎల్లప్పుడూ మీ సేవ సౌకర్యాలు అందుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు సిబ్బంది నాయకులు పెద్దలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్‌తోనే బీసీలకు సముచిత స్థానం



**అల్వాల్, జులై 12 (నినాదం) :** స్థానిక సంస్థల ఎన్నికల బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల చేసినందుకు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు,మల్కాజ్గిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ లక్ష్మీకాంత్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చి దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించినందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని హర్షిస్తూ అల్వాల్ సర్కిల్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలు శ్రీ రాహుల్ గాంధీ కార్గే సీఎం రేవంత్ రెడ్డి టి పి సి సి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమం లో మచ్చ బొల్లారం డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్, నిమ్మ అశోక్ రెడ్డి, సీఎం యాదగిరి, సూర్యకిరణ్, దేవేందర్, కృష్ణ గౌడ్, నాగేశ్వరరావు, సంతోష్ రెడ్డి, ఉదయ్, మధు, విఘ్నేశ్వర్ రెడ్డి, ప్రవీణ్, రమేష్, కేబుల్ శేఖర్, వెంకటేష్, సంజీవ, చెట్ల అశోక్, రమ, భాగ్య, విమల, లక్ష్మి, పాల్గొన్నారు



బీజేపీ రాష్ట్ర అధ్యక్ష్యులుగా యన్ రామచంద్ర రావు పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మల్కాజిగిరి సర్కిల్ బిజెపి నాయకులు శనివారం ఆయనను ఆ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు మౌలాలి డివిజన్ మాజీ అధ్యక్ష్యుడు సాయిబాబా మాట్లాడుతూ ఆయన నాయకత్వం లో బీజేపీ మరింత బలోపేత అయితదని ఆశా భావం వ్యక్తం చేశారు.

మేడ్చల్ మల్కాజిగిరి,జులై12,(నినాదం)

# భూగర్భ డ్రైనేజీ సమస్యల పరిష్కారమే ధ్యేయం

**పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ**



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** శేరిలింగంపల్లి నియోజకవర్గంలో భూగర్భ డ్రైనేజి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నిరంతరం కృషి చేస్తున్నామని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. శనివారం చందానగర్ డివిజన్ పరిధిలోని వేముకుంట, ఇందిరానగర్, సురక్ష ఎనక్లేవ్, శంకర్ నగర్, హుడా ఫేస్ 2, పిఏ నగర్ కాలనీలలో రూ. 1 ఒక కోటి 5 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టనున్నారు. ఈ భూగర్భ డ్రైనేజి పైప్ లైన్ నిర్మాణ పనులకు, మంచి నీటి పైప్ లైన్ నిర్మాణం పనులకు పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా విచ్చేసి కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి, జలమండలి అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూగర్భ డ్రైనేజి సమస్య పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామని అన్నారు. పలు కాలనీలలో ప్రజల నుండి వచ్చిన వినతి మెరకు, మా కార్పొరేటర్లు, మా దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకొని ప్రత్యేక చొరవతో ఈ రోజు వేముకుంట, ఇందిరానగర్, సురక్ష ఎనక్లేవ్, శంకర్ నగర్,హుడా ఫేస్ 2, పిఏ నగర్ కాలనీలలో శంకుస్థాపన చేసుకోవడం జరిగిందన్నారు. అత్యవసరం ఉన్న చోట , నిత్యం పొంగుతున్న ప్రాంతలలోప్రథమ ప్రాధాన్యతగా పనులు పూర్తి చేస్తామని తెలియచేశారు. కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళుతు, సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీలుగా తీర్చిదిద్దడమే నా ప్రథమ లక్ష్యమని అన్నారు. పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారుల డీజీఎం నారాయణ, మేనేజర్లు సునీత, శిరీష నాయకులు కార్యకర్తలు, కాలనీల అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# దమ్మున్న లీడర్ సీఎం రేవంత్ రెడ్డి

**బీసీ రిజర్వేషన్ల పెంపు హర్షనీయం**
**కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్**
**సీఎం మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం**



**జమ్మికుంట, జూలై 11 (నినాదం):** జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తా వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ప్రణవ్ బాబు చిత్రపటాలకు కాంగ్రెస్ జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో నాయకుల చిత్రపటాలకు పాలాభిషేకం చేసి బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ మాట్లాడుతూ, సీఎం రేవంత్ రెడ్డి దమ్మున్న లీడర్ అని ఇచ్చిన మాట తప్పకుండా బీసీల ఆత్మగౌరవాన్ని నిలబెడుతూ 42 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తూ నిర్ణయం తీసుకోవడం గొప్ప విషయం అని వారు కొనియాడారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయుటకు మంత్రి మండలి నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి , బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మరియు హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు 42 శాతం స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశం కల్పించుటకు ఆర్డినెన్స్ తీసుకొస్తున్న ప్రజా ప్రభుత్వానికి అందరి ఆశీస్సులు ఉండడంతో పాటు కాంగ్రెస్ పార్టీ బలపర్చిన బిసి అభ్యర్థులను గెలిపించి నిబద్ధతో పరిపాలన అందిస్తున్న రేవంత్ రెడ్డి బహుమతిగా ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దేశిని కోటి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, తో పాటు నాయకులు ఎండి సలీం ఏగీత అశోక్ మద్ద మల రవి చిన్నింటి నాగేంద్ర పాతకాల అనిల్ మహమ్మద్ ఖయ్యూం తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐని సన్మానించిన బీజేపీ నాయకులు మట్ట పవన్ రెడ్డి



**జమ్మికుంట జూలై 12 (నినాదం) :** ఇల్లందకుంట పోలీస్ స్టేషన్ కు ఇటీవల బదిలీపై వచ్చి ఎస్ఐగా పదవి బాధ్యతలు చేపట్టిన క్రాంతి కుమార్ ని బీజేపీ సీనియర్ నాయకులు మట్ట పవన్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో , పూల బొకే తో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా మట్ట పవన్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల కోసం బీజేపీ నాయకులు కార్యకర్తలు సిద్ధంగా ఉంటామని ఆయన అన్నారు. ఎస్సై క్రాంతి కుమార్ మాట్లాడుతూ. శాంతి భద్రత విషయంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మట్ట పవన్ రెడ్డి బక్కతట్ల రాకేష్ ఉప్పల శ్రీనివాస్ రెడ్డి బండి రాజు చేపతి శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# స్వర్ణకారులకు అన్ని విధాలుగా అండగా ఉంటా

**కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ జువ్వాడి నర్సింగారావు**



**మెట్ పల్లి, జూలై 12 (నినాదం) :** స్వర్ణకారులకు అన్ని విధాలుగా అండగా ఉంటానని కాంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి జవాడి నర్సింగరావు అన్నారు. మెట్పల్లిలో విధిత్ రెడ్డి గార్డెన్ లో శుక్రవారం రాత్రి జరిగిన మెటుపల్లి వెండి బంగారు వర్తక సంఘం నూతన అధ్యక్ష,కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వర్ణకారులకు వృత్తిపరంగా ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తేవాలని, పరిష్కారానికి తప్పకుండా తన వంతు కృషి చేస్తానన్నారు.అలాగే స్వర్ణకార సంఘం సేవా భవనానికి నిధులు మంజూరు చేయాలని స్వర్ణకార సంఘం అధ్యక్షుడు వంగల మహేష్ జువ్వాడికి విన్నవించగా..తప్పకుండ నిధుల మంజూరు చేయిస్తానని అన్నారు. అర్హులైన స్వర్ణకార కుటుంబాలకు ప్రభుత్వపరంగా వచ్చే పథకాలతో లబ్ధి చేకూరేలా చూస్తానని, నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యాయని,స్వర్ణకారులలో స్థలం ఉండి ఇల్లు లేని వారుంటే తప్పకుండా మంజూరు చేయిస్తానని,న్యాయపరమైన సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా ముందు ఉంటానని చెప్పారు.అనంతరం అధ్యక్షుడిగా బిజ్జరపు నవీన్, ప్రధాన కార్యదర్శిగా తిప్పర్తి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడి గాలిపెల్లి నాగరాజు, కోశాధికారిగా ఇల్లెందుల ఉదయ్, సహాయ కార్యదర్శిగా తొగిటి నరేష్ లచే ఎన్నికల అధికారులు బిజ్జరపు మురళి,ఏలేశ్వరం నాగభూషణం,తోగిటి శ్రీనివాస్ లు ప్రమాణ స్వీకారం చేయించగా..వీరితోపాటు,కార్యవర్గ సభ్యులు తిప్పవరం అశోక్, నాంపల్లి పవన్ , ఇల్లెందుల నరేష్, తుమ్మనపల్లి మారుతిల కు ధ్రువీకరణ పత్రాలు అందచేశారు.నూతన అధ్యక్ష కార్యవర్గ సభ్యులను జువ్వాడి నర్సింగరావు తో పాటు,స్వర్ణకారులు,బులియన్ అసోసియేషన్ అధ్యక్షులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో.. ఈకార్యక్రమంలో స్వర్ణకార సంఘం రాష్ట్ర నాయకులు ఇల్లెందుల కృష్ణమాచారి, మెటుపల్లి వెండి బంగారు వర్తక సంఘం తాజా మాజీ అధ్యక్ష కార్యవర్గం నాంపల్లి మారుతి,వంగల మహేందర్, బిజ్జరపు భూమేశ్వర్, గన్నారపు కిషన్,శ్రీధర్,టీపీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ కోటగిరి వెంకటస్వామి,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బిజ్జారపు శ్రీనివాస్,సీనియర్ జర్నలిస్ట్ కోటగిరి దశరథం,కాంగ్రెస్ నాయకులు అల్లూరి మహేందర్ రెడ్డి, తిపిరెడ్డి అంజిరెడ్డి, జెట్టి లక్ష్మణ్,మెటుపల్లి సిల్వర్ జువెల్లర్స్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు తోగిటి రమేష్,ప్రధాన కార్యదర్శి కోటగిరి తిరుమల్,ఉపాధ్యక్షుడు బిజ్జరపు రఘునాథ్,స్వర్ణకార సంఘం కార్యదర్శి విద్యాసాగర్, ఉపాధ్యక్షుడు శ్రీపాద సతీష్,సహాయకార్యదర్శి కలికోట లక్ష్మణ్,జగిత్యాల, కోరుట్ల,రాయికల్,ఖానాపూర్ బులియన్ అధ్యక్షులు మురళి,బిజ్జరపు శ్రీనివాస్,శ్రీనివాస్,వెంకటాద్రి,స్థానిక స్వర్ణకార సంఘం, వ్యాపార సంఘం నాయకులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నైతిక విలువలు కాపాడుతూ నాణ్యమైన విద్యను అందించాలి

**ప్రైవేటు రంగంలో సమాజ సేవ ఎంతో అవసరం**
**విద్యార్థులు లక్ష్యం దిశగా ముందుకు సాగాలి**
**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**




**కరీంనగర్, జులై 12 నినాదం) :** విద్యాలయాలు నైతిక విలువలు కాపాడుతూ, నాణ్యమైన విద్యను అందించాలని, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు సమాజానికి ఉపయోగ పడేలా పలు సేవలు చేసేందుకు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. తీగలగుట్టపల్లి లోని మహాలక్ష్మి కన్వెన్షన్ లో పారమిత విద్యాసంస్థల ఆధ్వర్యంలో స్కూల్ లీడర్ షిప్ కాన్ఫరెన్స్ జరిగింది. మేనేజింగ్ ది చేంజ్ ఇన్ ఎడ్యుకేషన్ అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ, ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతోపాటు ఆటలు,.విజ్ఞానం సాహిత్యం వంటి ఎన్నో అంశాలతో కూడిన సమగ్ర విద్యను అందిస్తున్నారని, అయితే సమాజ సేవ కూడా ఎంతో అవసరమని అన్నారు. కరీంనగర్ జిల్లాలో ప్రైవేటు, ప్రభుత్వ భాగస్వామ్యంతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మేలు చేయాలని సంకల్పించామని తెలిపారు. ప్రభుత్వ ప్రైవేటు ఎంఓయూ లో భాగంగా ప్రైవేట్ పాఠశాలలతో ఒప్పందం చేసుకొని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు టెడ్ ఎడ్, క్రీడలు, కంప్యూటర్ స్విమ్మింగ్ తదితర రంగాలలో శిక్షణ ఇప్పిస్తున్నామని తెలిపారు. ఇందుకు ముందుకు వచ్చిన జిల్లాలోని చాలా ప్రైవేట్ పాఠశాలలు తమ సేవా నిరతిని చాటుకున్నాయని అన్నారు. అనేకమంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా, విజయవంతంగా శిక్షణను అందించాలని తెలిపారు.గతంలో ప్రభుత్వ పాఠశాలను మధ్యాహ్న భోజన భోజన పథకంగా మాత్రమే భావించే వాళ్ళని, ఇప్పుడు ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య ప్రధాన కర్తవ్యంగా మారిందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్నో రకాల సౌకర్యాలను సమకూర్చి ప్రభుత్వ విద్యార్థులను ఉన్నత స్థానంలో నిలిపేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. నిష్ణాతులైన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలో బోధన అందిస్తున్నారని గుర్తు చేశారు. ఇది విద్యారంగంలో సంభవించిన గొప్ప మార్పు అన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు ఏవైనా నైతిక విలువలను కాపాడుతూ నాణ్యమైన విద్యను అందించాలని అన్నారు. జీవితంలో ప్రతి ఒక్కరూ ఎంతోమంది విజేతలను చూసి ఉంటారని, కానీ ఆ విజయం వెనక ఎంతో కృషి పట్టుదల ఉంటుందని అన్నారు. విద్యార్థులు కూడా ఏ పాఠశాలల్లో చదివినా ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని ఆ గమ్యం చేరుకునేలా పట్టుదల, ఏకాగ్రతతో చదవాలని అన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ అందులో పాఠశాల విద్యార్థులు ఆలపించిన గేయాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల చైర్మన్ ప్రసాదరావు, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం బాధ్యులు మధుసూదన్ రావు, యాదగిరి శేఖర్ రావు, యాదగిరి, జిల్లా బాలికల అభివృద్ధి అధికారి కృపారాణి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ టి.ఎస్.వి రమణ, ప్రొఫెసర్లు రాజా రామ్ శర్మ, డాక్టర్ విద్య పాల్గొన్నారు.

## ప్రపంచ మహిళలకు దారి దీపం 'మలాలా


**సీనియర్ లయన్ కెప్టెన్ డా బుర్ర మధుసూదన్ రెడ్డి**



**కరీంనగర్, జులై 12 నినాదం:** తన 10 ఏటనే బాలికలు, మహిళలోకం పట్ల జరిగిన వివక్షకు వ్యతిరేకంగా పోరాడి ప్రపంచ మానవాళి దృష్టిని ఆకర్షించిన పాకిస్థానీ మలాలా యూసఫ్‌జాయ్ నేడు విశ్వ మహిళలకు, ముఖ్యంగా బాలికలకు ప్రేరణ శక్తిగా నిలుస్తున్నదని సీనియర్ లయన్ కెప్టెన్ డా బుర్ర మధుసూదన్ రెడ్డి అన్నారు. నేడు ప్రపంచవ్యాప్తంగా మాలాలా జన్మదినం సందర్భంగా మలాలా దినోత్సవం జరుపుకుంటున్న వేళ స్థానిక నందినీ కాన్వెంట్‌లో, వాల్మీకి విద్యాలయంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, 17వ ఏటనే నోబెల్ శాంతి పురస్కారాన్ని అందుకున్న మలాలా నేడు తన 28వ ఏట ప్రపంచ వ్యాప్తంగా లింగ అసమానతలను రూపుమాపడానికి తన జీవితాన్ని అంకితం చేశారని అన్నారు. ఒక కలం, పుస్తకం, టీచర్ మాత్రమే బాలికల జీవితాలను మార్చగలరా నమ్మే మలాలా తన పోరాటాలతో నిండిన జీవితాన్ని ఉదాహరణగా చూపడం హర్షదాయకమని అన్నారు. సభాధ్యక్షత వహించిన డా: యాదగిరి శేఖర్ రావు మాట్లాడుతూ, నేటి యువత తలరాతను ఏకైక చదువు మాత్రమే మార్చగలదని, విద్యను నమ్మితే పెదరికం పారిపోయి, మంచి గుర్తింపు వస్తుందని అన్నారు. చదువుకుంటే మెతుకు దొరకుతుందని చదువుకుంటేనే బతుకు మారుతుందని చెప్పారు ఇటీవల ఒక యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పట్టా పొందిన డా యాదగిరి శేఖర్ రావును. విద్యార్థుల సమక్షంలో కెప్టెన్ డా బుర్ర మధుసూదన్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యావేత్త కె. సంజీవ రెడ్డి, శాతవాహన లయన్స్ క్లబ్ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ ప్రజలకు ఎప్పుడు అండగా ఉంటా

**కార్యకర్తల సంక్షేమమే బీఆర్ఎస్ లక్ష్యం**
**హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**



**జమ్మికుంట, జులై 12 (నినాదం):** నియోజకవర్గ అభివృద్ధే తన ధ్యేయమని, ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రధాన బాధ్యతగా భావిస్తున్నానని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. శనివారం ఇంటింటికీ మన కౌశిక్ అన్న కార్యక్రమం ద్వారా సీఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ సందర్భంగా ఆయన మాట్లాడారు. నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అండగా నిలవాలని, ఎవరికైనా సమస్య ఉంటే అది నా దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇస్తున్నాను," అని ఎమ్మెల్యే తెలిపారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా లబ్ధిదారులకు కొంత ఆర్థిక ఉపశమనం కలుగుతుందని అన్నారు.కార్యకర్తలతో నిండిన బలమైన పార్టీ బీఆర్ఎస్ కార్యకర్తలు ఎక్కడైనా కష్టాల్లో ఉంటే, వెంటనే అండగా నిలుస్తాం. పార్టీ కార్యకర్తలు మాత్రమే కాదు, వారి కుటుంబ సభ్యులు కూడా మాకు సమానంగా ముఖ్యమైనవారే," అని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి చెప్పారు. ఈ సందర్భంగా జమ్మికుంట మండలం మడిపెల్లి గ్రామానికి చెందిన వొల్లల రవి గారి కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ 2లక్షల ఇన్సూరెన్స్ చెక్కును అందజేశారు.ప్రమాదవశాత్తు మృతి చెందిన కార్యకర్త కుటుంబానికి తన పూర్తి మద్దతు ఎల్లవేళలా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు తక్కళ్లపెల్లి రాజేశ్వర్ రావు,పింగిళి రమేష్ ,సత్యనారాయణ రావు మనోహర్ రావు ,పొనగంటి సంపత్ ,తోట లక్ష్మణ్ ,తిరుపతి రావు పర్లపల్లి రమేష్ ఇల్లందకుంట మండలంలో సరిగొమ్ముల వెంకటేష్ ,చుక్క రంజిత్ ,పోడేటి రామస్వామి కొమురెల్లి ,కుమార్ ,అశోక్ ,మొగిలి, దిలీప్ రెడ్డి ,రాజు ,మహేందర్ రాకేష్ ,ఐలయ్య ,రామ్ స్వరణ్ రెడ్డి జమ్మికుంట మాజి కౌన్సిలర్లు దిలీప్ భాస్కర్ రమేష్ ప్రజాప్రతినిధులు కార్యకర్తలు లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం




**యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పంజాల అరవింద్ గౌడ్**
**యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సీఎం చిత్రపటానికి పాలభిషేకం**

**జమ్మికుంట, జులై 12 (నినాదం):** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నో సంక్షేమ పథకాలను అందిస్తూ రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగిస్తున్నారని యూత్ కాంగ్రెస్ హుజురాబాద్ మండల అధ్యక్షుడు పంజాల అరవింద్ గౌడ్ అన్నారు. బీసీలకు 42 శాతం ప్రకటించడమే కాకుండా అమల్లోకి తీసుకురావడం హర్షించదగ్గ విషయమని అన్నారు. 42 శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పించడం బీసీల కు ఏ రాష్ట్రం చేయని న్యాయం తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ చేయడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. బీసీలకు జరిగిన న్యాయానికి సంతోషంతో మంత్రి పొన్నం ప్రభాకర్ టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం తోపాటు వారికి కృతజ్ఞతలు తెలిపినట్లు పేర్కొన్నారు.హుజురాబాద్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చిన్నాల శ్రీకాంత్, నియోజకవర్గ కార్యదర్శి ఉమ్మడి సందీప్ కమలా పూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దూడ శ్రీకాంత్ నియోజ కవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు రంజిత్ రెడ్డి కమలాపూర్ మండల అధ్యక్షులు బొంకూరి కుమార్ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కుమ్మరి ప్రశాంత్ వీణవంక మండల అధ్యక్షులు కాటిపల్లి అజయ్ హుజురాబాద్ పట్టణ అధ్యక్షులు మోరే అజయ్ నియోజకవర్గ కార్యదర్శి మునిగంటి రాకేష్ మాట్ల రాజేష్ శనిగరపు దినేశ్ సంపత్ పాల్గొన్నారు.

# వరుస దొంగతనాలతో వణుకుతున్న ప్రజలు

**జమ్మికుంట నగల షాపులో అర్ధరాత్రి చోరీ**
**ఘటన స్థలాన్ని పరిశీలించిన క్లూస్ టీం ఏసీపీ మాధవి**
**దొంగలను త్వరలోనే పట్టుకుంటాం.. సీఐ రామకృష్ణ గౌడ్**



**జమ్మికుంట, జులై 11 (నినాదం):** జమ్మికుంట పట్టణంలోని ధనాల కొండయ్య కాంప్లెక్స్ లోని బ్రాండ్ కళ్యాణ్ జ్యువెలర్స్ లో శుక్రవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు గడ్డపారతో షెటర్ ను లేపి షాప్ లో ఉన్న మూడు తులాల బంగారము, నాలుగు కేజీల వెండి ఆభరణాలను దొంగిలించారు. వాటి విలువ సుమారు ఏడు లక్షలు ఉంటుందని షాపు యజమాని భోగి వంశీకృష్ణ తెలిపారు. గత నాలుగు సంవత్సరాలుగా బంగారం షాపును నడుపుతున్నా నని తెలిపారు. శనివారం ఉదయం కాంప్లెక్స్ లో పనిచేసే వర్కర్ చూసి షాపు యజమానికి తెలుపగా, పోలీసులకు సమాచారము అందించారు. జమ్మికుంట పట్టణ సీఐ ఎస్ రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని దొంగతనం జరిగిన తీరును పరిశీలించారు. కరీంనగర్ నుండి వచ్చి న క్లూస్ టీం ఇన్స్పెక్టర్ స్వర్ణ జ్యోతి ఆధ్వర్యంలో ఆధారాలను సేకరించారు. ఘటన స్థలాన్ని హుజురాబాద్ ఏసిపి వాసంశెట్టి మాధవి పరిశీలించారు. డాగ్ స్క్వాడ్ వచ్చి దొంగలు ఎటువైపు నుండి వచ్చారో గుర్తించారు. షాప్ యజమాని పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకొని దొంగలను త్వరలో పట్టుకుంటామని పట్టణ సీఐ తెలిపారు. అలాగే ఈ నెల 10 న రాత్రి కొండూరి కాంప్లెక్స్ లోని మహాలక్ష్మి కిరాణం షాపు షట్టర్ ను గడ్డపారతో పైకి లేపి షాపులో ఉన్న 20వేల రూపాయలను దొంగిలించారు. షాపు యజమాని కొలకాని గణేష్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అదే రోజు రాత్రి శ్రీకృష్ణ వైన్స్ షెటర్ ను గడ్డపారతో లేపడానికి ప్రయత్నం చేశారు. కానీ షట్టర్ పైకి పోకపోవడంతో దొంగలు తమ ప్రయత్నాన్ని విరమించుకున్నట్లు తెలుస్తోంది. గత పది రోజుల క్రితం మండలం లోని సైదాబాద్ గ్రామంలో తాళం వేసి ఉన్న ఇంటిలో పట్టపగలే తాళం పగలగొట్టి ఇంట్లో చొరబడి దొంగతనానికి పాల్పడ్డారు. వరుస దొంగతనాలతో జమ్మికుంట పట్టణ ప్రజలు బెంబే లెత్తుతున్నారు. రాత్రిపూట పోలీస్ గస్తీ పెంచాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. వ్యాపార సముదాయాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోండి.. సిఐ ఒక సీసీ కెమెరా వందమంది పోలీసులతో సమానమని ప్రతిరోజు పట్టణంలో పోలీసులు పకడ్బందీగా గస్తీ తిరుగుతున్నప్పటికీ దొంగతనాలు జరుగుతున్నాయని రాబోయే రోజుల్లో గస్తిని మరింత పెంచుతామని సిఐ రామకృష్ణ గౌడ్ తెలిపారు. లక్షల రూపాయల వ్యాపారం చేసే వ్యాపారస్తులు సీసీ కెమెరాల ఏర్పాటు చేసుకోవాలని పలుసార్లు చెప్పినప్పటికీ వారిలో మార్పు రావడంలేదని ఈరోజు ఈ బంగారం షాప్ లో జరిగిన స్థానంలో ఒక్క సీసీ కెమెరా కూడా లేకపోవడం శోచనీయమని సీసీ కెమెరాలు ఉంటే పోలీసులు దొంగలను పట్టుకునే విషయంలో సహకరిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా వ్యాపారస్తులు తమ షాపులలో సీసీ కెమెరాల ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు.

# బీసీ రిజర్వేషన్ విషయంలో బీజేపీ జాప్యం

**స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం**
**కామారెడ్డి డిక్లరేషన్ లో రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని అమలు చేసిన తెలంగాణ సర్కార్**
**డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి,నగర కాంగ్రెస్**
**బీసీ సెల్ అధ్యక్షులు, బోనాల శ్రీనివాస్**




**కరీంనగర్, జులై 12 (నినాదం) :** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని తెలంగాణ రాష్ట్ర సర్కార్ తీసుకున్న నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, నగర కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నగరంలోని ఇందిరా చౌక్ వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేయడంతో పాటు బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచి సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన పీసీసీ కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి మాట్లాడుతూ, కామారెడ్డి డిక్లరేషన్ లో భాగంగా జాతీయ కాంగ్రెస్ అఖిల నాయకులు రాహుల్ గాంధీ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని ఇచ్చిన హామీని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నాయకత్వంలో తెలంగాణ శాసనసభ, శాసనమండలిలో బిల్లును ప్రవేశపెట్టి తీర్మానం చేయడమే కాక ఆ బిల్లును గవర్నర్ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి పంపడం జరిగింది, కానీ కేంద్రంలోని నరేంద్ర మోడీ సర్కార్ గత 8 నెలలుగా ఈ విషయంలో కాలయాపన చేస్తుంది, ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్గం బీసీలకు రేపు రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ, తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ , రాష్ట్ర మంత్రివర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తు న్నామని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేస్తూ, కేంద్ర మంత్రి బండి సంజయ్ బిజెపి పార్టీ ప్రతినిధులు దేశవ్యాప్తంగా కులగనన జరిపే విధంగా ప్రధాని నరేంద్ర మోడీ పై ఒత్తిడి తీసుకురావాలని, బీసీల పట్ల తమ వైఖరియంతో స్పష్టం చేయాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎండి తాజ్, గడ్డం విలాస్ రెడ్డి, ఎస్ఎస్ మోసిన్, అహమ్మద్ అలీ, పొన్నం శ్రీనివాస్ గౌడ్, రాచకొండ చక్రధర్ రావు, వంగల విద్యాసాగర్, నాగుల సతీష్, నిహాల్, చింతల కిషన్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, బోనాల మురళి, కంకణాల అనిల్ కుమార్ గుప్తా, జమాలుద్దీన్,వీర దేవేందర్,నూనె గోపాల్ రెడ్డి, కుంభాల రాజ్ కుమార్, బొమ్మ ఈశ్వర్ గౌడ్, ముద్దసాని క్రాంతి, రాచర్ల పద్మ, జివిస్ ఆనంద్,మాదాసు శ్రీనివాస్, షాకీర్, కాడె శంకర్, మజీద్, ములుగు ప్రకాష్,మార్గరాజు, శిల్ప, హసీనా, ఇమ్రాన్, స్వప్న శ్రీ, అక్బర్, తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా చెస్ పోటీలు ప్రారంభం

**పోటీలను ప్రారంభించిన డీవైఎస్ఓ, ఒలంపిక్, ఉద్యోగుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు**




**కరీంనగర్, జులై 12 (నినాదం) :** కరీంనగర్ వేదికగా జీనియస్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో డెమొక్రటిక్ చెస్ ఫెడరేషన్ సహకారంతో కరీంనగర్ లోని వీ కన్వెన్షన్ లో శనివారం 3వ ఆల్ ఇండియా జూనియర్, ఓపెన్ చెస్ చాంపియన్షిప్ 2025 పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలకు వివిధ ప్రాంతాల నుంచి సుమారు 600 మందికి పైగా క్రీడాకారులు హాజరయ్యారు. హాజరైన క్రీడాకా రులకు స్విస్ లీగ్ పద్ధతిలో 8 రౌండ్ల వరకు పోటీలను నిర్వాహకులు ఏర్పాటు చేయగా తొలి రోజున నాలుగు రౌండ్ల వరకు పోటీలను నిర్వ హిం చారు. అంతకుముందు ఈ పోటీలను జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి బి శ్రీనివాస్ గౌడ్, ఉద్యోగుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు దారం శ్రీనివాస్ రెడ్డి, సంగం లక్ష్మణ్ , తెలం గాణ ఒలంపిక్ సంఘం సంయుక్త కార్యదర్శి గసిరెడ్డి జనార్దన్ రెడ్డి లు హాజరై జ్యోతి ప్రద్యులను చేసి తొలి ఎత్తును వేసి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ, కరీంన గర్ అంటేనే క్రీడా పోటీల నిర్వహ ణకు, క్రీడా కారులకు నిలయం అని అన్నారు. జాతీయ స్థాయి చెస్ పోటీలకు ఆతిథ్యం ఇవ్వడం గర్వం గా ఉందని పోటీలను ఘనంగా నిర్వహి స్తున్న నిర్వాహకులను ఈ సందర్భంగా వారు అభినం దించారు. చదరంగం క్రీడ విద్యార్థుల మెదస్సు కు పదను పెడుతుందన్నారు. చెస్ లో రాణించిన విద్యార్థులు అన్ని రంగాల్లో రాణిస్తారు ప్రస్తుత కాలంలో విద్యార్థులందరూ విశ్వనాథన్ ఆనంద్, గుకేష్, ప్రజ్ఞానంద్, అర్జున్ ఎరిగేసి, కోనేరు హంపి లాంటి మహోన్నత వ్యక్తులను స్ఫూర్తిగా తీసుకొని ఎదగాలని సూచించారు. జీనియస్ అకాడమీ డైరెక్ట ర్ కోచ్ కంకటి అనూ ప్ కుమార్ మాట్లాడుతూ, అందరి సహకారంతో కరీంనగర్ లో మూడవ సారి ఆల్ ఇండియా స్థాయిలో పోటీలను నిర్వ హించినట్లు తెలిపారు. ఉమ్మడి జిల్లాలో చెస్ క్రీడకు క్రేజీ తెచ్చేందుకే ప్రతి సంవత్సరం పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు సుమారు లక్ష రూపాయల పైగా నగదు పురస్కారాలను అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీనియస్ చెస్ అకాడమీ వ్యవస్థాపకులు కంకటి కనకయ్య, కోఆర్డినేటర్ సృజన్ కుమార్, చీఫ్ ఆర్బిటర్ బొల్లం సంపత్, ఉష టేబుల్ టెన్నిస్ క్రీడా సంఘాల కార్యద ర్శులు భార విద్యాసాగర్, దారం గౌతమ్ రెడ్డి, జిల్లా ప్రైవేట్ వ్యాయామ విద్య ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షులు శ్రీధర్ గౌడ్ లతోపాటు నూనె సాయి కృష్ణ, తాటిపల్లి సతీష్ బాబు, క్రీడాకారులు, తల్లిదండ్రులు , పీఈటీ లు తదితరులు పాల్గొన్నారు.

## షేరలీ బాబా ఉర్సు ఉత్సవాల్లో పాల్గొన్న సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి



**కరీంనగర్, జులై 12 (నినాదం) :** సదాశివపల్లిలోని కేబుల్ బ్రిడ్జి వద్ద గల షేరలీ బాబా ఉర్సు ఉత్సవాలలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కరీంనగర్ లో 62 సంవత్సరాలుగా జరుగుతున్న షేరలీ బాబా ఉరుసు ఉత్సవాలలో కుల మతాలకు అతీతంగా అందరూ పాల్గొని షేరలీ బాబా ఆశీష్యులు పొందడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. దర్గా కమిటి కోరిక మేరకు సుడా నిధులతో ఏర్పాటు చేసిన హైమాస్ లైట్లను నరేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎండి తాజ్,లయక్ కాద్రి, ఇర్ఫాన్, షెహన్నా, అనీఫ్,ఇమ్రాన్, జమీల్,నదీమ్ తదితరులు పాల్గొన్నారు.

## చేయూత పింఛన్లు పెంచేంతవరకు పోరాటం ఆగదు

**భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్**



**కోదాడ/అనంతగిరి,(నినాదం):** అసెంబ్లీ ఎన్నికల సమయంలో వృద్ధులు వితంతువులు వికలాంగులు గీతా కార్మికులకు బీడీ కార్మికులకు ఒంటరి మహిళలకు ఇచ్చే ఆసరా పెన్షన్లు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అదే నెల నుంచి పెంచుతామని చెప్పిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి 18 నెలలు పూర్తి అయినా నేటికీ పింఛన్లు పెంచకపోవడం దురదృష్టకరమని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ అన్నారు .శనివారం అనంతగిరి మండలం వాయిల సింగారం గ్రామంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ ప్రధాన కార్యదర్శి సూర్యాపేట జిల్లా ఇన్చార్జి గడ్డం ఖాసిం రాష్ట్ర మహిళా నాయకురాలు రావి స్నేహలత చౌదరి ల ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు చింత సతీష్ అధ్యక్షతన నిర్వహించిన గ్రామ చేయూత పెన్షన్దారుల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర పాలన పూర్తయిన పింఛన్దారులకు ఇచ్చిన హామీ మేరకు నేటికీ పింఛన్లు పెంచకుండా కాలయాపన చేస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న తీరు దురదృష్టకరమని అన్నారు. ఇచ్చిన హామీ మేరకు సామాజిక పింఛలను అన్నింటిని ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా వెంటనే పెంచాలని డిమాండ్ చేస్తూ పద్మశ్రీ అవార్డు గ్రహీత మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో జరిగే పోరాటానికి భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర కమిటీ పక్షాన సంపూర్ణ మద్దతును తెలియజేస్తున్నామని ఈ మద్దతులో భాగంగానే ఈ నెల 14న సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిర్వహించే చేయూత పెన్షన్ దారుల జిల్లా సదస్సుకు భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి నాయకులు కార్యకర్తలు మరియు చేయూత పెన్షన్ దారులైన వృద్ధులు వితంతువులు వికలాంగులు బీడీ కార్మికులు గీతా కార్మికులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి సొమ్ముతో పేదలకు లబ్ది

**నియోజకవర్గ ఇంచార్జ్ ఒడితెల ప్రణవ్ బాబు**



**కమలాపూర్ జులై 12 (నినాదం న్యూస్)** ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి అందుతున్న సొమ్ము తో పేదలకు లబ్ది చేకూరుతుందని కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఒడితెల ప్రణవ్ బాబు అన్నారు. శనివారం కమలాపూర్ మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో మండలంలోని పలు గ్రామాలకు చెందిన 26 మంది లబ్ధిదారులకు 8 లక్షల 87 వేల 500 రూ విలువచేసే చెక్కులను అందచేశారు. అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ముఖ్యమంత్రి సహాయ నిధి , ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదలకు న్యాయం చేయాలనే ఉద్దేశ్యం తో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు, కల్యాణ లక్ష్మీ చెక్కులు అందిస్తుంటే ఇక్కడ గెలిచిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాత్రం చెక్కులు వచ్చిన వెంటనే పంపిణీ చేయకుండా గడువు తీరిన తర్వాత చెక్కులు పంపిణీ చేస్తున్నారని విమర్శించారు.రాష్ట్రంలో ఏ ఒక్క ఎమ్మెల్యే చెక్కుల పై రాజకీయం చేయడంలేదని ఒక్క కౌశిక్ రెడ్డి మాత్రమే చిల్లర రాజకీయం చేస్తున్నాడని హెద్దేవా చేశారు.కోపం ఏదైనా ఉంటే మాపైన చూసుకోవాలి కాని పేద ప్రజలపైన కాదని హితవుపలికారు.అయినా గడువు తీరిన చెక్కులు పొందిన లబ్ధిదారులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరంలేదని కాంగ్రెస్ పార్టీ మీకు అండగా ఉంటుందని అధికారులతో మాట్లాడామని త్వరలోనే మీకు చెల్లుబాటు అయ్యే చెక్కులు అందిస్తామని తెలిపారు.గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న పార్టీ పేదలకు ఒక్క ఇల్లు మంజూరు చేయలేదని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన18 నెలల కాలంలోనే పేదలకు మొదటి విడుత ఇందిరమ్మ ఇండ్లు పార్టీలకు అతీతంగా మంజూరు చేశామని దింతో పేద ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని కౌశిక్ రెడ్డి ఆది గమనించాలన్నారు.గెలిచినా ఓడినా ప్రజా సంక్షేమం కోసం పని చేస్తున్నామని హుజురాబాద్ నియోజకవర్గానికి కౌశిక్ రెడ్డి ఐరెన్ లెగ్ లాగా తయారయ్యాడని, పనిచేయడం మానేసి సోషల్ మీడియాలో రీల్స్ చేయడం పనిగా పెట్టుకున్నాడని విమర్శించారు.బీజేపీ,బీఆర్ఎస్ ఒక్కటేనని గల్లీలో దోస్తీ చేస్తున్నారని,త్వరలో కౌశిక్ రెడ్డి బీజేపీ లో చేరినా ఆశ్చర్యపోవద్దని జోస్యం చెప్పారు.హుజురాబాద్ లో కాంగ్రెస్ పార్టీ గ్రాఫ్ పెరుగుతుందని అందుకే ప్రతిపక్ష నాయకులు చిల్లర ఆరోపణలు చేస్తున్నారని,ప్రజా పాలనలో పేద వర్గాలకు,ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందుతుంటే కౌశిక్ రెడ్డి ఓర్వలేకపోతున్నారని అన్నారు.? కమలాపూర్ కాంగ్రెస్ లో గ్రూపులు లేవు...కమలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీలోఎలాంటి గ్రూపులు లేవని అందరూ కాంగ్రెస్ కుటుంబ సభ్యులేనని,పార్టీ లైన్ దాటి ఎవరు మాట్లాడొద్దని హెచ్చరించారు.

## బిజెపి పార్టీ ప్రధాన కార్యదర్శులు నియామకం



**కోదాడ/అనంతగిరి(నినాదం):** బిజెపి పార్టీ అనంతగిరి మండల ప్రధాన కార్యదర్శులను శనివారం నియమించారు. గొండ్రియాల గ్రామానికి చెందిన యడ్లపల్లి రామారావు, పాలవరం గ్రామానికి చెందిన మట్టపల్లి సిద్దయ్య ను ప్రధాన కార్యదర్శులుగా నియమిస్తూ పార్టీ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ... తమ నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలతారెడ్డి, మండల అధ్యక్షులు చింతకుంట్ల సతీష్, సీనియర్ నాయకులు వంగవీటి శ్రీను, మాజీ అధ్యక్షులు ఏలేటి వెంకటేశ్వర రెడ్డి లకు ధన్యవాదాలు తెలిపారు.

## జగదీష్ రెడ్డి శాసనసభ సభ్యత్వం రద్దు చేయాలి



**సూర్యాపేట ప్రతినిధి జులై 12( నినాదం)** తన ఫోను టాప్ అయిందని సిటీ అధికా రులు తనకు నోటీసులు ఇచ్చారని , జులై 14 వ తేదిన తాను విచారణకు హాజరై ఆధారాలు సమర్పి స్తానని మాజి డిసిఎంఎస్ చైర్మన్ వి .జానయ్య యాదవ్ అన్నారు. శనివారం గాంధీ నగర్ లోని ఆయన నివాసంలో జరిగిన విలేకరుల సమావే శంలో మాట్లాడుతూ 2023 ఎన్నికలకు ముందు అప్పటి ఉమ్మడి నల్గొండ జిల్లా మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి తనపై కక్ష కట్టి తన ఫోన్ టాపింగ్ చేయించారని తాను బీసీల తరపున ప్రశ్నిస్తున్నాననే విషయాన్ని తట్టుకోలేక తనపై కక్షగట్టి తన ఫోన్ ట్యాప్ చేయించి ఎన్నికలలో తనకు ఓట్లు పడకుండా అడ్డుకున్నారని ఆయన ఆరోపించారు. 2023 ఎన్నికలకు ముందు తనపై వారం రోజుల్లో దాదాపుగా 60 కేసులు పెట్టి పీడియాక్ట్ బనాయించి జైల్లోనే తనను అంతం చేయాలని జగదీష్ రెడ్డి కుట్రలు చేశారని, తాను ప్రజల మద్దతుతో జగదీష్ రెడ్డి కుట్రలను ఎదిరించి నిలిచానని అన్నారు. జగదీశ్ రెడ్డి ఎన్నికలలో ఓడి పోతాడనే భయంతో తన ఫోన్ టాపింగ్ చేయించారని ఆయన ఆరోపించారు. 2023 ఎన్నికలలో అధికారాన్ని అడ్డం పెట్టుకొని అనేక అక్రమాలకు పాల్పడి జగదీశ్ రెడ్డి గెలిచారని ఆయన తెలియజేశారు. 2014లో తెలంగాణ ఉద్యమం పేరుతో గెలిచినటువంటి జగదీశ్ రెడ్డి తర్వాత జరిగిన ఎన్నికల్లో అధికారాన్ని అడ్డం పెట్టుకొని అనేక అక్రమాలకు పాల్పడి గెలిచారని, అభివృద్ధి పేరుతో వేల కోట్లు దోచుకున్నారని ఆయన ఆరోపించారు. జగదీశ్ రెడ్డి తనపై తప్పుడు కేసులు బనాయించి జైల్లో పెట్టడానికి తీవ్రంగా ప్రయత్నించినప్పటికి, తాను ఎన్నికల్లో పోటీ చేశానని అయితే లక్షలాదిమంది తనకు మద్దతు ఇచ్చినప్పటికీ ఓట్లు పడకుండా చేయడానికి తీవ్రంగా ప్రయత్నించి తన అనుచరులను బెదిరించారని ఆయన ఆరోపించారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో జరి గిన ఫోన్ ట్యాపింగ్ పై తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం దర్యాప్తు చేసి జగదీశ్ రెడ్డి పై కేసులను పెట్టి రిమాండ్ కు పంపాలని , శాసనసభ సభ్యత్వం రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ అన్నెపర్తి రాజేష్, కుంభం నాగరాజు, వల్లాల సైదులు యాదవ్, కుంభం వెంకన్న, మీర్ అక్బర్ పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డు అభివృద్ధికి 79.50 లక్షల రూ నిధులు మంజూరు

**-మార్కెట్ యార్డు అభివృద్ధికి 79.50 లక్షల రూ నిధులు మంజూరు**



**కమలాపూర్ జులై 12 (నినాదం) :** కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ యార్డు అభివృద్ధి పనుల కోసం 79 లక్షల 50 వేల రూ నిధుల మంజూరు అయినట్లు వ్యవసాయ కమిటీ మార్కెట్ చైర్మన్ తౌటం ఝాన్సీరాణి రవీందర్ తెలిపారు. శనివారం కమలాపూర్ మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ నుండి విడిపోయి స్వతంత్ర మార్కెట్ గా ఏర్పడిన కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ యార్డులో చైర్మన్ చాంబర్, మీటింగ్ హాల్ లేకపోవడం వలన సిబ్బందికి నిర్మించిన కార్యాలయంలోనే ఇప్పటివరకు నూతనంగా ఏర్పడిన మార్కెట్ కమిటీ కార్యకలాపాలు నిర్వహిస్తున్నామన్నారు.15 ఎకరాల విస్తీర్ణం కలిగిన మార్కెట్ చుట్టూ ఉండబడిన ప్రహరీ గోడ కొంత భాగం గతంలో కుర్షిన బారి వర్షాల వల్ల కూలిపోయిందన్నారు.మార్కెట్ యార్డులో మౌలిక వసతులు లేక ఇబ్బంది పడుతున్న పరిస్థితులలో హుజరాబాద్ నియోజకవర్గకాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఒడితల ప్రణవ్ బాబు దృష్టికి తీసుకెళ్లగా,రాష్ట్ర రవాణా శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్, రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు చొరవతో కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ యార్డుకు రూ 79.50 లక్షల నిధులను తెలంగాణ ప్రభుత్వ వ్యవసాయ , మార్కెటింగ్ శాఖ నుండి మంజూరి చేసారని తెలిపారు. నిధుల మంజూరు కి సహకరించిన రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్ గౌడ్, నియోజకవర్గ ఇన్చార్జి ఒడితల ప్రణవ్ బాబు లకు మార్కెట్ పాలకమండలి తరఫున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్, డైరెక్టర్ లు సముద్రాల కృష్ణ, గట్టు శ్రీధర్, ఆకినపల్లి బిక్షపతి , ఓర్సు తిరుపతి, కెత్తె విజయేందర్ ,జనగాని శివకృష్ణ ,నిగ్గుల లింగయ్య, యాకోబు భాష, చకిలం దయాకర్, కిన్నెర కృష్ణమూర్తి పాల్గొన్నారు.

## యూనియన్ విధానాలను ఉల్లంఘించినందుకు కోటయ్య తొలగింపు

**కోదాడ/అనంతగిరి, (నినాదం):** యూనియన్ యొక్క విధివిధానాలను ఉల్లంగిం చినందుకు డీలర్ కోట య్యను యూనియన్ నుండి తొలగించినట్లుగా అనంత గిరి మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు అంతయ్య తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. శుక్రవారం అనంతగిరి మండలంలో ఎలాంటి ఎన్నిక జరపలేదు నాకు వ్యవసాయ పనులు ఉండటం వలన తాత్కాలికంగా కొన్ని శాఖ పరమైన పనులు అమీనిబాదా డీలర్ కోటయ్యకు అనంతగిరి డీలర్ కుక్కల శ్రీను కు కొన్ని రికార్డు పరమైన పనులు తాత్కాలికంగా మాత్రమే అప్పగించాను. అంతేకానీ వారికి ఎలాంటి అధ్యక్షత ఉపాధ్యక్ష పదవులు ఇవ్వలేదు. ఈ విషయంపై విలేకరులకు వారు తప్పుడు సమాచారం అందించారు. ఆ ఎన్నిక జరగాలంటే మండల డీలర్ల సమక్షంలోనే జరుగుతుంది అన్నారు.

## ప్రభుత్వ పథకాలలో వికలాంగులకు ఐదు శాతం రిజర్వేషన్ కల్పించాలి

**కొత్త ఎంకన్న యాదవ్**




**మిర్యాలగూడ జులై 12 ( నినాదం )** ప్రభుత్వ పథకాలలో వికలాంగులకు హత్య శాతం రిజర్వేషన్లు కల్పించాలి వికలాంగుల హక్కుల పోరాట సమితి నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం శనివారం పట్టణంలోని ఆర్య సమాజ్ మందిర్ లో జరిగింది,ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు దైద సత్యం మాదిగ, వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు కొత్త వెంకన్న హాజరయ్యారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో వికలాంగులకు 6000 రూపాయల ఆసరా పెన్షన్, 4000 రూపాయల చేయూత పెన్షన్ల ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. 2016 వికలాంగుల చట్టం ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు 5% రాజకీయ రిజర్వేషన్ కల్పిస్తామని వికలాంగులకు స్వతంత్ర సంక్షేమ శాఖ ఏర్పాటు చేస్తామని ఊకేదంపుడు ఉపన్యాసాలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కి నేటికి 18 నెలలు గడిచిపోయినప్పటికీ ఏ ఒక్క హామీ అమలు చేయలేదని అసంతృప్తి వ్యక్తపరిచారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలో వికలాంగులకు ఐదు శాతం రిజర్వేషన్ ఇవ్వాలనే జీవో ఉన్నప్పటికీ ఇందిరమ్మ ఇళ్ల లో ఏ ఒక్క వికలాంగుడికి కూడా రిజర్వేషన్ ప్రకారం ఇల్లు అనుమతి ఇవ్వకపోవడం ప్రభుత్వ నిరంకుశత్వానికి నిదర్శనం అని అన్నారు,కొత్తగా పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న పెన్షన్ దారుల కు వెంటనే పెన్షన్ మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 14వ తారీకు సోమవారం నల్గొండ జిల్లా కేంద్రంలోని లక్ష్మీ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన చేయూత పెన్షన్ దార్ల జిల్లా సదస్సుకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, వికలాంగుల ఆత్మ బంధువు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ముఖ్యఅతిథిగా పాల్గొనన్నట్లు తెలిపారు ఈ సదస్సుకు జిల్లాలోని వృద్ధులు వితంతువులు వికలాంగులు ఒంటరి మహిళలు గీతా కార్మికులు బీడీ కార్మికులు యచ్ఐవి బాధితులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.బిజెపి జనరల్ సెక్రెటరీ ఎడ్ల రమేష్, వికలాంగుల హక్కుల పోరాట సమితి మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు చైతన్య, మాజీ కౌన్సిలర్, వెంకటేశ్వర్లు, ఎరుకల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు వజ్రగిరి అంజయ్య, ఎంఐఎం పార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీ సయ్యద్ ఫరూక్,జిల్లా నాయకులు రాచూరి సైదులు పాల్గొన్నారు.

## చెన్నూరు పట్టణ ప్రజలకు గోదావరి ఇసుక ఉచిత రవాణా చేయాలి బి ఆర్ఎస్ డిమాండ్



**చెన్నూరు జులై 12 (నినాదం):** చెన్నూరు పట్టణ ట్రాక్టర్ యాజమాన్యాలకు, డ్రైవర్స్ అండ్ లేబర్స్ చేస్తున్న పోరాటాలకు బి ఆర్ ఎస్ ఇంచార్జీ రాజ రమేష్ ఆధ్వర్యంలో ట్రాక్టర్ యూనియన్ కు మద్దతు గోదావరి లో ఇసుక క్వారీ ఏర్పాటు చేయాలి ట్రాక్టర్ యాజమాన్యాలు, డ్రైవర్స్ అలాగే లేబర్స్ గత ఆరు రోజులుగా ఆందోళన కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు. ఈ ఆందోళన కార్యక్రమాలకు బి ఆర్ ఎస్ పార్టీ పూర్తిస్థాయిలో మద్దతు తెలియజేస్తూ ఈ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలకు గోదావరి ఇసుక లేకపోవడం అనేది అత్యంత బాధాకరము కాంగ్రెస్ ప్రభుత్వాం చెన్నూరు పరిసర ప్రాంతం నుంచి ఇసుకను హైదరాబాద్ వరకు లక్షల లారీలతో కోట్ల రూపాయల దందాను కొనసాగిస్తున్నారు కానీ చెన్నూరు పట్టణంలో ఇండ్లు కట్టుకోవడం కొరకు గోదావరి ఇసుక దొరకడం లేదు ఇక్కడ ప్రజలకు ఎమ్మెల్యేలు మంత్రులు బతుకమ్మ వాగు ఇసుక తెచ్చుకోండి అంటున్నారు బతుకమ్మ వాగులో ఇసుక లేదు మట్టి ఉంది ఆ మట్టితో ఇల్లు కడితే పగిలిపోయే పరిస్థితి ఉంది. ట్రాక్టర్ యాజమాన్యాలు ట్రాక్టర్ల పై ఆధారపడి జీవిస్తున్న వాళ్లకి ఉపాధి కరువైంది. ప్రజలకు నాణ్యమైన నాణ్యమైన ఉస్కెను అందించాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వం పైన ఉంది.ఈ ప్రాంతం లో ఓట్లతో గెలిచిన మంత్రి వివేక్ తక్షణమే స్పందించి సమస్య కు పరష్కారం చేయాలి లేని యెడల తన మంత్రి పదవికి రాజీనామా చేయాలి. చెన్నూర్ నియోజకవర్గం చెన్నూరు పట్టణంలో గత వారం రోజులుగా సమ్మె చేస్తున్న ట్రాక్టర్ యజమానులు, డ్రైవర్లు, కార్మికులకు మద్దతు తెలుపుతూ వారి సమస్య పరిష్కరించకపోతే మంత్రి పదవికి రాజీనామా చేయాలని, చెన్నూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి రాజా రమేష్ డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు ట్రాక్టర్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు....

## కమ్యూనిస్టు యోధుడు దొడ్డ నారాయణ రావు మృతి బాధాకరం



**కోదాడ,(నినాదం):** చిలుకూరు మండల కేంద్రానికి చెందిన సిపిఐ నేత తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డ నారాయణ మృతి బాధాకరమని కోదాడ కాంగ్రెస్ మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు అన్నారు. శనివారం గ్రామంలో నారాయణరావు పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ప్రజాసేవకే జీవితం అంకితం చేసిన వ్యక్తి నారాయణరావు అన్నారు. చిలుకూరు మండల అభివృద్ధిలో నారాయణరావు పాత్ర కీలకమన్నారు. గ్రామ సర్పంచ్‌గా, ఎంపీపీగా,సింగిల్ విండో చైర్మన్ గా, బాధ్యతలు చేపట్టి పదవులకు వన్నె తీసుకొచ్చారని గుర్తు చేశారు. ఆయన ఆశయ సాధనకు నేటి యువత కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బత్తిని హనుమంతరావు, డాక్టర్ నాగబండి శ్రీనివాసరావు, డాక్టర్ లక్ష్మీ ప్రసాద్, వేమూరి విద్యాసాగర్, రావెల కృష్ణారావు, శేషు లు నివాళులర్పించారు.

## కన్స్యూమర్ రైట్స్ ఆర్గనైజేషన్

**-మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నూతన కమిటీ**



**మేడ్చల్ మల్కాజిగిరి, జులై12(నినాదం):** వినియోగదారుల హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం, అవినీతి వ్యతిరేక ఉద్యమం, మహిళలు బాలల రక్షణ, హక్కులపై అవగాహన కల్పించడం వంటి రంగాలలో దేశవ్యాప్తంగా ప్రజాసేవ చేస్తూ ముందుకు సాగుతున్న కన్స్యూమర్ రైట్స్ ఆర్గనైజేషన్ ఇప్పుడు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో నూతన కమిటీని అధికారికంగా ఏర్పాటు చేసింది.ఈ సందర్భంగా సి ఆర్ ఓ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జాతీయ కోఆర్డినేటర్ గోగర్ల శోభన్ బాబు మాట్లాడుతూ ఈ కమిటీ నియామకంతో జిల్లా స్థాయిలో వినియోగదారుల హక్కుల పరిరక్షణ మరింత సమర్థవంతంగా జరగనుంది. ప్రతి మండలానికి, గ్రామానికి వాలంటీర్లు, ప్రతినిధులు ఉండేలా కార్యాచరణ రూపొందించాం. ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించడానికి మండలల వారీగా హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేస్తాం అన్నారు. వినియోగదారుల హక్కులపై అవగాహన మండలాల వారీగా అవగాహన సదస్సులుఫిర్యాదుల స్వీకరణ, పరిష్కారం కోసం లీగల్ సెల్‌మహిళలు, యువత కోసం ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు విద్య, ఆరోగ్యం, పర్యావరణం, అవినీతి నిర్మూలన కార్యక్రమాలు మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లా నూతన కమిటీ సభ్యులు జనరల్ సెక్రటరీ పాతూరి కిరణ్ కుమార్ వర్కింగ్ ప్రెసిడెంట్: టి ఆనంద్ కుమార్, ఉపాధ్యక్షుడు జి చంద్రదీప్‌ట్రెజరర్ దారా కిరణ్, మీడియా కోఆర్డినేటర్లు:డి జీవన్ కిషోర్ , జి సంతోష్. ఇ.సి. సభ్యులు:యశ్వంత్, పరువల్లి అంకాభవాని, సిద్దిడి స్వాతి,ఎగ్జిక్యూటివ్ సభ్యులు:జూలూరి వీకే చైతన్య ,కోనికి శ్రీనివాసరావ్, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ నాగార్జున అలెగందుల నియమితులైనారు.

## వికలాంగుల హక్కుల పోరాట సమావేశాన్ని జయప్రదం చేయండి

**ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్**



**మహదేవపూర్ జులై 12, ( నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండల కేంద్రంలో సోమవారం నిర్వహించే వికలాంగుల హక్కుల పోరాట సమావేశాన్ని జయప్రద చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు 6000, వృద్ధులు వితంతువులకు 4000 పెన్షన్ ఇస్తానని ప్రకటించి మాట మార్చిన నేపథ్యంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు వంశి గౌడ్ నేతృత్వంలో మండల కమిటీని ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రభుత్వంపై పోరాటానికి సిద్ధం కావడానికి సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. వికలాంగులతో పాటు వృద్ధులు, వితంతువులు ఈ సమావేశంలో పాల్గొని విజయవంతం చేయాలని వీరందరికీ ఎమ్మార్పీఎస్ అండగా నిలుస్తుందని ఆయన అన్నారు.

## తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డా కన్నుమూత ...

**-రాజకీయాలకు అతీతంగా కమ్యూనిస్టు యోధుడికి నివాళులు అర్పించిన నాయకులు**



**కోదాడ/చిలుకూరు (నినాదం):** ఉమ్మడి నల్లగొండ జిల్లా సీపీఐ మాజీ కార్యదర్శి, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు, చిలుకూరు మండల ప్రథమ, మాజీ ఎంపీపీ దొడ్డా నారాయణరావు(96) శుక్రవారం రాత్రి మృతి చెందారు. నారాయణరావు మృతి పట్ల కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, మాజీమంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి, కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్, మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన 25 ఏళ్ల పాటు చిలుకూరు సర్పంచ్ గా గ్రామానికి సేవలందించారు. అనంతరం మండల మొదటి ఎంపీపీగా ఎంపికై వరుసగా పదేళ్లు పని చేశారు. అనంతరం కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో చిలుకూరు సొసైటీ చైర్మన్ గా రైతులకు సేవలందించారు. తను నమ్మిన సిద్ధాంతం కోసం జీవితాంతం ప్రజలకు సేవలందించిన నారాయణరావు మరణంపై సీపీఐ నాయకులు సంతాపం తెలిపారు.

## వంగపల్లి పద్మకు తెలుగు వెలుగు సాహితీ పురస్కారం




**కోదాడ, (నినాదం):** కోదాడ పట్టణంలోని బాలాజీ నగర్ ప్రభుత్వ గిరిజన బాలికల కళాశాల వసతి గృహ సంక్షేమ అధికారిగా విధులు నిర్వహిస్తున్న వంగపల్లి పద్మ కు భారతరత్న పీవీ నరసింహారావు తెలుగు వెలుగు సాహితీ వేదిక పురస్కారం వరించింది. శనివారం హైదరాబాద్ చిక్కడపల్లిలోని త్యాగరాయ గాన సభ కళావేదికలో పీవీ నరసింహారావు, ఎన్టీఆర్ జయంతి ఉత్సవాల సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సాహితీ వేదిక వ్యవస్థాపకులు, జాతీయ అధ్యక్షులు పోలోజు రాజకుమార్ చార్యులు చేతులమీదుగా పురస్కారాన్ని అందుకున్నారు. గత పది సంవత్సరాలుగా ఉద్యోగ సామాజిక సేవా రంగంలో చేస్తున్న కృషిని గుర్తించి తెలుగు వెలుగు సాహితీ వేదిక సంస్థ తనకు ఈ అవార్డును అందించినట్లు వంగపల్లి పద్మ తెలిపారు. కాగా పురస్కారం రావడం పట్ల కోదాడ పట్టణ ప్రముఖులు, తోటి ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## నకిలీ విత్తనాల నిందితుడు గోరంట్ల సురేష్ బాబుపై పిడి యాక్ట్ అమలు


**కొముఠం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, జులై 12(నినాదం)** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో నకిలీ పత్తి విత్తనాలు సరఫరా చేయడంలో ప్రధాన నిందితుడిగా ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన గోరంట్ల సురేష్ బాబు పై పిడి యాక్ట్ అమలు చేసినట్లు జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఐపీఎస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, ప్రకాశం జిల్లా ఇంకొల్లు మండలం భీమవరం కు చెందిన గోరంట్ల సురేష్ బాబు (46) అను వ్యక్తి నకిలీ విత్తనాలు సరపరా చేస్తూ పలు కేసుల్లో కీలకమైన నిందితుడిగా వున్నట్లు ఎస్పీ తెలిపారు. పలు సందర్భాల్లో అసిఫాబాద్ జిల్లాలోని చింతలమానెపల్లి మండలం, బెజ్జూర్ మండలం, సిర్పూర్-టి మండలం మరియు అసిఫాబాద్ మండలలో 2018 నుండి 2025 వరకు పలు కేసులు నమోదు చెసినప్పటికి, మళ్లీ అనతికాలంలోనే నకిలీ విత్తనాలను సరపరా చేస్తూ, అమాయకపు ప్రజలను మోసాలు చేస్తూ తీవ్రమైన నేరాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. ఇలాంటి అలవాటు పడిన నిందితుడి వల్ల ప్రజలకు ముప్పు కలుగుతుందనే ఉద్దేశ్యంతో ఇతని నేరాలు శాశ్వతంగా చెక్ పెట్టడానికి పిడి యాక్ట్ అమలు చేసి నిందుతుడిని కౌటాల ఇన్స్పెక్టర్ ముత్యం రమేశ్ ఆధ్వర్యంలో హైదరాబాదు చంచల్ గూడ సెంట్రల్ జైలు తరలించినట్లు తెలిపారు. జిల్లాలో ప్రజలను మోసాల గురిచేస్తూ చట్ట వ్యతి రేక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించబోమన్నారు.

## నేటి సమాజానికి తీరని లోటు



**కోదాడ (నినాదం):** తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కామ్రేడ్ దొడ్డ నారాయణరావు మరణం సమాజానికి తీరని లోటు అని రేస్ విద్యాసంస్థల చైర్మన్ బాణాల వసంత వెంకటరెడ్డి అన్నారు. శనివారం నారాయణ రావు నివాసానికి వెళ్లి వారి పార్థివ దేహం పై పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కమ్యూనిజపు భావజాలాన్ని ప్రజలకు తెలియజేస్తూ వారిలో చైతన్యాన్ని కలిగిస్తూ ఎన్నో సమస్యల పరిష్కారానికి పునాదులు వేశారని, నేటి యువత, నారాయణరావు జీవితాన్ని మార్గదర్శకత్వంగా స్వీకరించి రాజకీయ పునాదులు నెలకొల్పాలని ఆకాంక్షించారు. వారి వెంట సిరికొండ శ్రీనివాస్, మండవ మధు, శివశంకర్ ఉన్నారు.


## జిల్లా కార్యవర్గ సభ్యుడికి ఘన సన్మానం



**మల్లాపూర్, జులై 12 (నినాదం) :** టీయుడబ్ల్యూజే- ఐజెయు జగిత్యాల జిల్లా ఎన్నికల్లో జిల్లా కార్యవర్గ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన నిమిషకవి రాజేష్ ని మల్లాపూర్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎల్లాల జలపతి రెడ్డి, నూతిపల్లి రాజాం, పుంద్ర శ్రీనివాస్ రెడ్డి, కోటగిరి ఆనంద్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు


## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల తీర్మానం చారిత్రాత్మకం

**కాంగ్రెస్ పార్టీ బీసీ నాయకుడుగా ఈ నిర్ణయం సంతోషాన్నిచ్చింది**
**కాంగ్రెస్ నాయకులు కారింగుల అంజన్ గౌడ్**



**కోదాడ,(నినాదం):** స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్,విద్య ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్ తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం అనేది చారిత్రాత్మక నిర్ణయమని కాంగ్రెస్ నాయకులు కారింగుల అంజన్ గౌడ్ అన్నారు. స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్, విద్య ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్ తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలపగా ఈ నిర్ణయం పై శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు... 1 లక్ష మంది ప్రభుత్వ ఉద్యోగులతో కుల గణన చేయటం జరిగిందన్నారు. కేంద్రం సైతం జన గణన లో కుల గణన కూడా కలపడం రాష్ట్ర ప్రభుత్వ కష్టానికి, నిబద్ధతకు గుర్తింపు దక్కిందన్నారు. బీసీ రిజర్వేషన్ కోసం మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి చేసిన కృషి కోదాడ నియోజకవర్గంలోని ప్రతి బీసీ బిడ్డ గుర్తుంచుకుంటారని ఆయన తెలిపారు.రిజర్వేషన్ అమలు విషయంలో కేంద్రం రాజ్యంగా సవరణ చేయాలని అన్నారు. మున్సిపల్,పంచాయతీ ఎన్నికల లో రిజర్వేషన్ బీసీ లకు రాజకీయ ఎదుగుదలకు ఒక గొప్ప అవకాశమని, ముఖ్యమంత్రి అగ్ర వర్ణాలకు చెందిన బీసీ పక్షపాతి పథకాలు, కార్యక్రమాలు అమలు చేస్తున్నారని తెలిపారు. .కాంగ్రెస్ ప్రభుత్వం లో బీసీ ఎస్సీ ఎస్టీ లకు ఎన్నో కార్యక్రమాలు అమలు చేయడం జరిగిందని, రాహుల్ గాంధీ,రేవంత్ రెడ్డిఎన్నికల్లో ఇచ్చిన హామీకి అనుగుణంగా నేడు బీసీ రిజర్వేషన్ తీసుకొచ్చారని, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ 42 శాతం రిజర్వేషన్ అమలు కానుందన్నారు. గత ఎన్నికల్లో సైతం బీసీ ఎస్సీ ఎస్టీ లకు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయటానికి బీ ఫాం లు ఇచ్చి పెద్ద పీట వేయటం జరిగిందని తెలిపారు. గతంలో తమిళనాడుకు ఇచ్చిన రిజర్వేషన్ సవరణ తెలంగాణకు కూడా అమలు చేయాలన్నారు. బీసీ రిజర్వేషన్ కమిటీ, ఉప సంఘం, సభ్యులు, మంత్రులు, క్యాబినెట్ సభ్యులు,ముఖ్యమంత్రికి బీసీ ల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. గురువారం రోజు బీసీ లకు ఒక సంతోషకరమైన, మరపు రాని రోజు అని అంజన్ గౌడ్ పేర్కొన్నారు.

## కూన అజయ్ మృతి బాధాకరం



**చింతపల్లి,జులై 12(నినాదం)** మండలంలోని గొల్ల పల్లి గ్రామ పరిధి లోని సమైఖ్య నగర్ కాలనీకి చెందిన కూన అజయ్ మృతి బాధాకరమని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి అన్నారు.సమైక్య నగర్ లో విద్యుత్ ఘాతంతో మృతి చెందిన అజయ్ మృతదేహానికి పూల మాల వేసి నివాళు లర్పించారు.అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ ఘాతంతో మృతి చెందిన అజయ్ కుటుంబాన్ని ప్రభుత్వం పరంగా ఆదుకోవాలని కోరారు.అజయ్ మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## బిఆర్ఎస్ నాయకుల పై మంత్రి కక్షపూరిత కేసులు



**మంథని జూలై 12( నినాదం):** మంథని నియోజకవర్గం లో బి అర్ ఎస్ నాయకుల పై మంత్రి శ్రీదర్ బాబు కక్ష పూరితంగా కేసులు పెట్టిస్తున్నాడని ముత్తారం బి అర్ ఎస్ మండల శాఖ అద్యక్షుడు పోతుపేద్ది కిషన్ రేడ్డి ఒక ప్రకటనలో అరోపించారు. ఈ సందర్భంగా అయన మాట్లడుతూ ఇద్దరు ప్రేమికుల విషయంలో రామగిరి ,పేద్దపల్లి ఎస్ ఐ లు అమ్మాయి మేడలో ఉన్న తాలిని కమాన్ పూర్ పోలీస్ స్టేషన్ లో లాగి పడేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఇద్దరు మేజర్లు వివహం చేసుకుంటే పోలీస్ లకు వచ్చే నష్టమేంటని ఈ విషయం లో పూదరి సత్యనారాయణ ను అరేస్ట్ చేయడం వేనుక మంత్రి కుట్రలో బాగమేనని అరోపించారు. మంత్రి శ్రీదర్ బాబు మేనిపేస్టో కమిటి చైర్మేన్ గా ఆరు గ్యారంటీలు 420 హమీలు ప్రకటించి వాటిని అమలు చేయకుండా ప్రజలను పక్కదారి పట్టించడానికి బీ అర్ ఎస్ నాయకుల పై అక్రమ కేసులు పేట్టిస్తున్నారని మంత్రి ఉన్నాడనే అతి ఉత్సహంతో పోలిసులు ప్రతిపక్ష నాయకుల పై కేసులు బనాయిస్తున్నారని అయన పేర్కోన్నారు.గాందీ జీ కలలను కాంగ్రేస్ ప్రబుత్వం కాలురాస్తుందని అదికారం లోకి వచ్చి 18 నేలలు అయినప్పటికి స్థానిక ఎన్నికలు నిర్వయించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని దాంతో గ్రానమాల అబివృద్ది కుంటుపడుతుందని అన్నారు. అదికారం లోకి వచ్చినా రోజు నుండి మాజీ సి యం కేసిఅర్ మాజీ మంత్రి కేటిఅర్ లను తిట్టడమే పనిగా పేట్టుకుని అబివృద్దీ ని మరిచారని అరోపించారు. బీ అర్ ఎస్ నాయకుల పై అక్రమ కేసులు పేట్టడం మానుకోని ఇచ్చినా హమీలను గ్యారంటీలను అమలు చేయలేక పోతే రాబోయే రోజులలో ప్రజలే తగినా గుణ పాటం చేప్తరని మాజీ యంపిపిలు అత్తే చంద్రమౌళి జక్కుల ముత్తయ్య మాజీ సింగల్ విండో చైర్మేన్ గుజ్జుల రాజీరేడ్డి మాజీ వైస్ యంపిపి సుదాటి రవిందర్ రావు ప్రకటనలో పేర్కోన్నారు.

# ఏసీబీ అధికారులకు చిక్కిన మరో అవినీతి చేప

**ఉప ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలి**
**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల ప్రతినిధి, జూలై 12, (నినాదం):** జిల్లాలో ఆదివారం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర ఆబ్కారీ-మద్యనిషేధ, పర్యాటక, సాంస్కతిక శాఖ మంత్రి-జిల్లా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ, శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి దామోదర రాజనరసింహ ల పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో డి.సి.పి. ఎ. భాస్కర్ తో కలిసి అన్ని శాఖల జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రులు పర్యటించనున్నారని, అధికారులు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఈ నెల 13వ తేదీన 11.10 గంటలకు లక్షెట్టిపేట మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభిస్తారని, మధ్యాహ్నం 12 గంటలకు అధికారులు, అనధికారులతో సమావేశమై 12.10 ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి వారితో కలిసి భోజనం చేస్తారని, మధ్యాహ్నం 2 గంటలకు దండేపల్లి మండలం రెబ్బెనపల్లి గ్రామంలో ఇందిరా మహిళా శక్తి సోలార్ ప్రాజెక్టు (పైలెట్ ప్రాజెక్టు)కు శంఖుస్థాపన చేసి, బహిరంగ సభలో పాల్గొంటారని తెలిపారు. హాజీపూర్ మండలం గుడిపేటలోని ప్రభుత్వ వైద్య కళాశాలను సందర్శిస్తారని తెలిపారు. హాజీపూర్ మండలం వేంపల్లిలో ఇండస్ట్రియల్ పార్క్ శంఖుస్థాపన చేసి ప్రజలతో మాట్లాడతారని తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి, ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, మాత శిశు కేంద్రాన్ని సందర్శిస్తారని తెలిపారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ, ప్రముఖుల బందోబస్తు ఏర్పాట్లు, మంచిర్యాల రాజస్వ మండల అధికారి కార్యక్రమాలను పర్యవేక్షించాలని, జిల్లా పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో రహదారులు, గ్రామీణ రహదారుల మరమ్మత్తులు, రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో ప్రధాన రహదారుల అభివృద్ధి, వేదిక, మైక్ ఏర్పాట్లు చేయాలని తెలిపారు. టి.జి.ఎం.ఐ.డి.సి. ఆధ్వర్యంలో నిర్మాణ పనుల పర్యవేక్షణ, అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, టి.జి.ఐ.ఐ.సి. జోన్ మేనేజర్ పరిశ్రమల సమన్వయం, పారిశ్రామిక మౌలిక సదుపాయాలు, శంకుస్థాపన సంబంధిత ఏర్పాట్లు, హాజీపూర్, లక్షెట్టిపేట, దండేపల్లి మండలాల తహసిల్దార్లు బృందంగా పని చేసి వాహనాల పార్కింగ్ స్థలంలో ఇబ్బందులు లేకుండా చూడాలని, ఆయా మండలాల మండల పరిషత్ అభివృద్ధి అధికారులు 15 నుండి 30 వరకు నీటి ట్యాంకర్లను అందుబాటులో ఉంచాలని తెలిపారు. అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ఎలాంటి అగ్ని ప్రమాదాలకు తావు లేకుండా ముందస్తు ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని, అగ్ని నిరోధకాలు, ఫైర్ ఇంజన్లను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. ఆబ్కారీ -మద్య నిషేధ శాఖ ఆధ్వర్యంలో నిబంధనలను అమలు చేయాలని, పంచాయతీ శాఖ ఆధ్వర్యంలో పారిశుద్ధ్యం, మౌలిక సదుపాయాల కల్పన, వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్యులు, సిబ్బంది నిర్ణయించి వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, 2 అంబులెన్సులను అందుబాటులో ఉంచాల ని, కార్డియాలజీ నిపుణునితో కూడిన ఒక అంబులెన్స్ ను కాన్వాయ్ లో ఉంచాలని, రెడ్ క్రాస్ సొసెటీ ఆధ్వర్యంలో రక్త నిధి కేంద్రంలో రక్త నిల్వలను అందుబాటులో ఉంచాలన్నారు.

## మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపిన మాజీ మంత్రి



**ధర్మారం జులై 12 (నినాదం)** మండలంలో తుంగతుర్తి గ్రామానికి చెందిన పారిశుధ్య కార్మికుడు ఆకుల రాజయ్య ఇటీవల పారిశుద్ధ్య కార్మికులకు రావలసిన జీతాల విషయంలో ధర్నా చేస్తున్న సమయంలో గుండెపోటుతో మరణించిన విషయం తెలిసిందే. రాజయ్య కుటుంబాన్ని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఈరోజు పరామర్శించి కుటుంబీకులకు పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు నెలల నుంచి జీతభత్యాలు ఇవ్వకపోవడంతో రోడ్డుపైకి ఎమ్మార్వో ఆఫీస్ వద్ద ధర్నా చేసి ఆవేదనకు లోనై రాజయ్య హఠాత్ గా గుండె పోటుతో మృతి చెందాడని అన్నాడు. ఇప్పటివరకు మృతుని కుటుంబానికి ప్రభుత్వ అధికారులు కానీ ఇక్కడ ఉన్న మంత్రి కానీ వచ్చి మన ధైర్యం ఎంపీ వారికి ప్రభుత్వం తరఫున ఆర్థిక సహాయాన్ని గాని ఎలాంటి హామీ ఇవ్వకపోవడం, గమనార్హం అని ఈ సందర్భంగా ఆయన అన్నాడు. ఇప్పటికైనా రాజయ్య కుటుంబానికి ఆదుకోవాలని ఆ కుటుంబానికి న్యాయం జరిగే వరకూ బి ఆర్ ఎస్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

....మాజీ వైస్ ఎంపీపీ కి పరామర్శ.......

మాజీ వైస్ ఎంపీపీ మేడవేని తిరుపతి తండ్రి చిన్నయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో చనిపోగా ఆయన కుటుంబానికి ఈరోజు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ వారి ఇంటికి వెళ్లి ప్రగాఢ సానుభూతి తెలియజేశాడు. . ఆయన వెంట పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు కార్యకర్తలు ఉన్నారు.

## మంత్రులు కోమటిరెడ్డి పొన్నం పర్యటనలో బగ్గుమన్న కాంగ్రెస్ వర్గ విభేదాలు

**నల్లగొండ ప్రతినిధి జూలై 12 ( నినాదం)** మాడుగుల పల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ భవన ప్రారంభంతోపాటు సమీకృత మండల కార్యాలయం కార్యాలయాల భవన సముదాయ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనేందుకు మాడుగులపల్లి మండల కేంద్రానికి వచ్చిన మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి పొన్నం ప్రభాకర్ ల సాక్షిగా మండల కాంగ్రెస్ పార్టీలో నివురు గప్పిన నిప్పులా ఉన్న వర్గ విభేదాలు ఒక్కసారిగా భగ్గుమన్నాయి. కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పటినుండి ప్రస్తుతం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా కొనసాగుతున్న గడ్డం వేణుగోపాల్ రెడ్డి తోపాటు తన అనుచర గణం మంత్రుల పర్యటనలో ఎక్కడ కనిపించకపోవడంతో కాంగ్రెస్ శ్రేణులు గుసగుసలాడుకుంటున్నారు. శనివారం మాడుగుల జరిగిన మంత్రుల పర్యటనలకు నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని 10 గ్రామ పంచాయతీలకు చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు పార్టీ శ్రేణులు, మిర్యాలగూడ నియోజకవర్గం పరిధిలోని 13 గ్రామ పంచాయతీలలోని మెజార్టీ గ్రామాలకు చెందిన మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎవరు కనిపించకపోవడం విశేషం. గతంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన సందర్భంగా వేరువేరుగా కార్యక్రమాలు కొనసాగించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అదే గ్రామపంచాయతీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనకపోవడం విశేషం. స్థానిక సంస్థల ఎన్నికలు దగ్గర పడుతున్న సమయంలో ఒకపక్క కాంగ్రెస్ పార్టీ అధిష్టానం స్థానిక ఎన్నికల పోరుకు కార్యకర్తలను ఏకతాటిపై తెచ్చేందుకు ఏర్పాటు చేస్తుండగా అందుకు విరుద్ధంగా మండలంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా వ్యవహరిస్తుం డడంతో పార్టీ సామాన్య కార్యకర్తలు అభిమా నులు ఆందోళన చెందుతున్నారు. నాగార్జున సాగర్ నియోజకవర్గంలోని 10 గ్రామపంచా యతీలు నల్లగొండ నియోజకవర్గం లోని ఐదు గ్రామపంచాయతీలు మిర్యాలగూడ నియోజ కవర్గంలోని 13 గ్రామపంచాయతీలు మొత్తం 28 గ్రామపంచాయతీలతో ఏర్పాటు చేసిన మాడుగులపల్లి నూతన మండలంలో మూడు గ్రూపులు ఆరుగురు నాయకులు అన్నచందంగా అధికార పార్టీ నాయకుల వ్యవహార శైలి కొనసాగుతుంది. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం, స్థానిక ఎమ్మెల్యేలు, మంత్రి సమన్వయం చేయకపోవడంశోచనీయమన్నారు.


## చెట్లు నరికారు.. తొలగించడం మరిచారు



**మంథని జూలై 12 ( నినాదం)** విద్యుత్ సరఫరా కి చెట్లు అంతరాయం కలిగి స్తున్నాయని నెపంతో భారీ వృక్షాలను నరికి అలాగే వదిలేసిన విద్యుత్ శాఖ


వివరాల్లోకి వెళితే మంథని పట్టణంలో మున్సిపల్ కార్యాలయానికి వెళ్ళే దారిలో ఓ బ్యాంకు ఎదురుగా ఉన్న చెట్లు కరెంట్ వైర్లను తగిలి నిత్యం విద్యుత్ సరఫరా లో ఇబ్బంది కలుగుతుంది. దీంతో ఆ చెట్లను రెండు రోజుల క్రితం నరికి వేసిన కరెంట్ సిబ్బంది వాటిని రహదారి పైనే ఉంచారు. దీంతో వాహన దారులకు తీవ్ర ఇబ్బంది కలుగుతుంది. మున్సిపల్ కార్యాలయానికి నిత్యం ఎంతో మంది వచ్చి వెళుంటారు. దీంతో వాహన దారులకు ఇబ్బంది కలుగుతుంది. ఇప్పటికైనా సదరు అధికారులు నరికిన చెట్లను తొలగించి రహదారి వెళ్లేలా చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## ధర్మారం ఎస్సైగా ప్రవీణ్ కుమార్



**ధర్మారం జులై 12 (నినాదం) :** ధర్మారం నూతన ఎస్సైగా ఎం ప్రవీణ్ కుమార్ ఈరోజు పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఇంతవరకు పనిచేసిన శీలం లక్ష్మణ్ బదిలీ కాగా ఈరోజు ప్రవీణ్ కుమార్ ఇక్కడ పదవి బాధ్యతలు చేపట్టారు.

## తగ్గుముఖం పట్టిన గోదావరి



**మహాదేవపూర్ జులై 12, (నినాదం):** జయశంకర్ భూ పాల పల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్ వద్ద గోదా వరి తగ్గుముఖం పట్టిం ది. గత వారం రోజులుగా ఎగువన ఉన్న మహారాష్ట్రలో భారీ వర్షాలకు ప్రాణహిత నది ఉప్పొంగి ప్రవహిస్తుండటంతో భారీగా వరద నీరు వచ్చి చేరింది. కాగా శనివారం కాస్త తగ్గి 4,40,420 క్యూసెక్కుల నీరు ఇన్ఫ్లో వస్తుండగా బ్యారేజ్ 85 గేట్లు ఎత్తి అదే స్థాయిలో దిగువకు వదులుతున్నట్లు ఇరిగేషన్ శాఖ అధికారులు తెలిపారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, జూలై 12 (నినాదం)** పెద్దమందడి మండలం దొడగుంటపల్లి గ్రామానికి చెందిన యుగేందర్ రెడ్డి గత వారం రోజుల క్రితం తమిళనాడు రాష్ట్రంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ క్రమంలో శనివారం గ్రామంలో నిర్వహించిన దశదిన కర్మ కార్యక్రమానికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా మృతుడు యుగేందర్ రెడ్డి చిత్రపటానికి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి రోడ్డు ప్రమాదానికి గల కారణాలను మృతుడి తండ్రి రాంరెడ్డిని అడిగి తెలుసుకున్నారు.మృతుడు యుగంధర్ రెడ్డి కుటుంబానికి సంబంధించి సహాయ, సహకారాలు అందించేందుకు తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే వారి కుటుంబానికి భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు అశోక్ కుమార్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, రాచూరి రాజశేఖర్ శెట్టి, శేఖర్ రెడ్డి, నరేందర్ గౌడ్, సుజీవన్ రెడ్డి, సాయన్న, గోపాల్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న మొబైల్ అందజేత

**చెన్నూరు జూలై 12(నినాదం న్యూస్):** కాగజ్ నగర్ కి చెందిన స్వప్న చెన్నూర్ లో ఒక హాస్టల్లో ఉంటూ చదువుకుంటున్న తన కొడుకుని చూడడానికి వచ్చి తిరిగి వెళుతున్న క్రమంలో ఆటోలో తన మొబైల్ ని మర్చిపోగా డ్రైవర్ నిజాయితీగా స్థానిక చెన్నూర్ పోలీస్ స్టేషన్లో బాధితురాలికి మొబైల్ ఫోన్ అందించడం జరిగింది ఈ సందర్భంగా తన నిజాయితీకి మెచ్చుకొని ఆటో డ్రైవర్ కు అభినందలు తెలిపిన సిఐ దేవేందర్ రావు..

## నోటీసులు ఇవ్వకుండా భూములు ఎలా కొలుస్తారు

**-తాసిల్దార్ ను ప్రశ్నించిన ఉప్పట్ల, పోతారం రైతులు**





మంథని జూలై 12( నినాదం) భూములను రెవెన్యూ అధికారులు కొలవాలంటే ముందుగా ఆ భూమి పక్కనున్న రైతులకు నోటీసులు ఇవ్వాల్సి ఉండగా అలా ఇవ్వకుండా తమకు ఇష్టమైన వారి కోసం భూములను సర్వేలను తీసుకొని వచ్చి మంథని తాసిల్దార్ కొలిపించడం ఏమిటని ఉప్పట్ల, పోతారం గ్రామ రైతులు కారంగుల సురేష్ బడికల సతీష్ లు ప్రశ్నించారు. శనివారం మంథని ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మంథని మండలం నాగారం రెవెన్యూ గ్రామ శివారులో గల సర్వేనెంబర్ 147 లో ఉన్న 12 ఎకరాల భూమిలో మూడు ఎకరాలను పోతారం గ్రామానికి చెందిన జాగిరి సదానందం యాదవ్ కొనుగోలు చేసిన వెంటనే ఆ భూమిని పక్కనున్న రైతులకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా మిట్ట మధ్యాహ్నం జాగిరి సదానందం యాదవ్ కారులో వచ్చి ఎలా పక్కనున్న భూముల యజమానులకు సమాచారం ఇవ్వకుండా తాసిల్దార్ ఎలా కొలుస్తారని వారు ప్రశ్నించారు. మంథని మండలంలో అనేకమంది రైతులు అనేక సమస్యల కోసం ఎమ్మార్వో కు దరఖాస్తు చేసుకున్న ఇప్పటివరకు ఏ రైతుల భూముల్లో తాసిల్దార్ సర్వే చేయలేదని కానీ కేవలం జాగిరి సదానందం యాదవ్ భూమిని మాత్రమే ఎందుకు కొలువాల్సి వచ్చిందో తెలుపాలన్నారు. పక్కనే ఉన్న బడికల మల్లయ్య, బడికలు ఎల్లయ్య భూములలో వ్యత్యాసాలు ఉన్నాయని అర్జీ చేసుకున్న కూడా ఇప్పటివరకు మోకా ఇంక్వైరీ చేయలేదన్నారు. కేవలం సదానందం భూమిని మాత్రమే కొలిచి తమలాంటి పేద రైతులను పట్టించుకోవడం బాధాకరంగా ఉందన్నారు. మంత్రి మండల తాసిల్దారుగా రైతులందరికీ ఒకే రకంగా చూడాల్సి ఉండగా కొంతమంది రైతులకు సంబంధించిన భూమి శ్రీపాద బైపాస్ లో కోల్పోతుండగా వారికి నాలా కన్వెన్షన్ చేయడం జరిగిందన్నారు. గతంలో రామగుండంలో తాసిల్దారుగా పనిచేసిన సమయంలో సర్టిఫికెట్లను సైతం తారుమారు చేసి ఆ బాధితులకు తీరని అన్యాయం చేశారన్నారు. ఒక్క సదానందం భూమిని ప్రత్యేకంగా కొలవడంలో ఆంతర్యం ఏమిటో చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు బుద్దార్థి సత్తయ్య భూపతి నరేష్ లు ఉన్నారు.

## పుట్ట మధూకర్ అనుచిత వ్యాఖ్యలు హాస్యాస్పదం - కాంగ్రెస్ పార్టీ నాయకులు



**మంథని టౌన్ జూలై 12 (నినాదం):** ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పై బీఆర్ఎస్ నాయకుడు పుట్ట మధుకార్ చేసిన అనుచిత వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయనీ తీవ్రంగా ఖండిస్తున్నామని కాంగ్రెస్ పార్టీనాయకులుఅన్నారు.శనివారం మంథని పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆయిలి ప్రసాద్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆయిలి ప్రసాద్ , ఒడ్నాల శ్రీనివాస్ , కొత్త శ్రీనివాస్, కొండ శంకర్, ఆకుల కిరణ్ ,బూడిద శంకర్, ఆరెల్లి కిరణ్ గౌడ్ మాట్లాడుతూ పుట్ట మదుకర్ అనేవాడు ప్రజల కోసం కాదు, తన రాజకీయ ఉనికికోసమేఆరాటపడుతున్నాడని అన్నారు.మంత్రి శ్రీధర్ బాబు చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక ఎక్కడ నా రాజకీయ జీవితం గల్లంతవుతుందోననే భయంతో అర్ధరహిత ఆరోపణలు చేస్తున్నారని అన్నారు..ప్రజలకు ఉపయోగపడే మార్గంలో వ్యవహరించాల్సిన బాధ్యత అతనిపై ఉంది. కానీ ఆయనకు అభివృద్ధిపై లేశమాత్రమైన ఆసక్తి లేదని మండిపడ్డారు. ఇటీవల రామగిరి మండలంలోని నాగపెల్లి గ్రామంలో చోటు చేసుకున్న ప్రేమవివాహ జంట ఘటనలో బీఆర్ఎస్ నాయకుడు పోలీసులతో దురుసుగా ప్రవర్తించిన విషయాన్ని రాజకీయంగా వాడుకుంటూ మంత్రి శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబులపై నిందలు వేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఒకప్పుడు నువ్వు ఎంపీపీ, జెడ్పీ చైర్మన్గా ఉన్నావు రాజ్యాంగ విలువల పట్ల నీకు బాధ్యత ఉందా అని ప్రశ్నించారు. పోలీసులపై దురుసుగా ప్రవర్తించడం ఏ విధంగానూ సమర్ధించదగినది కాదని. శాంతి భద్రతలను కాపాడ వలసిన బాధ్యత పోలీసులపై ఉంది అని తెలిపారు. గత పాలనలో బీఆర్ఎస్ నాయకుల తీరుతో గ్రామాల్లో అలజడి వాతావరణం నెలకొన్నదని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో ప్రజలు శాంతియుతంగా జీవిస్తున్నారని గుర్తుచేశారు.ఇప్పుడు ఈ ప్రాంత ప్రజలు అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నారు. మీ రాజకీయ జీవితం ఎక్కడ గల్లంతవుతుందోనని భయంతో పదేపదే శ్రీధర్ బాబు పేరును జపించకపోతే మీ పబ్బం గడవదన్న విషయం మీకే తెలుసు అంటూ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎద్దేవా చేశారు. మరోసారి మంత్రి శ్రీధర్ బాబు పై ,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు లపై అసత్యపు ఆరోపణలు చేస్తే దానికి సమాధానం రెట్టింపులోఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీనాయకులు,ప్రజాప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## గ్రామీణ స్వచ్ఛ సర్వేక్షన్ ప్రారంభం



**సుల్తానాబాద్, జూలై 12(నినాదం):** స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ -2025 లో భాగంగా కేంద్ర బృందం శనివారం పెద్దపల్లి జిల్లాలో 20 గ్రామ పం చాయతీ లు సర్వే నిర్వహించా రు. స్వచ్ఛ భారత్ కి సంబంధించిన అంశాలపై పారిశుద్ధ్య సర్వే చేశా రు.ఈ సర్వేలో సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి తో పాటు మండలంలో 16 గృహాలను, ప్రభుత్వ సంస్థలు స్కూల్, అంగన్వాడీ, గ్రామ పంచాయతీ, అంగడి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,సామూహిక మరుగుదొడ్డి, సెగ్రిగేషన్ షెడ్ మొదలైన వాటిపై సర్వే చేశారు. ఈ కార్యక్రమంలోజిల్లా పంచాయతీ అధి కారి వీర బుచ్చయ్య,జిల్లాగ్రామీణాభివృద్ధిఅధికా రి కాళిందిని,మండలపరిషత్ అభివృద్ధి అధికారి, దివ్యదర్శన్ రావు, స్వచ్ఛ భారత్ సమన్వయకర్త లు, గ్రామ పంచాయతీ కార్యదర్శి,లచ్చయ్య, గ్రా మ పంచాయతీ సమన్వయకర్తలు, స్వశక్తి మహి ళలు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## రూ.90వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ పిఆర్ ఏఈ జగదీష్

**నిత్యం ఏసీబీ ట్రాప్ అవుతున్న మారని అధికారులు**



**కాల్వ శ్రీరాంపూర్ (సుల్తానాబాద్), జూలై 12(నినాదం):** పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో శనివారం రహదారిపైనే కాంట్రాక్టర్ 90 వేల రూపా యలుసీసీ రోడ్డు పనులకు లంచం తీసుకుంటుం డగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టు బడడం కలకలంలేపింది. పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా ఏసీబీ అధికారులు వరస దాడులు నిర్వహిస్తున్న కొందరు ఉద్యోగులు మాత్రం ఎలాంటి చలనం లేకుండా పోయింది.లక్షల్లో జీతాలు తీసుకున్న అక్ర మ సంపాదినేధ్యేయంగా వివిధ పనులకు ప్రభు త్వ కార్యాలయం వస్తున్న బాధితులను పట్టిపీడి స్తున్నారు. శనివారం పెద్దపల్లి జిల్లా ఓదెలమండ లానికి చెందిన కాంట్రాక్టర్ కావేటి రాజు కాల్వ శ్రీ రాంపూర్ మండలంలోని వెన్నంపల్లి గ్రామంలో ఇటీవల 15 లక్షల రూపాయలతో సిసి రోడ్డు ప నులు చేశారు. సదరు పనుల బిల్లుల కోసం ఏఈ జగదీష్ రూ.90వేలు డిమాండ్ చేయడంతో బాధి తుడు ఏసీబీ అధికారులను సంప్రదించాడు. ఏసీ బీ అధికారులను సూచన మేరకు కాల్వ శ్రీరాంపూ ర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసు పత్రి ప్రక్కన ఉన్న ప్రధాన రహదారిపై కాంట్రాక్టర్ కావేటి రాజు 90 వేల రూపాయలు ఏఈ జగదీష్ కు ఇస్తుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు.

## ప్రమాదవశాత్తు చెరువులో పడి ఫొటోగ్రాఫర్ మృతి



**కోదాడ/రూరల్ (నినాదం):** ప్రమాదవశాత్తు చెరువులో పడి ఫోటోగ్రాఫర్ మృతి చెందిన సంఘటన కోదాడ మండలం కాపుగల్లు గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన గుగ్గిళ్ళ కరుణాకర్ కు ఏడు సంవత్సరాల క్రితం వివాహమైంది. వృత్తిరీత్యా కరుణాకర్ ఫోటోగ్రాఫర్ గా పనిచేస్తున్నారు. వివాహమైన కొద్ది రోజులకే భార్యాభర్తల మధ్య మనస్పర్ధలు రావడంతో విడాకులు తీసుకున్నారు. కరుణాకర్ తన తల్లి వద్ద ఉంటున్నాడు. ఈనెల 10వ తారీఖున బహిర్ భూమికి ఇంటి నుండి వెళ్లి గ్రామ శివారులో ఉన్న కొండలమ్మ చెరువు వద్దకు వెళ్లే ప్రమాదవశాత్తు కాలుజారి చెరువులో పడి ఈ ఈతరాక మరణించాడు. శనివారం శవమై పైకి తేలడంతో గుర్తించారు. మృతుడి తండ్రి నరసింహారావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు కోదాడ రూరల్ ఏఎస్ఐ మల్లయ్య తెలిపారు

## మహంకాళి అమ్మవారి బోనాలు

**కాగజ్ నగర్ (నినాదం):** కాగజ్ నగర్ పట్టణం లో ఆదివారం రోజున మహంకాళి అమ్మవారి బోనాల శోభయాత్ర నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ అధ్యక్షుడు తుమ్మ రమేష్ తెలిపారు పట్టణంలోని లారీ చౌరస్తా నుంచి సర్సిల్క్ కాలనీ మహంకాళి దేవాలయం వరకు బోనాలతో శోభయాత్ర నిర్వహించనున్నట్లు తెలిపారు తెలంగాణ సాంస్కృతిక కార్యక్రమాలు ఆటపాటలు ఉంటాయని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు

## కడారు రవిని పరామర్శించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు

**బి ఆర్ యస్ పార్టీ సోషల్ మీడియా వారియర్**
**బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఒంటెద్దు నరసింహ రెడ్డి**



**హుజూర్ నగర్ ,గరిడేపల్లి జూలై 12 ( నినాదం న్యూస్ ):** సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కాచ వారి గూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా వారియర్ కడారు రవి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన కడారు రవి నీ పరామర్శించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు హుజూర్నగర్ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఒంటెద్దు నరసింహారెడ్డి కడారు రవి ఇంటికెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని వారినీ. పరామర్శించారు.పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందనీ ఎవరు భయపడాల్సిన అవసరం లేదని వారు హామీ ఇచ్చారు.రవి కి ధైర్యం చెప్పిన హుజూర్నగర్ నియోజకవర్గం సోషల్ మీడియా వారియర్స్ఈ కార్యక్రమంలో.హుజుర్ నగర్ మాజీ జెడ్పిటిసి డాక్టర్.కొప్పుల సైదిరెడ్డి, గుగులోత్ కృష్ణా నాయక్ గరిడేపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, కడియం వెంకట్ రెడ్డి హుజుర్ నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, సీనియర్ నాయకులు కే.ఎల్.ఎన్.రెడ్డి, సర్వారం మాజీ పిఎసిఎస్ చైర్మన్ వీరంరెడ్డి శంబిరెడ్డి, లంకెపల్లి నాగార్జున హుజూర్ నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ , మాజీ ఎంపీటీసీ కడియం వెంకటరెడ్డి కార్యకర్తలు, అభిమానులు తదితరులు ఉన్నారు.

## గర్భిణులకు, రోగులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలి



**సుల్తానాబాద్, జూలై 12 (నినాదం):** ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీలకు రోగులకు నా ణ్యమైన పౌష్టికాహారం అందించాలని డిఆర్డి ఏ కళిందిని సూచించారు. శనివారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగు లకు, గర్భిణీలకు అందించే ఆహారాన్ని తనిఖీ ని ర్వహించారు. అనంతరం మాట్లాడుతూ, ప్రతి రో జు ప్రభుత్వ ఆసుపత్రిలో అడ్మిట్ అయిన రోగుల కు గర్భిణీలకు నాణ్యమైన పౌష్టికాహారం అందిం చాలని నిర్వాహకులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మహేందర్, ఏపిఎం శ్రీనివాస్ తోపా టు ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరాలపై దాడి -16 మంది వ్యక్తులు అరెస్టు



**హుజూర్ నగర్,గరిడేపల్లి జూలై 12 ( నినాదం న్యూస్):** పేకాట ఆడుతున్న వ్యక్తులు అరెస్టు చేసిన సంఘటన మండల కేంద్రంలోని అప్పనపేట గ్రామంలో,సర్వారం గ్రామంలో జరిగింది ఎస్సై చలికంటి నరేష్ తెలిపిన వివరాల ప్రకారం అప్పనపేట గ్రామ శివారులోనీ గుర్రం జాన్ రెడ్డి ఏన మీద ఏడుగురు వ్యక్తులు పేకాట ఆడుతున్నారని, సర్వారం గ్రామం శివారులోని దొంతగాని మల్లయ్య పొలం వద్ద గల సత్రంలో 9 మంది వ్యక్తులు పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు ఎస్సై తన సిబ్బందితో కలిసి దాడి చేసి పేకాట ఆడుతున్న 16 మంది అప్పన్నపేట గ్రామానికి చెందిన ఎదుల్ల ప్రభాకర్ రెడ్డి తండ్రి జాన్ రెడ్డి, గుర్రం జాన్ రెడ్డి తండ్రి సత్యనారాయణ రెడ్డి, ఎదుర్ల మోహన్ రెడ్డి, ఎర్రగుంట్ల వెంకటేశ్వర్లు, అలుగుబిల్లి కృష్ణారెడ్డి, సర్వారం గ్రామానికి చెందిన బరిగేల అనిల్, బుద్ధి మహేష్, భీమపంగ సైదులు, సాముల విజయ రెడ్డి, దొంతగాని గురవయ్య, పగిడికొండలు, పోర్ల బోయిన వీరయ్య, పగిడి బ్రహ్మం, గుమ్మడి శ్రీకాంత్ వ్యక్తులను పట్టుబడి చేసి వారి వద్ద నుండి 8560 రూపాయల నగదు,12 ఫోన్లు,9 మోటార్ సైకిళ్లు ను స్వాధీనం చేసుకున్నారు.

# పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం

## రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**మిర్యాలగూడ జులై 12(నినాదం):** పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం రాష్ట్ర పనిచేస్తుందని రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్ అన్నారు శనివారం మాడుగులపల్లి మండల కేంద్రంలో పలు అభివృద్ధి ప్రారంభోత్సవ, శంకుస్థాపనల పాల్గొన్నారు అనంతరం వారు ఈ సందర్భంగా రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ "రాష్ట్ర ప్రజలు, ముఖ్యంగా పేదలు, బడుగు బలహీన వర్గాలు ఎదగాలి అన్నదే మా ప్రభుత్వ లక్ష్యం. అందుకే నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల కింద ఉచిత గృహాలు, ప్రతి కుటుంబానికి తక్కువ ధరకే బియ్యం, విద్య, ఆరోగ్య, రవాణా సేవలలో భారీ రాయితీలు అందిస్తున్నాం. పేదల సంక్షేమాన్ని కేంద్రబిందువుగా చేసుకుని ప్రతి కార్యక్రమాన్ని రూపొందిస్తున్నాం. బీసీలకు రాజ్యాంగ పరంగా రిజర్వేషన్లు కల్పించటం మా ప్రభుత్వం సాధించిన ఘనత," అని అన్నారు."రాష్ట్రానికి స్వయం ప్రతిష్ఠ కల్పించేలా అభివృద్ధి చర్యలు కొనసాగుతున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు మా వైపే చూస్తున్నారు. ప్రభుత్వం



చేపడుతున్న పథకాలే ప్రజల నమ్మకాన్ని ప్రతిబింబిస్తున్నాయి. కావున అందరూ ప్రభుత్వానికి భరోసా కల్పించి అభివృద్ధి యజ్ఞంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం బీసీ, రవాణా శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ మాడుగులపల్లి మండల కేంద్రంలో రూ.14.70 కోట్లతో నిర్మించబోయే సమీకృత మండల కార్యాలయ భవన సముదాయానికి శంకుస్థాపన చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఇది ఒకే చోట అన్ని ప్రభుత్వ కార్యాలయాలనూ సమీకరిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు దోహదపడుతుంది. అదేవిధంగా, రూ.40 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాలను ప్రారంభించాం. ఇది గ్రామ స్థాయిలో పరిపాలన బలపరిచే దిశగా తీసుకున్న ముఖ్యమైన అడుగు అన్నారు. అలాగే, బీసీ వర్గాలకు రాజకీయ ప్రాతినిధ్యం పెరగాలని, విద్య, ఉద్యోగాల్లో పురోగతికి ప్రభుత్వం ఎల్లవేళలా కృషి చేస్తోందని తెలిపారు. "ఈ ప్రాంత ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. పక్కా సాంఘిక న్యాయం, సమాన అవకాశాలే మా ప్రభుత్వ ధ్యేయాలు" అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు. ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై మంత్రులకు ఘనంగా స్వాగతం పలికారు. అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు స్థానిక ప్రజల్లో ఆనందాన్ని కలిగించాయి. కొందరు స్థానికులు మాట్లాడుతూ, "ఇంతకాలంగా ఎదురుచూస్తున్న ప్రభుత్వ కార్యాలయాల సమీకరణతో మా అవసరాలు సులభంగా తీర్చబడతాయి. ఈ పథకాలు మా జీవితాల్లో మార్పు తీసుకొస్తున్నామన్నారు.

## ఆర్యవైశ్య నూతన అధ్యక్షులను అభినందించిన ఎమ్మెల్యే



**నిజామాబాద్ ప్రతినిధి,జులై 12 (నినాదం):** ఆర్యవైశ్య పట్టణ సంఘం నూతన అధ్యక్షునిగా ఘన విజయం సాధించిన ధన్ పాల్ శ్రీనివాస్ గుప్తా అనుబంధ సంఘాల నూతన అధ్యక్షులతో కలిసి అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణను సుభాష్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారిని అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతు ఈ గెలుపుతో మీ బాధ్యతను మరింత పెంచిందని వారికి సూచించారు. గెలువడమే కాకుండా మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేసి సంఘ అభివృద్ధికి పాటు,ఆర్యవైశ్య సమాజ అభివృద్ధికి కృషి చేసి సమాజ సేవకు తోడ్పడాలని సూచించారు. అనంతరం ఆర్యవైశ్య పట్టణ సంఘం అధ్యక్షులు ధన్ పాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రత్యర్థులు ఎన్ని ప్రలోభాలు పెట్టిన, ఎన్ని కుట్రలు చేసిన చివరికి ధర్మమే గెలిచిం దన్నారు.ఈ గెలుపు తన ఒక్కరిది కాదని తన గెలుపులో కీలకంగా వ్యవహరించిన సంఘం పెద్దలు మరియు తనకు ఓటు వేసిన ప్రతి ఒక్కరి విజయంగా పేర్కొన్నారు వారందరికీ పేరు, పేరున కృతజ్ఞతలు తెలిపారు.తన పైన నమ్మకంతో భారీ విజయాన్ని కట్టబెట్టిన ఆర్యవైశ్యుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా సంఘ అభివృద్ధికి,ఇచ్చిన హామీలు నెరవేర్చడానికి కృషి చేస్తాని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షులుగా ఎన్నికైన ఇంగు శివప్రసాద్, పాల్థి రవికుమార్, ఇల్లందుల సుధాకర్, లిఖిత్, వివేకానంద, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## అనాధశవానికి దహన సంస్కారం చేసిన 'అన్నం ఫౌండేషన్'

**ఖమ్మం,జులై 12(నినాదం):** అనాధ శవానికి అన్నం సేవా ఫౌండేషన్ సభ్యులు శనివారం దాన సంస్కారాలు నిర్వహించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందులో గుర్తుతెలియని 40 సంవత్సరాల మగ వ్యక్తి అనారోగ్యంతో రోడ్డు వెంట పడి ఉండగా గుర్తించిన పోలీసులు మెరుగైన వైద్య చికిత్స కొరకు ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలకు పంపించగా చికిత్స పొందుతూ మృతి చెందినాడు మృతదేహం కొరకు ఎవరూ రానందున మృతదేహాన్ని అంత్యక్రియలు చేయమని ఇల్లెందు పోలీసుల సమాచారం మేరకు ఖమ్మం నగరానికి చెందిన అన్నం సేవా ఫౌండేషన్ మార్చురీ వద్దకు చేరుకొని ఇల్లెందు పోలీసులు ఖమ్మం వైద్యశాల సిబ్బంది సమక్షంలో మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని ఖమ్మం నగరంలోని బల్లేపల్లి వైకుంఠ దామానికి తరలించి దహన సంస్కారం చేసిన అన్నం అన్నం సేవ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యలే పరిష్కారమే ధ్యేయంగా ముందుకు..

### ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**అల్వాల్, జులై 12 (నినాదం న్యూస్):** నియోజకవర్గంలో ప్రజా సమస్యలే పరిష్కారం ధ్యేయంగా ముందుకు వెళు తున్నామని.. ఇందులో ఏమాత్రం రాజీపడబోయే ప్రసక్తే లేదని మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి స్పష్టం చేశారు. మచ్చ బొల్లారం డివిజన్ లక్ష్మీ ఎంక్లేవ్‌లో రూ.ఐదు లక్షలతో అంతర్గత డ్రైనేజ్ పైప్‌లైన్ నిర్మాణానికి మల్కాజ్గిరి ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి శంకుస్థాపన పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధి తన ముఖ్య ధ్యేయమని..



భాగ్యనగర్ కాలనీ వాసులకు రోడ్డు డ్రైనేజీ లేక చాలా అవస్థలకు గురి అవుతున్నారని పై అధికారులకు ఫోన్‌లో సంప్రదించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి ఎన్క్లేవ్ ప్రెసిడెంట్ పి రాజేందర్ యాదవ్, రాజేందర్ రెడ్డి, నరసింహ, వెంకటరత్నం, శ్రీనివాసులు, సుధీర్, సురేష్, మహేష్, స్థానిక నాయకులు నరేందర్ రెడ్డి,( లడ్డు) డోలి రమేష్, నార్ల సురేష్, ఢిల్లీ పరమేష్, ప్రశాంత్ రెడ్డి, శోభన్ బాబు, పవన్ ,లక్ష్మణ్ యాదవ్, వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రధాన లక్ష్యం

### ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

**కుత్బుల్లాపూర్, జులై 12 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన కార్పొరేటర్లు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు, వివిధ కాలనీల సభ్యులు, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ను కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. అందుకు ఎమ్మెల్సీ సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. పలు ప్రాంతాలలో జరుగుతున్న బోనాల పండుగ ఉత్సవాల వేడుకల్లో పాల్గొనాలని పలువురు ఆహ్వానించారు.



NINADAM CINEMA

## ఏఐ ఆధారంగా భగవద్గీత

### ఐదు నిమిషాల నిడివిలో పూర్తి

ప్రస్తుతం భారత సినిమా ఇండస్ట్రీ పురాణాలు, ఇతిహాసాల ఆధారిత సినిమాలపై మక్కువ చూపుతున్నారు. వందల ఏళ్ల నాటి గ్రంథాల కథలు, శ్లోకాల గాథలు నేటి టెక్నాలజీతో ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికే 'అదిపురుష్', 'శాకుంతలం', 'హనుమాన్' లాంటి సినిమాలు రాగా.. తాజాగా బాలీవుడ్ నుండి 'రామాయణ' కూడా రెండు బాగాలుగా రాబోతుంది. ఇప్పటికే హోంబలే ఫిల్మ్స్ పురాణాల ఆధారంగా ఏడు సినిమాలు నిర్మించనున్నట్లు- అధికారికంగా ప్రకటించగా, ఈ నేపథ్యంలో దర్శకుడు రామ్ మాధ్వాని తాజాగా మరో సర్ప్రైజ్‌ను పంచుకున్నారు. ఏఐని ఉపయోగించి భగవద్గీతపై షార్ట్ ఫిల్మ్ రూపొందించినట్లు- చెప్పారు. రెండేళ్లు కష్టపడి దీన్ని అభివృద్ధి చేసినట్లు రామ్ మాధ్వానీ తెలిపారు. ఈ షార్ట్ ఫిల్మ్ కేవలం ఐదు నిమిషాల నిడివి ఉన్నప్పటికీ, అందులో గీతలోని 18 అధ్యాయాల సారాంశం చేయించినట్లు తెలిపారు. ఇప్పటికే ప్రైవేట్ ప్రివ్యూలలో ఈ చిత్రాన్ని ప్రదర్శించాగా.. 'వర్చువల్ రియాలిటీ ద్వారా మనం కథలోని పవిత్రతను పునరుద్ధరించవచ్చు. శతాబ్దాలుగా అందుబాటులో ఉన్న ఇతిహాసాల కంటే గొప్ప కథలు మరేం ఉండవు' అని రామ్ మాధ్వానీ చెప్పారు. తన లక్ష్యం కేవలం పౌరాణిక కథను చూపడం మాత్రమే కాదని, ప్రేక్షకులను ఆధ్యాత్మిక అనుభూతికి దగ్గర చేయడం అని స్పష్టం చేశారు.



## అవతార్ లాంటి టెక్నాలజీ ప్రవేశ పెడతా..

### డైరెక్టర్ శంకర్




ప్రస్తుతం తన మార్క్ సినిమా కోసం ఎదురుచూస్తున్నారు డైరెక్టర్ శంకర్. ఇటీవల ఆయన తెరకెక్కించిన రెండు సినిమాలు ఆశించిన స్థాయిలో ప్రేక్షకుల అంచనాలను అందుకోలేకపోయాయి. ఇందులో గేమ్ ఛేంజర్ లాంటి సినిమాలు ఉండడంతో విమర్శలు ఎదుర్కొన్నారు. ఇప్పుడాయన తన తదుపరి ప్రాజెక్ట్‌ను ప్రకటించారు. దాని వివరాలు పంచుకున్నారు. అది భారతదేశం గర్వించే సినిమా అవుతుందన్నారు. తాజాగా జరిగిన ఓ కార్యక్రమానికి అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. లక్ష కాపీలు అమ్ముడైన 'వేల్పారి' అనే నవల గురించి మాట్లాడారు. దీని ఆధారంగా ఆయన తన కలల ప్రాజెక్ట్‌ను తెరకెక్కించనున్నట్లు తెలిపారు. ఒకప్పుడు నా డ్రీమ్ ప్రాజెక్ట్ 'రోబో'. ఇప్పుడు 'వేల్పారి'. భారీ బడ్జెట్‌తో ఇది రానుంది. ఇప్పటివరకూ చేసిన అతిపెద్ద చిత్రాల్లో ఇది ఒకటి అవుతుంది. దీనికి భారీ స్థాయిలో కాస్ట్యూమ్స్, ఆర్ట్ డిజైన్స్, టెక్నాలజీ అవసరం ఉంది. 'గేమ్ ఆఫ్ థ్రోన్స్', 'అవతార్' వంటి చిత్రాలకు ఉపయోగించిన సాంకేతికను పరిచయం చేయనున్నాను. ప్రపంచమంతా దీన్ని గుర్తిస్తుంది. త్వరలోనే నా కల నిజం కావాలని కోరుకుంటున్నాను' అని శంకర్ తెలిపారు. భారీ అంచనాల నడుమ శంకర్ కమల్‌హాసన్ కాంబోలో తెరకెక్కిన 'ఇండియన్ 2' నిరాశను మిగిల్చింది. దాని తర్వాత రామ్‌చరణ్ హీరోగా 'గేమ్ ఛేంజర్'ను రూపొందించారు. ఈ ఏడాది సంక్రాంతికి వచ్చిన ఈ సినిమా కూడా ఆశించిన స్థాయిలో విజయాన్ని సొంతం చేసుకోలేదు. దీంతో ఆయన తన తదుపరి ప్రాజెక్ట్ కోసం అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు. దీనికోసం కన్నడ హీరో యశ్‌తో కూడా సంప్రదింపులు జరిపినట్లు- వార్తలు వస్తున్నాయి. బాలీవుడ్ నిర్మాతలు కూడా ఇందులో భాగం కానున్నట్లు టాక్ వినిపిస్తోంది.

## తెలుగులో విడుదలవుతున్న మై బేబీ

తమిళ్‌లో ఇటీవల విడుదలై సూపర్ హిట్ అయిన 'డీఎన్ఏ' మూవీ ఎలాంటి హిట్ అందుకుందో తెలిసిందే. నెల్సన్ వెంకటేసన్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ మూవీ ఇటీవలే విడుదలై విమర్శకుల ప్రశంసలు అందుకుంది. హాస్పిటల్స్‌లో పిల్లల్ని మాయం చెయ్యడం, వారిని వేరే చోట అమ్మేయడం వంటి వార్తలు చూస్తుంటాం. ఇలాంటి వార్తలు ఇప్పుడు కాదు కొన్ని సంవత్సరాలుగా వింటూనే ఉన్నాం. ఈ సినిమా మరొక్కసారి గా మనం సొసైటీలో ఎంత జాగ్రత్తగా ఉండాలో తెలియచేసింది. అధర్వ మురళి, నిమిషా సజయన్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ క్రైమ్ థ్రిల్లర్, భావోద్వేగ డ్రామాతో కూడిన గ్రిప్పింగ్ కథాంశంతో ఆకట్టుకుంది. అయితే తమిళంలో విజయం సాధించిన మూవీ ఇప్పుడు తెలుగులో మై బేబీ పేరుతో ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రేమిస్తే, జర్నీ, షాపింగ్‌మాల్, పిజ్జా వంటి అనువాద హిట్స్‌ని తెలుగు ప్రేక్షకులకు అందించిన నిర్మాత సురేశ్ కొండేటి, ఇప్పుడు 'మై బేబీ' సినిమాను ఎస్.కె. పిక్చర్స్ బ్యానర్‌పై రిలీజ్ చేస్తున్నారు. రీసెంట్ గా తెలుగు సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ సినిమా జూలై 18, థియేటర్లలో విడుదల కానుంది. ఇక భావోద్వేగాలతో పాటు థ్రిల్ కలగలిపిన స్క్రీన్‌ప్లే ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనుందని మేకర్స్ చెబుతున్నారు.

## పెద్ది నుంచి గౌర్నాయుడు లుక్ విడుదల





గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'పెద్ది'. బుచ్చిబాబు సనా దర్శకత్వంలో, గ్రామీణ క్రీడల నేపథ్యంలో సాగే యాక్షన్ డ్రామాగా రూపొందుతున్న ఈ చిత్రాన్ని.. వెంకట సతీష్ కిలారు నిర్మించగా, మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా సమర్పిస్తున్నాయి. కాగా ఈ మూవీలో జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తుండగా, జగపతి బాబు, దివ్యేందు శర్మ కీలక పాత్రలో కనిపించనున్నారు. విజువల్ పరంగా సినిమాకి ప్రత్యేకంగా నిలిచేలా ఆర్. రత్నవేలు సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, సంగీతానికి ఎ.ఆర్. రెహమాన్ అందిస్తున్నారు. ఇక రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా 2026 మార్చి 27న ఈ చిత్రాన్ని విడుదల చేయాలని చిత్ర బృందం లక్ష్యంగా పెట్టుకుంది. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ గ్లింప్స్, ఫస్ట్ లుక్స్‌తో సినిమాపై అంచనాలు కూడా భాగా పెరిగిపోయ్యాయి. అయితే తాజాగా చిత్రబృదం నేడు సూపర్ స్టార్ శివరాజ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా, ఈ మూవీలో ఆయన పాత్రకు సంబంధించిన పవర్‌ఫుల్ ఫస్ట్ లుక్‌ను 'పెద్ది' చిత్ర బృందం విడుదల చేసింది. ఈ సందర్భంగా విడుదలైన శివరాజ్ కుమార్ ఫస్ట్ లుక్ సినిమాలోని అతని పాత్ర ఎంత బలమైనదో చూపించింది. మందపాటి హ్యాండిల్ బార్ మీసం, గంభీరమైన చూపుతో.. శివరాజ్ కుమార్ లుక్ అదిరిపోయింది. కాగా ఈ మూవీలో ఆయన 'గౌర్నాయుడు' పాత్రలో కనిపించనున్నారు.

## లెనిన్ మూవీ నుంచి శ్రీలీల ఔట్

అక్కినేని అఖిల్ నటిస్తున్న చిత్రం 'లెనిన్'. మురళీ కిషోర్ అబ్బూరు దర్శకత్వం వహిస్తున్న సినిమాను , అన్నపూర్ణ స్టూడియోస్, సితార ఎంటర్-టైన్‌మెంట్స్ బ్యానర్‌లపై ఈ నిర్మిస్తున్నారు. ప్రస్తుతం చిత్ర షూటింగ్ కూడా జరుగుతోంది. పలు పోస్టర్లను కూడా విడుదల చేసిన సంగతి అందరికీ తెలిసిందే. అయితే ఈ చిత్రంలో తొలుత టాలీవుడ్ యంగ్ సెన్సేషన్ శ్రీ లీలా ఎంపికైంది. తర్వాత ఏమైందో ఏమో కానీ ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకుంది. శ్రీలీలను లెనిన్ చిత్రం నుంచి తప్పించిన తర్వాత మేకర్స్ షూటింగ్ పనులను మరింతగా వేగవంతం చేశారు. అయితే శ్రీలీలాతో ఇప్పటికే తీసిన ఓ 2 వారాల సీన్లను ఇప్పుడు భాగ్యశ్రీ తో రీషూట్ చేయబోతున్నారని తెలుస్తోంది. శ్రీ లీలా తో తీసిన సీన్స్ అన్నింటిని మళ్లీ చిత్రీకరించ బోతున్నారు. దీంతో టీమ్‌కు మరింత పని భారం పడనుందని అంటున్నారు. కాగా భాగ్యశ్రీ జూలై 16 నుండి షూటింగ్ సెట్స్‌లో జాయిన్ అవుతున్నట్లు-.. సమాచారం. ఇక ఈ చిత్రానికి మ్యూజిక్ డైరెక్టర్‌గా థమన్ పనిచేస్తుండగా. మాస్ అప్పీల్, స్టైలిష్ కథనంతో అఖిల్ ఈసారి కచ్చితంగా హిట్ కొడతాడా? అన్నది ఆసక్తికరమైన అంశంగా మారింది.





## యానిమల్ లాంటి హీరోతో డేటింగ్

వరుస సినిమాలతో అలరిస్తున్నారు నేషనల్ క్రష్ రష్మిక కెరీర్‌కు, 'యానిమల్' మూవీ ఎంతో విజయాన్ని అందించింది. అదే స్థాయిలో విమర్శలు కూడా వచ్చాయి. తాజాగా రష్మికను.. ఓ ఇంటర్వ్యూలో నిజ జీవితంలో యానిమల్ హీరో పాత్ర స్వభావం ఉన్న వ్యక్తితో మీరు డేటింగ్ చేస్తారా? అతడిలో మార్పు తీసుకురాగలరా? అని ప్రశ్న ఎదురవ్వగా .. ఆసక్తికర సమాధానమిచ్చింది రష్మిక. అలాంటి వ్యక్తితో డేటింగ్ చేయడానికి అభ్యంతరం లేదన్నారు. ప్రస్తుతం ఈ కామెంట్స్ చర్చనీయాంశంగా మారాయి. ఇదే ఇంటర్వ్యూలో ఆమె ప్రేమపై తన అభిప్రాయాన్ని కూడా పంచుకున్నారు. మనం ఎవరినైనా ప్రేమిస్తే.. మనల్ని ఎవరైనా ప్రేమిస్తే మార్పు కచ్చితంగా జరుగుతుందని నేను నమ్ముతాను. ఎందుకంటే భాగస్వామితో కలిసి ఉంటున్నప్పుడు వారితో కలిసి జీవితాన్ని పంచుకుంటున్నప్పుడు ఇద్దరి వ్యక్తిత్వాల్లో మార్పు వస్తుంది. ఒకరికి ఒకరు అభిప్రాయాలు పంచుకుంటారు. ఇష్టాయిష్టాలు తెలుసుకుంటారు. ఒకరి కోసం ఒకరు మారతారు. మీ ప్రాణ స్నేహితుడితో కాని, మీ భాగస్వామితోనే కాని కొంతకాలం కలిసి ప్రయాణించాక అకస్మాత్తుగా పాత రోజులను గుర్తుచేసుకుంటే వారి కోసం మీరు ఎంతలా మారారో అర్థమవుతుంది. ఆ మార్పునకు ఒక్కోసారి మీరే ఆశ్చర్యపోతారని చెప్పారు. తాను అర్థంచేసుకునే భాగస్వామి గురించి మాత్రమే మాట్లాడినట్లు తెలిపారు.ప్రస్తుతం రష్మిక వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. ఆయుష్మాన్ ఖురానాతో కలిసి 'థామా' అనే హారర్ కామెడీలో నటిస్తున్నారు. దీనితో పాటు 'ది గర్ల్ ఫ్రెండ్'తో సిద్ధమవుతున్నారు. తాజాగా 'మైసా' అనే చిత్రాన్ని కూడా ప్రకటించారు అలాగే అట్లీ- అల్లు అర్జున్ సినిమాలోనూ ఈ అమ్మడు కనిపించనున్నట్లు వార్తలు వస్తున్నాయి.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741